ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543 ఉదయం TELEPHONE : 4343

కమనీయమైన రంగులలో
* కంచి
* ధర్మవరం
* బెంగుళూరు
* బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు బేసంట్ రోడ్డు
శిష్టా లక్ష్మీపతిశాస్త్రి కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 287 విజయవాడ, ఏప్రిల్ 20, 1969 ఆదివారం 8 పేజీలు 15 పైసలు

గౌతమి పంపులు
వాడి మీ నీటి సమస్యలను తీర్చుకోండి
స్టాండర్డు ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ
మధురానగరు, మొగల్రాజపురం, విజయవాడ-2. ఫోను: 4839 4840

తెలంగాణావారికి ఉద్యోగాల విషయమై తగు రక్షణల సమస్య

సమర్థవంతమైన చర్యలను సూచించడానికి జ్యూరిస్టుల కమిటీ నియామకం

భారత మాజీప్రధాన న్యాయమూర్తి శ్రీవాంచూ అధ్యక్షుడుగా, సెతల్వాడ్, నిరేన్ డే సభ్యులుగా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19—

రాష్ట్ర ప్రభుత్వోద్యోగాలలోను, స్థానిక సంస్థల ఉద్యోగాలలోను అభ్యర్థుల నియామకానికి సంబంధించి తెలంగాణా ప్రజలకు హామీ నిచ్చిన రక్షణలను సమర్థవంతంగా అమలుచేసే సమస్యను పరిశీలించడానికి ప్రముఖ న్యాయవేత్తలతో కూడిన ఒక ఉన్నతాధికార సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం నేడు నియమించింది.

సుప్రీంకోర్టు ముల్కీ నిబంధనలను కొట్టివేస్తూ తీర్పు నిచ్చిన దృష్ట్యా ఏర్పడిన చిక్కులను గురించి పరిశీలించి, తెలంగాణా ప్రజలకు సముచితమైన రాజ్యాంగ రక్షణలను సమకూర్చి, తగిన శాసనం చేసే విషయంతో సహా తగు చర్యలను ఈ ఉన్నతాధికార సంఘం సూచించగలదు.

భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. ఎన్. వాంచూ ఈ ఉన్నతాధికార సంఘానికి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎమ్. సి. సెతల్వాడ్, ప్రస్తుత అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ డేలు ఈ కమిటీలో సభ్యులు.

తెలంగాణా సమస్య పరిశీలన నిమిత్త తెలంగాణా ప్రజలకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి హామీ నిచ్చిన ప్రకారం [illegible] అనేక ఉన్నతాధికార సంఘాలలో ఈ సంఘం ఒకటి.

ఈ కమిటీ తన నివేదికను "సాధ్యమైనంత త్వరలో" సమర్పించగలదని అధికార రీత్యా నేడొక ప్రకటనలో తెలిపారు.

ఈ కమిటీకి పూర్తి సహాయ, సహకారాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేయగలదన్న ఆశాభావాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యక్తం చేసింది.

ఈ కమిటి పరిశీలనాంశాలు ఈ క్రింది విధంగా వుంటాయి:

1. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతానికి సంబంధించి, 1957 ఫిబ్రవరి 29 వ తేదీన ఇచ్చిన తీర్పు నిచ్చిన దృష్ట్యా ఉద్భవించిన సాధకబాధకాలను పరిశీలించడం.

2. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రజలకు ప్రభుత్వోద్యోగాలలో నియమించే విషయంలో, ఆంధ్ర, తెలంగాణా నాయకులకు మధ్య 1956వ సంవత్సరంలో జరిగిన ఒడంబడికను, ఇటీవల 1969 జనవరి 19న హైదరాబాద్‌లో కుదిరిన అఖిలపక్ష ఒడంబడికను దృష్టిలో వుంచుకొని, తెలంగాణా ప్రజలను ప్రభుత్వోద్యోగాలలో నియమించడానికి తగిన రాజ్యాంగబద్ధ చర్యలను, శాసనం రూపొందించే చర్యలను సూచించాలి.

3 పైన ఉదహరించిన ప్రయోజనాల నిమిత్తం తెలంగాణా ప్రాంతంలోను, పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలోను స్థానిక సంస్థల పర్యేక్షణలతో సహా, ప్రభుత్వోద్యోగుల రిక్రూట్‌మెంటుకు సంబంధించి, వివాహ విబంధనలను, వివిధ చట్టాలను సమీక్షించాలి, ఇదే విధమైన వివాహ నిబంధనల సౌకర్యాన్ని కొనసాగించే అవకాశాన్ని గురించి నివేదిక సమర్పించాలి.

4. పై విషయాలపై కమిటీ చేసిన సిఫారసులను సమర్థవంతంగా అమలుచేసే నిమిత్తం అవసరమైనట్టు పరిగణించిన అన్ని విషయాలపై సలహా నివ్వడం.



స్థానికాభిమానం

ముఖ్యమంత్రి నాయకత్వాన్ని బలపరుస్తూ గుంటూరు జిల్లాకు చెందిన ఏడుగురు నిన్న ఒక ప్రకటన చేశారు — వార్త

పాకిస్తాన్‌లో విద్యార్థి నాయకులకు జైలు శిక్షలు

కరాచీ ఏప్రిల్ 19 — పాకిస్తాన్‌లోని హైదరాబాద్ సైనిక న్యాయస్థానం నిన్న మరి ఇద్దరు విద్యార్థులపై విచారణ జరిపి సైనిక శాసనం నిబంధనల క్రింద ఒక్కొక్కరికి ఏడాది కఠిన జైలు శిక్ష విధించింది.

ప్రజలలో భయాందోళనలను సృష్టించడానికి, సాయుధ దళాలపట్ల అసంతృప్తిని రెచ్చగొట్టడానికి పదంతులను వ్యాపింపజేస్తున్నారన్న ఆరోపణపై వారికి ఈ శిక్షలు విధించారు.

వీరిలో ఒకరు సింధు యూనివర్సిటీ విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు కాగా, మరొకరు సింధు యూనివర్సిటీలో సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు.

డాక్టర్ గిడుగు వెంకట సీతాపతి కాలధర్మం

బహుభాషా పండితుడు, సుప్రసిద్ధ రచయిత

హైదరాబాద్, ఏప్రిల్ 19— ప్రఖ్యాత పండితుడు, విమర్శకుడు, నటుడు డాక్టర్ గిడుగు వెంకట సీతాపతి నేడిక్కడ ఉస్మానియా ఆస్పత్రిలో కాలధర్మం చెందారు.

ఆయన వయస్సు 84 సంవత్సరాలు.

స్వల్ప మైన గుండెపోటు రాగా మార్చి 18న ఆయనను ఇక్కడ ఆస్పత్రిలో చేర్చారు. అనంతరం మూత్రపిండాలలో దోషం కనిపించింది.

(జీవిత సంగ్రహం 10వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక పెట్టుబడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19—

చతుర్థ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడి 360.5 కోట్లు వుండాలని ముసాయిదాలో సూచించారు.

తూర్పు పాకిస్తాన్‌లో తిరిగి తుపాను

తొమ్మిదిమంది మృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19—

తూర్పు పాకిస్తాన్ పున్నా, నదీతీరగండి ప్రాంతంలో గత గురువారంనాడు సంభవించిన తుపానులో తొమ్మిదిమంది మరణించారని, మరి పెక్కుమంది గాయపడినారని పాకిస్తాన్ రేడియో నిన్న రాత్రి తెలియచేసింది.

మైమెన్ సింగ్ జిల్లాలో కూడా కొంతమంది మరణించినట్టు, పలువురు గాయపడినట్టు తెలుస్తున్నది.

నాల్గవ ప్రణాళిక వనరుల సమీకరణలో రాష్ట్రాల తోడ్పాటు

జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో ప్రధాని ఇందిరా గాంధి అభ్యర్థన

కేంద్ర రంగం నుంచి రాష్ట్రాలకు వెయ్యికోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రుల సూచన

పెట్టుబడి సేకరణ కృషిపైన ప్రణాళిక విజయం ఆధారపడి వున్నదని గాడ్గిల్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19—

నాల్గవ ప్రణాళికకు అవసరమైన వనరుల సమీకరణలో కేంద్రంతో సహకరించవలసిందిగా ముఖ్యమంత్రులను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అభ్యర్థించారు.

కేంద్రరంగం నుంచి వెయ్యికోట్లు రాష్ట్రాలకు కేటాయించాలని ఏడుగురు ముఖ్యమంత్రులు కోరినట్టు తెలుస్తున్నది.

వనరుల సమీకరణపై ప్రణాళికా విజయం ఆధారపడి వుందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ గాడ్గిల్ అన్నారు.

జాతీయ అభివృద్ధి మండలి సమావేశానికి ప్రధాని నేడు ప్రారంభోపన్యాసం చేస్తూ, కేంద్రం, రాష్ట్రాల ప్రణాళికా దృక్పథంతో పరిస్థితిని అవగాహన చేసుకొనడానికి ప్రయత్నించిన పక్షంలో పొరపాటు కాగలదని, మనం ఎదుర్కొన్న సవాలులకు అది తగిన జవాబు కాజేరదని అన్నారు.

కేంద్రం, రాష్ట్రాలు పరస్పర అవగాహనతో వ్యవహరించాలని ఆమె అన్నారు.

విద్యుదుత్పత్తి, గ్రామీణ ప్రాంతంలో వైద్యం, మంచినీటి సదుపాయం, పారిశ్రామిక ఉత్పత్తి శక్తిని పూర్తిగా వినియోగించుకునేందుకు జరపవలసిన కృషి మున్నగు సమస్యల పరిష్కారానికి నాల్గవ ప్రణాళికలో సూచించిన మేరకు అదనపు వనరులను సమీకరించవలసి వుంటుందని ప్రధాని అన్నారు.

పెట్టుబడిని హెచ్చించి, ఆర్థిక ప్రగతికి దోహదకరమైన చర్యలను గైకొనాలని కేంద్రం, రాష్ట్రాలు ప్రణాళికలనే దృక్పథం నుంచి పరిస్థితిని చూడరాదని ఆమె అన్నారు.

ఎరువుల ఉత్పత్తి

వ్యవసాయరంగంలో అభివృద్ధి క్రమాన్ని పరిరక్షించేందుకు, అధిక దిగుబడినిచ్చే వంగడాల కార్యక్రమం అమలుకు ఎరువుల ఉత్పత్తికి పబ్లిక్‌రంగానికి 262 కోట్లు కేటాయించినట్టు వివరించారు.

కొద్దిసంవత్సరాల క్రితం వచ్చిన ఆహారం కొరత తిరిగి రాకుండా నివారించడానికి ఆహారధాన్యాల నిల్వలకు 125 కోట్లు కేటాయించినట్టు ఆమె తెలిపారు.

నాల్గవ ప్రణాళికలో మూడవ ముఖ్యమైన అంశం లోగడ ప్రారంభించిన పథకాల కొనసాగింపు అని ప్రధాని అన్నారు. బొకారో ఉక్కు ఫ్యాక్టరీ కూడా ఈ వర్గీకరణకిందకు వస్తుందని ఆమె అన్నారు.

మూడేళ్ళక్రితం ప్రణాళికా పథకాలు దుర్నిరీక్షం, యుద్ధాలు, ఇతర కారణాల వలన ఆగిపోయినవని, వాటిని తిరిగి కొనసాగించాలని ప్రధాని అన్నారు.

స్వయంసమృద్ధి సాధనకు కృషి

నాల్గవ ప్రణాళికలో స్వయం సమృద్ధి సాధనకు హెచ్చు ప్రాధాన్యం యిచ్చినట్టు ప్రధాని పేర్కొన్నారు.

వచ్చే రెండు సంవత్సరాలలో ఆహార

(మిగతా 7వ పేజీలో)

"రాజకీయ పరిష్కారం సాధించకపోతే రాష్ట్ర విచ్ఛిత్తి తప్పదు"

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో పలువురి హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 19 —

నానాటికీ దిగజారిపోతున్న పరిస్థితిని అర్థం చేసుకోకుండా పెనవేసుకుంటున్న వెల్లువను కాదనుకుంటూ, ఇంకా సంతకాల ఉద్యమాలతో, భేదోపాయాలతో, సమస్యను పెడదారి పట్టించటానికి ప్రయత్నించడం నాయకత్వ లక్షణం కాదని, ఈ రోజు తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో ప్రసంగించిన పలువురు ఉపన్యాసకులు హెచ్చరించారు.

అనేక మంది సభ్యులు నాయకత్వంలో ఎదుర్కొంటున్న గడ్డుసమస్య విశ్వాసం జరిగిన లోపాలు వేలెత్తి చూపగా, మరి సంబంధమైన సంక్షోభం అని, దీనికి కొందరు సభ్యులు ఈ నాడు తెలంగాణా మందు పరిగా పడకపోతే విషవలయాలకు దారి ఏర్పడుతుందని హెచ్చరించారు.

సభకు అధ్యక్షత వహించి శ్రీ జె. చొక్కారావు, తెలంగాణా ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆత్మశాంతికి సభవారు రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

శ్రీ చొక్కారావు, డాక్టర్ మేల్కోటే, శ్రీ జి. సంజీవరెడ్డి తెలంగాణాలో ప్రజా ఉద్యమం చెలరేగగలదని, తాత్కారం చేయకూడదని హెచ్చరించగా శ్రీ పాగా పుల్లారెడ్డి, శ్రీ జి. నారాయణరెడ్డి ఉద్యమం ఆశాజనక శక్తులను తాపిస్తున్నదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ఈ విధంగా తెలంగాణా సమస్యకు రాజకీయ పరిష్కారం జరగకుండా తాత్కారం జరిగితే, ప్రత్యేక తెలంగాణను వ్యక్తపరచిన వెంట ముఖ్యమంత్రి వహించాల్సి వస్తుందని కూడా అనేకమంది హెచ్చరించారు.

ఈ రోజు సమావేశానికి డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ వి. బి. రాజు, శ్రీ రామచంద్రా

బిక్నూర్ వద్ద రైళ్ళ రాకపోకలకు ఆటంకం

తెలంగాణా ఆందోళనకారులచే రైల్వే మార్గంపై ఫిష్‌ప్లేట్స్ తొలగింపు

హైదరాబాద్‌లో పోలీసుల లాఠీచార్జి

హైదరాబాద్, ఏప్రిల్ 19—

సికింద్రాబాద్—నిజామాబాద్ లైన్‌లో ఇక్కడికి 90 కిలోమీటర్ల దూరంలోని బిక్నూర్ వద్ద ఫిష్ ప్లేట్స్ తొలగించబడి నందున రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది.

ఈ మార్గంలో రవాణా, సమాచార సంబంధాలు విచ్ఛిన్నం అయినవి. రైల్వే భద్రతాదళాలు, ఇతర ఉద్యోగులు బిక్నూర్‌కు హుటాహుటిని బయలుదేరి వెళ్ళారు.

సికింద్రాబాద్‌లో పెక్కుచోట్ల రైలు కమ్యూనికేషన్ లింగలను తెంపివేసినట్టు రైల్వేవర్గాలు తెలుపుతున్నవి.

లాఠీచార్జి

నిన్న సాయంత్రం ఇసామియా బజారు ప్రాంతంలో జరిగిన ఒక సంఘటన సందర్భంగా పోలీసులు లాఠీచార్జి చేశారు.

ఒక పోలీసు బృందంపై కొందరు దాడి చేసి రాళ్ళు విసరగా పోలీసులు ఈ చర్యకు దిగినట్టు తెలుస్తున్నది.

లాఠీ చార్జిలో కనీసం 20మంది గాయపడినట్టు ప్రజాసమితి వర్గాలు పేర్కొంటాయి.

కొందరు ప్రదర్శకులు ఒక సమావేశం అనంతరం విడిపోయి, ఒక పోలీసు బృందంపై రాళ్ళు రువ్వారు. పోలీసులు లాఠీలు ఉపయోగించి వారిని చెదరగొట్టారు. కొందరు పోలీసులు ఇళ్ళలోనికి కూడా వెళ్ళి బాదారని కొట్టినట్టు కొంత మంది ఆరోపించారు. దీనిపై కొంత ఉద్రిక్తత పెరిగి ప్రదర్శకులు పోలీసులపై రాళ్ళరాసు, కర్రలతోను దాడిచేశారు. పోలీసులు లాఠీచార్జీ జరిపి వారిని చెదరగొట్టారు.

లెజిస్లేటర్స్ హాస్టల్ వద్ద బాలబాలికల ధరణ

నేటి ఉదయం లెజిస్లేటర్స్ హాస్టల్ ముందు ధరణ జరుపుతున్న 19 మంది తెలంగాణా ప్రదర్శకులను పోలీసులు అరెస్టు చేశారు వీరిలో 12 మంది బాలికలు, ఐదుగురు బాలురు.

రఘురాములు నిరవధిక నిరాహారదీక్ష

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టుఅయిన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ యూనియన్ నాయకుడు శ్రీ కె. రఘురాములు ముషీరాబాద్ జైలులో మొన్న 16 వ తేదీన నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించినట్టు తెలుస్తున్నది.

తెలంగాణా ఆందోళన కాదు అనే ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టు చేయడంపట్ల నిరసన సూచకంగా అయిన ఈ దీక్ష ప్రారంభించారు.

ఇండియా రైల్వే కార్మికుల జాతీయ సమాఖ్య అధ్యక్షుడుగా శ్రీ ఎ. పి. కర్మ ఎన్నికైనట్టు న్యూఢిల్లీ వార్త.

ఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 19—

విజయవాడలో నేటి ఉష్ణోగ్రత 99.7 డిగ్రీలు (ఫారన్ హైట్.)

హైదరాబాద్‌లో : 105.8 డిగ్రీలు.

"కృతజ్ఞత"

మా ఆఫీసు ప్రారంభోత్సవమునకు అతిథులను పంపిన సినిమా ఎగ్జిబిటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతలకు, తారలకు, అభిమానులకు మా కృతజ్ఞతాభివందనములు సర్వదా, ఆంధ్ర ప్రేక్షకులకు కాపీకి ఈ నెల 24 వ తేదీన మా "బలవంతపు పెళ్ళి" చిత్రాన్ని తొలికానుకగా సమర్పిస్తున్నామని సంతోషంతో తెలియజేస్తున్నాము. ఇట్లు

భాగస్వాములు: శ్రీ పుప్పగిరి అప్పినాయనరావు, శ్రీ మాచెర్ల హనుమంతరావు, శ్రీ కొత్తమాసు రత్నం, శ్రీ అడుసుమిల్లి చంద్రశేఖర్.
శ్రీనివాస ఫిలిం ఎంటర్ ప్రైజెస్, ఏలూరు.

తాను ప్రేమించిన వ్యక్తికోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసి ప్రాణాన్ని సైతం కోల్పోయిన పవిత్ర నారీమూర్తి గాథ

A.S.R. ఆంజనేయులు సమర్పించు
మాధవీ పిక్చర్స్
బందిపోటుదొంగలు
లో చూడండి!

1969 ఏప్రిల్ 20 ఆదివారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర వైశాఖ శుద్ధ చవితి
చవితి: తె॥ 5-04 రోహిణి: రా॥ 1-11
వర్జ్యం: సా॥ 4-20 నుంచి 6.08 వరకు

1969 ఏప్రిల్ 21 సోమవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర వైశాఖ శుద్ధ పంచమి
పంచమి: పూర్తి మృగశిర: రా॥ 3-58
వర్జ్యం: ఉ॥ 8-35 నుంచి 10-12 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఒక సూచన

అది ప్రత్యేక తెలంగాణా ఉద్యమం కానివ్వండి, ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమం కానివ్వండి, మరొకటి కానివ్వండి—అది త్వరలోనే దౌర్జన్య చర్యల స్థితికి ఎందుకు దిగజారుతున్నది? విధ్వంసకాండగా ఎందుకు మారిపోతున్నది?

ఇది మన రాష్ట్రం ప్రత్యేకత కాదు. దేశంలో ఏ మూల ఏ ప్రజోద్యమం ప్రారంభమైనా దానిలో ఈ విధమైన విపరిణామాలు తప్పడంలేదు.

దౌర్జన్య చర్యలకు, విధ్వంసక కృత్యాలకు ఎంతో కొంత సమర్థన వుంటే, అది బ్రిటిష్‌వారి పరిపాలనాకాలంలోనే వారిది నిరంకుశ ప్రభుత్వం. ఎన్నికలలో విజయాలద్వారా అది మారేది కాదు; అవిశ్వాసతీర్మానాలద్వారా అది పడిపోయేది కాదు.

చట్టబద్ధమైన పద్ధతులద్వారా, శాంతియుతమైన ప్రజోద్యమాలద్వారా ప్రభుత్వాన్ని మార్చడానికి అసలు వీలులేనప్పుడు దౌర్జన్య చర్యలద్వారా, విధ్వంసక కృత్యాలద్వారా దాన్ని పడగొట్టడానికి ప్రయత్నిస్తే, అది (మేము ఇంతకు ముందే చెప్పినట్టు) కొంతవరకు సమర్థనీయమే కాగలదు.

అయినా, బ్రిటిష్‌వారి పరిపాలనాకాలంలోని ప్రజోద్యమాలు, అన్ని సందర్భాలలో కాకపోయినా, అన్ని వేళలలో కాకపోయినా, మొత్తంపై శాంతియుతంగానే కొనసాగాయి

ఇందుకు భిన్నంగా ప్రస్తుతం ఎందుకు జరుగుతున్నది? వాటిపై నమ్మకంవల్ల కాక, మరొక దారి లేదన్న ఆలోచనతో గాంధీజీ పద్ధతులను ఇదివరలో మనం అనుసరించడం జరిగిందా? బ్రిటిష్ ప్రభుత్వంపట్ల వున్న భయభక్తులు నేటి ప్రభుత్వంపట్ల లేకుండా పోయినవా? అల్లరులకు, ఆగడాలకు దిగకపోతే, ఇప్పటి ప్రభుత్వం ప్రజల మాట వినబోదన్న నమ్మకం పెరిగిందా?

ప్రస్తుత శోచనీయ పరిస్థితులకు ఈ మూడు కారణాలు తోడ్పడుతున్నట్టు చెప్పడం అసమంజసం కాబోదు. ముఖ్యంగా మూడవ కారణం బలంగా పనిచేస్తున్నట్టు తోస్తున్నది.

నిన్న, మొన్నటివరకు కాంగ్రెసుకు కేంద్రంలోనే కాక, అన్ని రాష్ట్రాలలో పెద్ద మెజారిటీ వుండడం, తమ మెజారిటీని చూచుకొని కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యంచేయడం నిశ్చయంగా జరిగింది.

కడచిన రెండు దశాబ్దాల దేశ చరిత్రను ఒకసారి సింహావలోకనంచేస్తే, విస్పష్టంగా వ్యక్తమైన బహుళ ప్రజాభిప్రాయాన్ని ఎన్ని సందర్భాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు ఎంతగా నిర్లక్ష్యం చేసినవో తెలుస్తుంది. ఇంతేకాదు. అదిలో ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేసినా, దౌర్జన్య చర్యలు, విధ్వంసక కృత్యాలు విస్తారంగా ప్రారంభమైన తర్వాత లొంగి వచ్చిన సందర్భాలు కూడా కొంతవరకు హెచ్చుగా వున్నట్టే తెలుస్తుంది.

మంచిగా చెప్పినప్పుడు జరగని పనులు మొరటుగా మెలగినప్పుడు జరగడం తరచు సంభవించిన తర్వాత ప్రజోద్యమాలు శాంతియుతంగా కొనసాగకపోవడం అబ్బురమా?

ఏమైనా, ఒకటిమాత్రం నిశ్చయం, ప్రజోద్యమాలు ప్రస్తుత ధోరణిలోనే మన దేశంలో కొనసాగుతూ పోతే ప్రజాస్వామ్యం గంగలో కలిసిపోతుంది. ఈనాటి ప్రభుత్వాలు ప్రజలు ఎన్నుకుంటున్నట్టివి. ఈనాటి శాసనాలు ప్రజాప్రతినిధులు చేస్తున్నట్టివి. తాము ఒకసారి ఎన్నుకున్న ప్రభుత్వం తమకు కంటకప్రాయంగా పరిణమిస్తే, మరొక ఎన్నికద్వారా దాన్ని పడగొట్టాలి. తమ ప్రతినిధులు చేసిన శాసనాలు తమకు మనస్కరించకపోతే, కొత్త ప్రతినిధులద్వారా వాటిని మార్చుకోవాలి. అంతే తప్ప, చట్ట విరుద్ధమైన చర్యలద్వారా, ముఖ్యంగా దౌర్జన్యాలద్వారా, దౌష్ట్యాలద్వారా ప్రభుత్వాన్ని తొలగించడానికి, దాని శాసనాలను వమ్ము చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాతిపదికలను పెళ్ళగించడమే కాగలదు.

ప్రజాస్వామ్యానికి ప్రస్తుతం మనదేశంలో కానవస్తున్న ఘోర ప్రమాదాన్ని తప్పించడం కోసం ఒక పద్ధతిని అవలంబించడం సముచితం కాగలదేమో ఆలోచించి చూడాలి. ప్రజా ప్రతినిధులుగా యెన్నికైనవారు ప్రజాభిప్రాయాన్ని వ్యక్తీకరించడానికి అన్ని సన్నివేశాలలో, అన్ని సమయాలలో ప్రయత్నించాలి. ప్రస్తుతం మనదేశంలో ఇందుకు భిన్నంగా జరుగుతున్నది.

ఉదాహరణకు, నేటి రాష్ట్ర ప్రభుత్వాన్నే చూడండి. దాని వైఖరులలో, దాని విధానాలలో, దాని నాయకత్వంలో ప్రజాబాహుళ్యానికి విశ్వాసం పూర్తిగా సన్నగిల్లింది. అయితే, అదే అధికారంలో నిలుస్తున్నది సరికదా, ప్రజాభిప్రాయానికి విరుద్ధమైన పనులను పెక్కింటిని చేస్తున్నది అయినా, దాన్ని ప్రజా ప్రతినిధులైన వారిలో హెచ్చుమంది సమర్థిస్తున్నారు. ఇట్టి పరిస్థితిలో — ప్రజాభిప్రాయాన్ని ప్రజా ప్రతినిధులైనవారు వ్యక్తీకరించని పరిస్థితిలో — వారిని "రికాల్" చేయడానికి (వెనుకకు రావించడానికి) ప్రజలకు ఎందుకు అవకాశ మివ్వరాదు? ప్రజోద్యమాలలోని ప్రస్తుతపు దుష్టలక్షణాలు తొలగించడానికి ఈ చర్య తోడ్పడదా?

ఇస్మాలియా వద్ద ఇజ్రాయెల్ గూఢచారి విమానం కూల్చివేత

కయిరో, ఏప్రిల్ 19— ఇస్మాలియా ప్రాంతంలోని ఈజిప్టు స్థావరాలపై ఎగురుతున్న ఒక అమెరికన్ గూఢచారి విమానాన్ని ఈజిప్టు క్షిపణి ఒకటి కూల్చివేసినట్టు సైనిక ప్రతినిధి తెలియచేశారు,

తూర్పు ఒడ్డున ఒక విమానం మంటలలో కూలిపోతున్నట్టు గమనించామని, రెండవ విమానం తప్పించుకుని పోయిందని అయన చెప్పారు.

పశ్చిమ ఆసియా సంక్షోభానికి ఆమోదయోగ్యమైన పరిష్కారానికి నాల్గు అగ్రరాజ్యాలు న్యూయార్క్‌లో సమావేశం జరుగుతుండగా, సూయెజ్ కాల్వ పొడవునా ఇంచుమించు ప్రతిరోజు సంఘర్షణలు జరుగుతున్నవి.

కంటారా ప్రాంతంలో ఇజ్రాయెల్ సైనికుని మృతి

సూయెజ్ కాల్వ ఉత్తర ప్రాంతంలో జరిగిన ఒక సంఘర్షణలో ఒక ఇజ్రాయెల్ సైనికుడు మరణించినట్టు టెల్‌అవీవ్‌లో సైనిక ప్రతినిధి తెలియజేశారు

శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ హత్య కేసు

ఎమ్. పి. సింగ్ సాక్ష్యం సందేహాస్పదమని డిఫెన్స్ న్యాయవాది వాదన

వారణాసి, ఏప్రిల్ 19— జనసంఘ్ పార్టీ నాయకులు కీర్తిశేషులు శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ హత్యకేసులో ప్రాసిక్యూషన్ సాక్షులలో అతి ప్రధాన వ్యక్తిగా భావించబడుతున్న శ్రీ ఎమ్. పి. సింగ్ సాక్ష్యం నమ్మతగ్గదికాదని, ఇంకా చెప్పాలంటే రైలు పెట్టెలో ఎట్టి సంఘటన జరిగినప్పటికి అనుమానించవలసిన వ్యక్తులలో మొదటి మనిషి అయినేనని డిఫెన్స్ న్యాయవాది శ్రీ చరణ్‌దాస్‌పేర్ వాదించారు.

అయన సాక్ష్యం సందేహాస్పదంగా వున్నదని, మొదట చెప్పినదానికి, తరువాత చెప్పినదానికి తేడా కనబడుతున్నదని దానికి కారణం అయనపై వచ్చిన బెదరింపేనని న్యాయవాది పేర్కొన్నారు.

బి.కె.డి కార్యదర్శి కొడుకు అయిన శ్రీ సింగ్ అప్పటి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రికి వచ్చిన బెదరింపు లేఖను చూపి తన సాక్ష్యంలో మొదట చెప్పిన అంశాలను తరువాత మరుగుపరచ ప్రయత్నించాడని న్యాయవాది వివరించారు.

సంద్యాల మునిసిపల్ చైర్మన్ రాజీనామా

సంద్యాల, ఏప్రిల్ 19— అనారోగ్య కారణంవల్ల సంద్యాల పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ వరదంశెట్టి అంజులన్న తమ పదవికి రాజీనామా చేశారు.

పురపాలక సంఘం కొత్త అధ్యక్షుని ఎన్నుకుంటుంది.

"పదవుల కోసం రాష్ట్ర భవిష్యత్తును బలిపెట్టరాదు"

ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెసు ఎం.ఎల్.ఎ. శ్రీ జి.వి. రత్తయ్య ప్రకటన

గుంటూరు, ఏప్రిల్ 19—

ఆంధ్రప్రదేశ్ సమైక్యం, శ్రేయస్సుల పరిరక్షణ దృష్ట్యా ముఖ్యమంత్రి పదవికి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ పదవులకోసం రాష్ట్ర భవిష్యత్తును బలిపెట్టరాదని హెచ్చరిస్తూ కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీ గద్దె వెంకట రత్తయ్యగారు నే డొక ప్రకటన చేశారు.

శ్రీ రత్తయ్యగారి ప్రకటన పూర్తి పాఠమిది:

"ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌ను రాష్ట్ర నాయకులు తమ పదవులకు బలిపెట్టడం దురదృష్టకరం. తెలంగాణా ప్రజల హక్కులు హరించబడ్డాయని, వాటిని సాధించుకొనేందుకని నూరు దినాల క్రింద కొందరు విద్యార్థులు ఉద్యమం ప్రారంభించారు. అప్పట్లో జనవరి 19వ తేదీన అన్ని రాజకీయపార్టీ నాయకులను సమావేశపరచి తెలంగాణాకు పెక్కు రక్షణలను సంయుక్తంగా ప్రకటించాం.

సంయుక్త ప్రకటన ద్వారా ప్రకటించిన రక్షణలు ఉద్యమ నాయకులకు అమోదయోగ్యంగా లేవు. దానిలోని రక్షణలతో సంతృప్తిపడక, తెలంగాణా ఒక స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రత్యేక రాష్ట్రంగా రూపొందాలన్నారు. అందుకు ఉద్యమాన్ని తెలంగాణా అంతటా విస్తృతప్రాతిపదికపై విజృంభింప చేశారు, అల్లరి, అరాచకం, గృహదహనాలు, లూటీలు - ఒక పేమిటి అనేక వెర్రితలలు వేశాయి. తెలంగాణాలో గల ఆంధ్రుల వలసలు వేలు, లక్షలతో ప్రారంభమైనాయి. విజయవాడలో కాంక్రీటుకుల శిబిరాలను ప్రారంభించవలసి వచ్చింది. పజేవ దహనాలు పయిశం జరిగాయి.

ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి చీమ కుట్టినట్టుగానైనాలేదు. "నన్ను ముట్టబోకు నామాలకాకి" అన్నట్టుగానే వ్యవహరించారు. తెలంగాణా సమస్య పరిష్కరించబడాలంటే ఏవేవో పైపై ప్రకటనలు, హామీలుకాక ముఖ్యమంత్రి రాజీనామా చేయడమొక్కటే పరిష్కార మార్గమని, దాదాపు అన్ని రాజకీయ పక్షాలు, కాంగ్రెసులోని పెక్కురు నాయకులు విస్పష్టంగా, నిర్ద్వంద్వంగా ప్రకటించారు.

రంగం ఢిల్లీకి మారింది. రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులలో కొందరు బయటపడి, బాహాటంగా ఉద్యమాన్ని బలపర్చారు, ఢిల్లీకి రాయబారాలు పడిపోరు. అనేకమంది కాంగ్రెసు శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు ప్రత్యేక తెలంగాణా వాదాన్ని బలపరచడం, ఉద్యమానికి బహిరంగంగా చేయూత నివ్వడం జరిగింది. ముఖ్యమంత్రి మాత్రం ఇవంతా ఏమీ జరగనట్టుగానే వుంటున్నారు. ఢిల్లీలో ప్రధాని అష్టసూత్ర ప్రణాళికను పార్లమెంటులో ప్రకటించారు. ఇది కూడా తెలంగాణావారికి ఆమోదయోగ్యంగా లేదు. తమకు, తమ ప్రజలకు ముఖ్యమంత్రిపై విశ్వాసం లేదని, నాయకత్వంలో మార్పు అవసరమని ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ శ్రేయస్సు దృష్ట్యా అధికారంలో వున్నవారు పదవీత్యాగం చేయవలసిన అవశ్యకత నేడు ఏర్పడింది. అందుకే ఇందుకు సరైన, న్యాయమైన పరిష్కారమార్గం.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమైన పదవులు అందరికి సంతృప్తిగా వుండే విధంగా, న్యాయంగా పంపిణీ జరగలేదనేది సత్యం. అందరం అంగీకరించిన సత్యం. కేవలం తమ తమ ముఠాలను కూడ గట్టుకొనడానికే ముఖ్యమంత్రి, ఆయన అనుచరులు కృషి చేశారుగాని మొత్తం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని విశాల హృదయంతో ఏ పని చేయలేదనేది కూడా యదార్థం.

ప్రజాస్వామ్యంలో ఎల్లకాలం ఒక్కరే పెత్తనంలో ఉండలేరు, ఇది తెలిసి కూడా ఒకమారు పెత్తనానికి వచ్చినవారు తమ పెత్తనం పటిష్టపరుచుకొనడానికి ముఠాలను కట్టడం, వాటిని పోషించడం, బలపరచడం జరుగుతున్నది. ఇలాంటి దశలో అసలు సమస్యలు మరుగునపడిపోతాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఇదే విధంగా జరిగింది. తెలంగాణా నాయకులు, ప్రజల విశ్వాసాన్ని మాటికి సూరుపాళ్లు పోగొట్టుకొన్నారు ముఖ్యమంత్రి.

ముఖ్యమంత్రి చర్యలు, వైఖరులే తెలంగాణా వేర్పాటు ధోరణులను ప్రోత్సహిస్తున్నాయి, ఉద్రేకాలను పెంచుతున్నాయి. రోజురోజుకు పరిస్థితులు క్షీణించడమేగాని బాగుపడడం జరగడంలేదు.

కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ పంజి వయ్య, కురువృద్ధులు శ్రీ బ్రహ్మయ్య వంటి నాయకులుకూడా ముఖ్యమంత్రి రాజీనామాచేయవలసిన ప్రత్యేక పరిస్థితులు ఏర్పడినాయని ప్రకటించారు.

తెలంగాణా విధులు 30 కోట్లా, నూరు కోట్లా అన్నది సమస్యకాదు. అసలు లెక్కలతో నిమిత్తంలేకుండానే సోదరులుగా వారి అభివృద్ధికి, వికాసానికి అవసరమైనంత మొత్తం అది ఎంతైనా సరే అవసరమైతే ఆంధ్రప్రాంతం ప్రజలు త్యాగాలు చేయగలరు. సోదరభావం, పరస్పర మర్యాదలు పెంపొందించడం ద్వారా మాత్రమే సమస్యకు పరిష్కారమార్గం లభిస్తుంది.

తెలంగాణా ప్రజలలో కొరవడింది లల్లా ప్రస్తుత నాయకత్వంపై విశ్వాసం మాత్రమే. అది పూరించాలంటే నాయకత్వంలో మార్పు మాత్రమే అవసరమైనది గా రోజు విద్వంసం జరుగుచున్నది ఇంకా ఆలస్యం జరగడం క్షమార్హంకాదు ప్రజలు క్షమించరు. ప్రజలే గద్దె దింపవలసిన విషమపరిస్థితులు కల్పించకుండా, లేదా గవర్నర్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయవలసి రాకుండా, విజ్ఞతతో, రాజనీతిజ్ఞతతో, దూరదృష్టితో వెనువెంటనే శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తమ పదవికి రాజీనామా చేసి ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు, అభివృద్ధికి, వికాసానికి దోహదం చేయవలసిందిగా కోరుతున్నాను.'

తెలంగాణా సమస్యపై ప్రధాని ప్రతిపాదనలు

వెంటనే అమలు జరపాలని శ్రీ ఆనం సంజీవరెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఏప్రిల్ 19— తెలంగాణా సమస్య పరిష్కారానికి ప్రధాని చేసిన ప్రతిపాదనలను వెంటనే అమలు జరపవలసిన సమయం ఆసన్నమైనదని నెల్లూరుజిల్లా పరిషత్తు కాంగ్రెసు పార్టీ సమావేశంలో విన్న శాసన సభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి సూచించారు.

ముఖ్యమంత్రి ఓర్మిని, కర్తవ్యదీక్షను బలహీనతగా జమకట్టడం జరిగిందని, ఆందోళనలను ఒక సవాలుగా తీసుకుని ప్రధాని ప్రతిపాదనలను వెంటనే అమలు పరచవలసిన సమయం ఆసన్నమైనదని శ్రీ ఆనం సంజీవరెడ్డి అన్నారు. కాంగ్రెసు వాదులందరు ముఖ్యమంత్రికి సహకారమివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాజకీయపు సర్దుబాటు ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారమార్గం కాగలదని శ్రీ బెజవాడ పాపిరెడ్డి వివరించారు.



కాలజ్ఞాన తత్వాలు - 8

"అన్ని భావాలలో ఏ భావం గొప్ప, బ్రహ్మంగారూ?"
"అన్ని భావాలలో అహంభావం గొప్ప, సిద్ధయ్యగారూ!"

డాక్టర్ సీతాపతి జీవిత సంగ్రహం

శ్రీగిడుగు సీతాపతిగారికి గ్రీక్, లాటిన్, జర్మన్ మొదలైన పాశ్చాత్య భాషలు, శబరాది ఆనాది భాషలు, ప్రాచీన శబ్దశాస్త్రం, నవీన భాషా శాస్త్రాలు తెలుసు, పరిశోధన, రకరకాల లిపుల పఠనం, విపంటు రచన అయనకు అభిమాన విషయాలు. తెలుగు భాషా సమితి వారు ప్రచురించిన విజ్ఞాన సర్వస్వానికి అయన ప్రధాన సంపాదకులు.

శ్రీ సీతాపతి 1885 జనవరి 28వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలో జన్మించారు. అయన తండ్రి శ్రీ గిడుగు వెంకట రామమూర్తి అప్పట్లో వర్లా కిమిడిలో ఉపాధ్యాయులుగా వున్నందున అయన బాల్యం వర్లా కిమిడిలో గడిచింది. హైస్కూలు దశలోనే అయనకు నాటకాలన్న, కవిత్వమన్న అనాసక్తి కలిగింది. అయన ఎల్. టి. ట్రయినింగ్ అయిన తరువాత చరిత్రాధ్యాపకులుగా పని చేశారు. తమ తండ్రి గారు ప్రారంభించిన వ్యావహారిక భాషా వాదాన్ని అయన కొనసాగించారు. అయన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పదవరపై పరిశోధన చేశారు. వర్లాకిమిడి కాలాకాను ఒరిస్సాలో చేర్చరాదని అయన బ్రిటిష్ ప్రభుత్వంకోసం, పర్లాకిమిడి రాజాతోను పోరాడారు.

శ్రీ గిడుగు అరేడు తెలుగు సినిమాలలో కూడా నటించారు,

ప్రాచీనకవుల వ్యావహారిక సర్వస్వ మనదగు "భారతీ శత"కాన్ని అయన రచించారు. అయన వ్రాసిన పదవర పాటలకు వాషింగ్టన్‌లోని ఇంటర్నేషనల్ అకాడమీ వారు అయనకు "డాక్టర్ ఆఫ్ లెటర్స్" నిచ్చారు. అయన బహుగ్రంథ రచయిత చదరంగమన్నా, పైకిలు పోటీలన్నా చాలా యిష్టం.

జనస్కాంత వియోజక వర్గం నుంచి లోకసభకు జరగనున్న ఉపఎన్నికలో పోటీ ప్రధానంగా శ్రీ పాటిల్, శ్రీ హిమ్మత్ సింగ్‌ల మధ్య జరగనున్నదని శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ చెప్పినట్టు అహమ్మదాబాద్ వార్త.

"ఇండియా అణ్వాయుధాలు నిర్మించాలి"

శ్రీ కోకా సుబ్బారావు వాదన

సేలం, ఏప్రిల్ 19— దాత్య నీతిలో భాగంగా ఇండియా తనంతటతానే స్వంత అణ్వాయుధాలను నిర్మించాలని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావు విన్న ఇక్కడ అన్నారు.

ఇక్కడ లయన్స్ క్లబ్‌లో మాట్లాడుతూ సంప్రదాయకమైన ఆయుధాలతో ఇండియా చైనాను బెదరించలేదని, ఎట్టి ఒడంబడికలో చేరినా ఏ దేశం ఇండియాకు సహాయం చేయదని అయన అన్నారు.

శ్రీ పాటిల్ ప్రసంగం

ఎ. ఐ. సి. సి. దృష్టికి తెస్తూ శ్రీ చంద్రశేఖర్ లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— గుజరాత్‌లోని పలనపూర్ వద్ద శ్రీ ఎస్.కె. పాటిల్ చేసినట్లు చెప్పబడుతున్న ప్రసంగాన్ని రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ ఎ.ఐ.సి.సి. దృష్టికి తెచ్చారు.

ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకట సుబ్బయ్యకు ఒక లేఖ వ్రాస్తూ ఆ ప్రసంగాన్ని కాంగ్రెస్ అధ్యక్షులు, పార్లమెంటరీ పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావాలని అయన విజ్ఞప్తిచేశారు.

పార్టీని వాకనం చేయడానికి శ్రీ చంద్రశేఖర్ "కమ్యూనిస్టులకు సాదనం"గా ఉపయోగపడుతున్నట్టు శ్రీ పాటిల్ తమ ప్రసంగంలో చెప్పినట్టు తెలుస్తున్నది. శ్రీ మూర్జీ దేశాయ్ మౌనంగా వున్నప్పటికి తాను చంద్రశేఖర్‌తోను, యంగ్‌టర్క్స్‌లతోను ఎదిరించి పోరాడగలనని శ్రీ పాటిల్ అన్నట్టు చెప్పబడుతున్నది.

కేరళలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎక్కడ నెలకొల్పాలన్న విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఎట్టి నిర్ణయం చేయలేదని తిరువేంద్రంలో వ్యవసాయ మంత్రి 19 వ తేదీన చెప్పారు.

పోలీసు బృందంపై దుండగుల దాడి

హైదరాబాద్‌లో జరిగిన సంఘటనలో ఏడుగురు పోలీసులకు గాయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 19 — నిన్న సాయంత్రం ఇసామియా బజారులో కొందరు దుండగులు పోలీస్ బృందంపై దాడి జరపగా ఆయిదుగురు పోలీసులకు, ఇరువురు రిజర్వ్ పోలీసు ఇన్‌స్పెక్టర్లకు గాయాలు తగిలినవి.

గాయపడిన పోలీసులను ఉస్మానియా ఆస్పత్రికి తీసుకు వెళ్ళారు. అక్కడ ఇరువురను ఆస్పత్రిలో చేర్చుకొని మిగిలినవారిని ప్రథమ చికిత్స అనంతరం విడుదల చేశారు.

పోలీసులు ఈ సందర్భంగా తొమ్మిది మందిని అరెస్టు చేశారు.

శ్రీ రాజగోపాలచారి ఆమరణ నిరశన దీక్ష

ఆరు రోజులుగా కొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, ఏప్రిల్ 19— ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయాలని కోరుతూ శ్రీ రాజగోపాలాచారి కరీంనగర్ జిల్లా అగ్రహారంలో ఆమరణ నిరశనదీక్ష ప్రారంభించి నిన్నటితో ఆరురోజులైంది

ఇక్కడకు మూడు మైళ్ళ దూరంలో వున్న అగ్రహారంలో అయన ఏప్రిల్ 13 వ తేదీన నిరశన దీక్ష ప్రారంభించారు.

ప్రత్యేక తెలంగాణా కోరుతూ వేములవాడ విద్యార్థులు వేములవాడ పంచాయతీ సమితి కార్యాలయం ముందు, పోస్టాఫీసు ముందు పికెటింగ్ జరుపుతున్నారు. అరుగురు విద్యార్థులను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

నల్లగొండ జిల్లా గ్రామంలో సభ

రాష్ట్ర సమైక్యత గురించి ప్రజలకు బోధించే నిమిత్తం కమ్యూనిస్టు పార్టీచే ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19— రాష్ట్ర సమైక్యతను రక్షించవలసిన అవసరం గురించి ప్రజలకు బోధించడం కోసం కమ్యూనిస్టుపార్టీ నల్లగొండజిల్లా రామన్నపేటతాలూకా అరూర్ గ్రామంలో ఒక సభ ఏర్పాటు చేసింది.

శ్రీ యుతులు రాని నారాయణరెడ్డి, డాక్టర్ రాజబహదూర్ గౌడ్, కె. రామచంద్రారెడ్డి ప్రభృతులు అసభలో ప్రసంగించారు.

విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తరువును సవాలు చేస్తూ పిటిషన్

హైకోర్టు అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19— ఇంగ్లీషు లెక్చరర్ శ్రీ ఎస్. సాంబశివరావును తొలగిస్తూ ఇవ్వబడిన ఉత్తరువును సవాలుచేస్తూ వచ్చిన రిట్‌పిటిషన్‌ను హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ కె. మారవరెడ్డి విన్న అనుమతి నిచ్చారు.

ఉత్తరువు సరి అయినదికాదని పిటిషన్‌లో ఆరోపించారు.

విద్యాశాఖ డైరెక్టర్‌గా ఈ ఉత్తరువును ఇచ్చిన ప్రస్తుత ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ బుల్లెయ్యకు, ప్రస్తుత విద్యాశాఖ డైరెక్టర్‌కు హైకోర్టు నోటీసులు ఇచ్చింది, పిటిషనర్ తరపు న్యాయవాదిగా శ్రీ టి. రామకృష్ణరావు వ్యవహరించారు.

విజయపురిలో భూకంపం

అనకట్ట చెక్కుచెదరని స్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, ఏప్రిల్ 19— 13 వ తేదీన భూకంపం ప్రభావం ఇక్కడ కూడా కన్పించింది. నాగార్జునసాగర్ అనకట్ట మాత్రం చెక్కుచెదరలేదు.

భూమి కంపించిన తరువాత సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ ఎం. గోపాలరావు అనకట్టను తనిఖీ చేశారు. దానిలో కొద్దిపాటి నెర్రలు కూడా కనబడలేదు.

అనకట్టపైన బ్రిడ్జి పని చురుకుగా సాగుతున్నదని, మే నెలాఖరుకు దాని పని పూర్తి కాగలదని తెలుస్తున్నది.

మార్చి నెలాఖరుకు అనకట్టకు మొత్తం 77.44 కోట్ల రూపాయలు ఖర్చు అయింది.

విజయవాడ, ఏప్రిల్ 19— విజయవాడలోని లేబర్ ఆఫీసరు కార్యాలయంలో గుమస్తా శ్రీ ఎ. సత్యనారాయణ మూర్తి అకాల మరణానికి కార్యాలయంలో నిబ్బంది స్థానిక సామిక సంక్షేమ కేంద్రం నిబ్బంది సానుభూతిని ప్రకటిస్తూ తీర్మానించారు.

నార్మలలోని వక్తలు

ఎస్. ఎస్. పి. మాజీ అధ్యక్షుడు

శ్రీ ఎస్. ఎమ్. జోషి

త్రన పార్టీలోని కొందరు ప్రముఖ సభ్యుల క్రమశిక్షణా రాహిత్యానికి విరసనగా సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడనికి మొన్న రాజీనామా చేసిన శ్రీ ఎస్.ఎమ్. జోషీ అని నుంచి విపరవత్యం గలవారు. ముక్కుసూటిగా పోయే వ్యక్తి. ఎక్కడ ఏ తప్పు జరుగుతున్నా వెంటనే పట్టుకునే స్వభావం. అయన పెద్దమనిషితనం, దయాయితీలవల్ల అన్ని రాజకీయ పక్షాలవారు అయనను గౌరవిస్తారు.

అయన మొదట కాంగ్రెసు సోషలిస్టు పార్టీలో చేరారు. అయన మొదటి నుంచి కూడా మహారాష్ట్ర ప్రజాసామ్యంలో కలిసిమెలిసి తిరిగినారు. 1942లో అయన 'క్విట్ ఇండియా' ఉద్యమం సందర్భంలో అజ్ఞాతవాసానికి వెళ్ళారు. అయన కొంతకాలం రాష్ట్రీయ సేవాదళం (ఆర్.ఎస్.ఎస్. కాదు) మహారాష్ట్ర శాఖకు అధినేతగా పనిచేశారు

శ్రీ జోషీ గోవా విమోచనోద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. గోవావిమోచన సమితికి అయన నాయకుడు. 1952-62 సంవత్సరాల మధ్య అయన బొంబాయి అసెంబ్లీలోను, తరువాత మహారాష్ట్ర అసెంబ్లీలో సభ్యుడుగా వున్నారు. మహారాష్ట్ర ఏర్పాటుకు అయన విశేషంగా కృషి చేశారు. సంయుక్త మహారాష్ట్ర సమితికి అయన అధ్యక్షుడుగా వ్యవహరించారు. దీనిలో అన్ని రాజకీయ పక్షాలు వుండేవి.

శ్రీ జోషీ బొంబాయిలో ప్రముఖ కార్మిక నాయకుడు. అయన మొదట లీ హియా సోషలిస్టు. ఆ వరం పి.ఎస్.పి. నుంచి విడిపోయినప్పుడు అయన పి.ఎస్.పి. లోనే వుండిపోయారు. ఈ రెండు వర్గాలు ఏకమై తిరిగి విడిపోయినప్పుడు మాత్రం అయన ఎస్. ఎస్. పి. లోనే వున్నారు. శ్రీ జోషి లోకసభ సభ్యుడు.

ఇక్కడ వలవగా వుండే ఈ 69 సంవత్సరాల వయస్సుగల రాజకీయ వేత్త మనదేశంలో అదర్శప్రాయమైన రాజకీయ వేత్తలలో ఒకరు.

టి —

జీవవాక్యం

ఎస్. ఎస్. ఎల్. సి. లెక్కల పేపరులో లోపాలు

ఏప్రిల్ 17 వ తేదీన జరిగిన ఎస్. ఎస్. ఎల్. సి జనరల్ లెక్కల పేపరు గత 15 సంవత్సరాలనుంచి ఇంత కష్టంగా ఎన్నడూలేదు. ప్రతి సంవత్సరం మార్చి అల్లోబడలలో (1) సరాసరి (2) దాసాస్వామ్యం, (3) కాలం దూరం, (4) శాతాలు (5) వర్తక దనుం.—వీటిలో కనీసం తప్పకుండా రెండూలేక మూడు లెక్కలు వుండేవి. ఈసంవత్సరం అలాంటి లెక్కలు లేవు పైగా లెక్కలు పేపరు తదివేదవ్వటికే ప్రతివిద్యార్థికి బెజారెత్తుతుంది. ఏ లెక్కకూడా అందుబాటులో లేదు. ప్రతి లెక్కలోను ఏదో ఒక మెలిక యిమిడివున్నది పార్టు బి'లో వ లెక్కలో "పద్యుతి వరిచేవ" అని యిచ్చారు. అది సామాన్యంగా ఎన్నడూ ఇవ్వడం జరగలేదు. ఇదివరలో పద్యుతి కుజం ఇచ్చేవాడు కుజం యిస్తే విద్యార్థులు త

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

నా జీవన నౌక — 1

మా ఘంటసాల చారిత్రక ప్రసిద్ధి

ప్రసిద్ధ ఆంధ్ర నాయకులు, రైతు పెద్ద శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు అర్థశతాబ్దికి పైగా ఆంధ్ర రాజకీయాలతో తమకు గల సన్నిహితత్వాన్ని వివరిస్తూ అత్యంత కుతూహల కరమైన విషయాలతో వ్రాసిన స్వీయగాథను ఈ వారంనుంచి ప్రతి ఆదివారం సంచికలో సీరియల్‌గా ప్రచురిస్తున్నాము.

— ఎడిటర్.

పైరావూరు ఘంటసాల. జనాభా సుమారు ఎనిమిది వేలు. కృష్ణాజిలాలో పెద్ద గ్రామములలో ఒకటి. ఎటికి ఎదుట భక్తాగ్రేసరుడైన త్యాగరాజుకు ఈదూ-జోదూ అయిన మధురభక్తుడు క్షేత్రయ్య "భర్త"గా అరాధించిన వేణుగోపాలుడు వెలసిన మొట్టమొదటి గ్రామం మాకు అయిదు మైళ్ళలో గలదు. భరత నాట్యానుడైన శ్రీ సిద్ధేశ్వర మహాయోగి నడయాడిన కాశీ క్షేత్రం-భాగవతుల కూచిపూడి మాకు ఎనిమిది మైళ్ళలో వున్నది.

ప్రాచీన కాలంలో బౌద్ధ మతం చాలా వ్యాపించిన రోజులలో బుద్ధ భగవానుని గురుడు పేరున "కంటక శైల" అని ఈ గ్రామం పిల్చింపబడినట్టు చరిత్రాధారములు కలవు. ఆ నాడు బౌద్ధమత వ్యాప్తికి ఏర్పడిన ఎనిమిది ప్రధాన కేంద్రములలో ఇది ఒకటి. శిథిలములైనను ఇప్పటికీ కానవచ్చే అనేక స్తూపములు, బౌద్ధ శిల్పములు అమరావతి, జగ్గయ్యపేట బౌద్ధ శిల్పములతో గల సామ్యతను ఈ విషయమును బలపరుచున్నవి. నేడు ఉర్మగోటకమని పిలువబడే పిశాలమైన ఎచ్చికలయలు నాడు బౌద్ధుల పుద్యానవనమని పురాతత్వ కొవారి రికార్డులు చెబుతున్నవి. క్రీస్తుకు పూర్వం నుంచి మనకు యూరప్ ఖండముతో వర్తక వ్యాపారాలు కలవు అనాడు వ్యాపారమంతా ఓడలద్వారానే. ఈజిప్టు ఖగోళ శాస్త్రజ్ఞుడు, సుప్రసిద్ధుడు తొలమీ ఈ కంటకశైలం కృష్ణానది ముఖద్వారమునగల ఓడరేవని, వాణిజ్య కేంద్రమని వ్రాశాడు. ఈయన క్రీస్తుశకం రెండవ శతాబ్దంనాటివాడు. ఈ కంటకశైల ఓడరేవు నుంచే ఇటలీ మొదలైన పాశ్చాత్య దేశములకు వజ్రములు, సన్నని మూలవస్త్రములు పరిపిగా ఎగుమతి అవుతుండేవి. అనాడు రోమ నాణెములు మన దేశమున బాహాటంగా చెలామణీ అవుతు దేవి. నేటికీ గ్రామంలో పాటి దిబ్బలు తవ్వునప్పుడు దొరికే బంగారునాణెములు (ఒకవైపున రోము చక్రవర్తి రెండవవైపున సమ్మదదేవుడు గలవి) ఈ విషయమును ధ్రువపరచుచున్నవి. ఈ కంటకశైల బందరుకంటె పురాతన రేవుపట్టణమని. అనాడు గూడూరు, కంటకశైల రేవులనుంచే విదేశాలకు ఓడవ్యాపారం జరుగుచుండేదనుటకు తగిన ఆధారములు కలవు.

ప్రాచీన కాలమున బౌద్ధ విహారములు, బ్రాహ్మణ మత ప్రచారకులు తమ మత వ్యాప్తికై ఈ ఓడలలో వచ్చునించి, జావా, సుమత్రా బోర్నియో మొదలైన ప్రాంతములకు వెళ్ళారు. ఆ ప్రాంతమునగల ఆంధ్ర దేశపు పట్టణ నామములు కూడా ఇందుకు నిదర్శనం. సయాం, కంబోడియా దేశములలో ఇప్పటికీ శాలివాహన శకమే చెలుబడి కావడం మరొక నిదర్శనం ఈ నారికత కంటకశైల, గూడూరు రేవుల నుంచే వ్యాప్తి చెందెనని సుప్రసిద్ధ ఫ్రెంచి చరిత్రకారుడు డూబ్రయిల్ దక్కిన్ పూర్వ చరిత్రలో స్పష్టపరిచాడు.

నా జన్మకొండ, అమరావతి, పెదపేగిలలో దొరికిన కానవములు కంటకశైల ప్రసిద్ధి ప్రకారములతో నిండివున్నాయి. బౌద్ధమత వ్యాప్తికి ఇది ప్రసిద్ధ కేంద్రం కావడం వల్ల చాపక్యాల పాలనలో కూడా దీని ప్రసిద్ధి కలదు. వీరి కాలమున ఇది ఘంటసాలయై చోళ పాండ్యపురమనే నామాంతరం కలిగి వున్నది.

పదమూడవ శతాబ్దం వరకు ఓడరేవుగా వున్న ఘంటసాల, నదీముఖద్వారం మూసుకుపోయి రేవు పోయినందున పట్టణ ప్రాముఖ్యం తగ్గి క్రమముగా క్షీణించింది. ఎన్నో కట్టడములు, దేవాలయములు, శిథిలములై భూసమతమైనవి. రైతులు పాటిమట్టిని తవ్వునప్పుడు అనేక శివలింగములు, నందులు. ఇతర విగ్రహములు, స్థూప సంబంధపు శిలాఖండములు, శిల్పములు దొరకడం ఇందుకు సాక్ష్యం.

నేటికీ గ్రామం మధ్యన పురాతనమైన పెన్నేరమ్మ ఆలయం కలదు. దీపుళ్ళకు పూర్వం దేవతలనే ప్రజలు ఆరాధించేవారు. ప్రసిద్ధిచెందిన నదులను, స్థానికంగా ప్రజలకు ఆధారభూతములైన జలధారలను దేవతలుగా పూజించినట్టు కనబడుతున్నది. నేడు ఘంటసాల గ్రామం మూడు వైపుల వున్న గండకాల్వ గుండేమనె పెన్నేరుగా ఆరాధించి పుండవచ్చు. ఈ పెన్నేరుపై ఎడవలలో చేపలను ఎట్టి జీవించుట రెండవ వృత్తిగాగల కర్షకులగు ముదిరాజుల వంశీకులే ఈ గ్రామ ఆదిమ నివాసులు. నేటికీ వీరు వున్నారు. తరువాత మానవుల ఆరాధనకు దేవుళ్ళు దేవాలయములు వెలసినవి. గ్రామం మధ్యనగల శ్రీ జలధీశ్వరాలయం ఘంటసాల ప్రాచీనతను తెలుపుతున్నది.

ఈ గ్రామం ఓడరేవు కావడంవల్ల ఇచట నావికులు, వర్తకులు తమ భాగ్యభోగాలు, జయాపజయాలు జలధిపై ఆధారపడి వుండడంవల్ల జలధీశ్వరుని ఆరాధించుచున్నారు. ఈ ఆలయ మెప్పుడు నిర్మింపబడిందో తెలియదు కాని, అందుగల శాసనాలనుబట్టి తొమ్మిదవ శతాబ్దికి పూర్వమే నిర్మింపబడినట్టు విదితంకాగలదు. ఏష్ణువర్ధన మహారాజు రెండు వేల బ్రాహ్మణులకు గృహదానము చేసినట్టు ఒక శాసనం తెలియజేస్తున్నది.

చాపక్యుల కాలమున కూడా ఇది ప్రాముఖ్యమైన ఓడరేవుగా వుండి వైశ్యుల ఆస్థానిక ముఖ్య పట్టణాలలో ఒకటిగా ప్రసిద్ధి గాంచినది. ఈ గ్రామంలో వైశ్యులు అనేక దేవాలయాలకు, ఇంకా ఇతర ధర్మ ప్రతిష్ఠానములకు దానములు చేసినట్టు శాసనములు కలవు.

ఈ ఆలయ ఆవరణలోనే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఆలయము సుకి క్షేత్రపురాలు గొర్రెపాటి కృష్ణమ్మగారు నూరు సంవత్సరములకు పూర్వము నిర్మించారు. ప్రతి సంవత్సరం మార్గశిర శుద్ధ షష్ఠికి వుత్సవం భక్తిశ్రద్ధలతో జరుగుతుంది.

ఈ ఆలయమునకు దక్షిణముగా వున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయము కూడా చాలా పురాతనమైనదే. ఈ ఆవరణలోనే శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయం నూరు సంవత్సరముల క్రితం వైశ్యులచే నిర్మింపబడినది. ఈ ఆలయములు నాలుగు, పెన్నేరమ్మ ఆలయం గ్రామం మధ్యనే కలవు.

ఈ గ్రామం ప్రాచీన కాలమున పాను



శ్రీ

గొట్టిపాటి బ్రహ్మయ్య

ప్రకారం కట్టబడినట్టు కనబడుతున్నది. నలుచదరమైన గ్రామము మధ్య రెండు వీథులు చాలా వెడల్పాయి, సుమారు ఒక మైలు పొడవైనవి. గ్రామమునకు తూర్పున పద్మశాలీయుల ధర్మ చెరువు, వనం తోట. దాని వెంట హరిజనవల్లె దక్షిణాన అళ్ళ వెంకమ్మ ధర్మ చెరువు. వేమూరివారి విశ్వేశ్వరాలయం వనంతోట దావివెంట హరిజనవల్లె, పడమరను వైశ్యుల ధర్మచెర్వు వనంతోట ఉత్తరమున గొర్రెపాటివారి ధర్మచెర్వు. చుండూరి నాగభూషణంగారి ధర్మపత్రం, విశాలమైన గోభూమి ధర్మగోటకం గలవు. ఈ ధర్మగోటకంలో రెండు హరిజనవల్లెల కలవు ఇటీవల ఈ వీథులను కొంత వరకు అక్రమించుకున్నట్టు కనబడుతున్నది ప్రస్తుతం అక్రమణలోగల ఇండ్ల అవరణలో బజాడువైపున ఒక పరుసను చిన్న పరల సూతులు పురాతన కాలంనాటివి దొరకడం విదర్శనం. ఈ సూతులు మంచి నీళ్ళ పన్నయికి ఏర్పడిన పబ్లిక్ సూతులుగా తలంచబడుతున్నవి.

సైనిక కేంద్రం

శాతవాహన యుగమున ఆంధ్ర రాజధానిగా ప్రసిద్ధిచెందిన శ్రీకాకుళం ఇక్కడికి ఏడు మైళ్లు. అనాడు ఘంటసాల ఆంధ్ర సామ్రాజ్యములో రెండవ పట్టణముగా ప్రసిద్ధి చెందినది. కొంతవేనకూడా ఇక్కడ వుండెనని, నేడు దండుబాట, గుర్రాల గొంది. గుర్రాలకాల అనే పేర్లుగల ప్రదేశాలు దాని చిహ్నాలేనని ప్రతీతి.

ఈనాటి గ్రామం చక్కగా తీర్చిదిద్దిన వీథులతో గ్రామం మధ్యనగల అయిదు దేవాలయముల ఉత్సవాదులకు, బహిరంగ సభలకు, నాటకములు వగైరా ప్రదర్శనలకు అనువైన, విశాలమైన ఖాళీ ప్రదేశం నలువైపుల విశాలమైన వీథులు, చక్కని భవంతులు పరిశుభ్రముగావుండి కనుల పండువుగా వుంటాయి. ఈ గ్రామ విశిష్టత ప్రతి యింటికి చక్కని ప్రహరి. దీనిని అనుకొని వచ్చేవారిని ఆహ్వానించుకున్నటు అరుగులు కలిగివుండడం. సంక్రాంతి పండుగకు ప్రతి యిల్లు పెండ్లియింటివలె చెల్లివేయబడి, అలుకు ముగ్గులతో అందచందాలతో అలరారుతూ వుంటుంది. ఈ గ్రామ శోభ అప్పుడు అతిశయిస్తుంది.

మాపూరు ప్రాచీన చరిత్రకు తోడునీనే చరిత్రను కూడా అలంకరించుకున్నది. జమీందారు—రైతు సమస్యలలో ప్రముఖ పాత్ర వహించిన ధీరులైన కీర్తిశేషులు గొర్రెపాటి దాసకృష్ణమ్మ, గొట్టిపాటి వీరరాఘవయ్యగారు ఈ గ్రామమున జన్మించి, గ్రామ పెద్దరికమును నిలబెట్టారు. ఒక శతాబ్దం క్రితం బ్రిటిష్‌వారి పాలనలో సైనికుడుగా చేరి, స్వయం ప్రతిభవల్ల సుబేదారుగా ప్రతిష్ఠ అర్జించుకొని విక్టోరియా రాణి దర్శనార్థం ఇంగ్లాండును దర్శించి విక్టోరియారాణి ఎదకమును పొందిన సుబేదార్ బ్రహ్మయ్యగారి స్వగ్రామమిదే.

గ్రామంలోని పశువులు మేయడానికి ఉపయోగపడుతున్న పెద్ద టూబాండం ధర్మగోటకమును తన సొంత పేవ్యముగా ఉపయోగించుకొనడానికి ఆనాటి జమీందారు చేసిన అనేక ప్రహ్మ ప్రయత్నములను అనేక కష్టనష్టములకు గురిఅయి ప్రాణములను సయితం పణంగా పెటి, విఫలపరచినటికీ గ్రామ నాముదాయక భూమిగావుండునట్టు చేసిన ఘనత ఆనాటి యువజన నాయకులు గొట్టిపాటి వీరరాఘవయ్య, దోసపూడి వెంకటాయలు, వేమూరి వెంకన్న, పిళ్ళపాటి పెద్దనుబ్బయ్య ప్రభృతులకు అదుపది అయిదు సంవత్సరముల క్రితమే దక్కింది. తల్లవల్లి ఎనేటురోవి అన్ని గ్రామములలోని గోభూమి జమీందారుని స్వంత కమతము కాగా, ఈఒక్క గ్రామంలోని భూమి ప్రజల అధీనమునే ఈ నాటికీ నిలువుకొనడంతో గ్రామస్వాతంత్ర్యానికి నిదర్శనం.

రాల్ గురించిన విశేష గాంధర్వ విద్యల ఖ్యాతి గాంచిన తల్లవల్లి సీతారామయ్య, సుబ్బయ్య సోదర ద్వయం, పంచనదీశ్వరశర్మ, పురుషోత్తం సోదరద్వయం ఈ వూరివారే శ్రీ సుబ్బయ్య గిద్వాల సంస్థాన ఆస్థాన విద్వాంసులుగా గౌరవింపబడినారు.

భరతనాట్యమునుబోధించే గరడీలుకూడా వుండేవి. వీరు వీథినాటకముల ప్రదర్శనలనిచ్చేవారు. అనాడు భరతనాట్యమున ప్రసిద్ధి పొందిన కళావంతులకును ప్రసిద్ధి గాంచినది మాపూరు. 1900 సంవత్సరములకు పూర్వమే గొట్టిపాటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, ఘంటసాల సీతారామయ్యగారలు ఆంగ్ల విద్యలో పట్టభద్రులైనా ఆ గ్రామమునకు ప్రతిష్ఠ నార్జించారు. చిన్న వయస్సునే వా రిరువురు పరమపదించడం మా గ్రామ దురదృష్టం. వేదాంత తర్కశాస్త్రములలో వుద్దండులైన పండితుడనిపించుకున్న చింతలపాటి లక్ష్మీపతిశాస్త్రిగారిది ఈ పూరే

బందరు బ్రహ్మమందిరమున వసతి ఏర్పరచుకొనివదువుకొనువిద్యార్థులము 1914 లో ఒక గ్రంథాలయము ఏర్పాటు చేసుకుని దానికి శ్రీ రామమోహన గ్రంథాలయమని పేరు పెట్టుకున్నాము. దీనికి ఆనందముగ వేసంగి సెలవులలో వయోజన పాఠశాలలను కూడా నడిపాము. ఈ కార్యకలాపములకు మేము దిగుటకు "కృష్ణాపత్రిక" సంపాదకులు శ్రీ ముట్నూరి కృష్ణారావుపంతులుగారి ప్రభావం మాపై ప్రసరించుటయే కారణం, మా విద్యార్థి బృందమునకు నాయకుడుగా, మమ్ములను జాతీయ భావపరిపక్వులుగా చేసిన సోదరుడు గొర్రెపాటి వెంకటేశ్వర్లుగారు 1917 లోనే అకస్మికముగా మమ్ములను వీడి స్వర్గస్థులగుట మా గ్రామమునకు వచ్చిన మరొక దురదృష్టం,

విభిన్న దృక్పథాలు

ఒక దృష్టిలో 1917 మా గ్రామ చరిత్రలో చెప్పదగ్గ సంవత్సర మనుకున్న రోజులు గలవు. అప్పుడు బందరులో ఆంగ్లభాష చదువుకున్న ఎదిహేడుమంది యువకులు

(మిగతా 4 వ పేజీలో)



గుంటుపల్లిలో శివలింగం వున్న గుహాలయం

మాస్కోలోని ప్రాచ్య కళల మ్యూజియమ్‌లో గాంధీజీ శతజయంత్యుత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తున్న మ్యూజియం డైరెక్టర్ శ్రీ ఇవాన్ దొరోఫీవ్

మాస్కోలో గాంధీజీ జయంత్యుత్సవాలు

"మొదటి" అనే మాటకు ఎప్పుడూ ప్రాముఖ్యం వుంది. అక్కడితో అది పారంభం, కొత్తది ప్రారంభమైన ఘట్టం, చొరవచేయడం, ఇతరులకుమార్గం చూపడం.ఇలా ఎన్నో అర్థాలు చెప్పవచ్చు ఆ మాటతో. తరువాత దానిని అనుసరించి ఎందరో చేసిన ఆ మొట్టమొదటి ఘటనకై ప్పుడూ ప్రత్యేకత వుంటుంది. అదెప్పుడూ స్మరణీయమే.

ఏప్రిల్ తొమ్మిదిన మాస్కోలోని ప్రాచ్య కళా మ్యూజియమ్‌లో మహాత్మా గాంధీ శతజయంత్యుత్సవం జరిగింది. ఆ జన్మదినోత్సవానికి సంబంధించిన అనేక ఆసక్తిదాయకాలైన ఇతర కార్యక్రమాలు కూడా ఆ ఉత్సవంలో ప్రారంభమైనాయి.

గాంధీ శతజయంత్యుత్సవాలు ప్రాచ్య కళా మ్యూజియమ్‌లో ప్రారంభం కావడానికి కారణం వుంది. జవహర్లాల్ నెహ్రూచేత "మా దేశయుదే అయిన మహనీయుడు"గా కీర్తింపబడిన గాంధీ అనాడు ఆ పుత్రవాత్సల్యంగా వున్నట్టే అనిపించింది. మ్యూజియమ్ హాలులో గాంధీగారి వివిధ జీవిత దశా విశేషాలను చూపే చిత్రపటాలు ప్రదర్శింపబడ్డాయి. ఆయనమీద వ్రాసిన పుస్తకాలు, వ్యాసాలు కూడా అక్కడ ప్రదర్శించారు, "గాంధీ—ఏకైక ప్రపంచం", 'ద్వేషమంటే ప్రపంచానికి విసుగుపుట్టింది', "ప్రపంచందు ఒక తల్లివిద్దలు" మొదలైన గ్రంథపీఠి కలే తన దేశంలో నేకాక. బయట ప్రపంచంలోకూడా విశేష ఖ్యాతి పొందిన ఆ మహనీయుని మనోభావాలను కనబరుస్తున్నాయి, ఆ ప్రదర్శనలో గాంధీజీ 'ఆత్మకథ' వుంది, అది సోవియెట్ యూనియన్‌లో ఎన్నెన్నో ముద్రణలను పొందింది. ఇ.ఎమ్.ఎస్. నంబూద్రిపాద్ వ్రాసిన "మహాత్ముడు ఆయన సిద్ధాంతం" అక్కడ వుంది. 1910 ఏప్రిల్ 22న చెర్తకోవ్‌కు లియో టాల్‌స్టాయ్ వ్రాసిన లేఖలోని వాక్యం—"మనకు ఆయన చాలా సన్నిహితుడైన వ్యక్తి" అన్నది అక్కడ కనిపిస్తుంది.

ఈ ప్రదర్శనకాక ఒక హాలులో భారతీయ కళల సంగ్రహం ప్రదర్శింపబడుతున్నది, ప్రాచీన దేవాలయ చిత్రాలు, కర్రలపై నగిషీలు, మూడు తలలుగల శివవిగ్రహం. ఇత్తడితో చేసిన అనేకానేక దేవతా విగ్రహాలు అందులో వున్నాయి. భారత దేశపు కళలను, చిత్రాలను, వాస్తుశిల్పాలను, చేతివనులను, రొరిక్ చిత్రాలను మ్యూజియం కళాభిమానులకోసం ప్రదర్శనలు నిర్వహించింది. ఇవన్నీ భారతీయ కళల సంగ్రహం ప్రదర్శింపబడుతున్నది, ప్రాచీన దేవాలయ చిత్రాలు, కర్రలపై నగిషీలు, మూడు తలలుగల శివవిగ్రహం. ఇత్తడితో చేసిన అనేకానేక దేవతా విగ్రహాలు అందులో వున్నాయి. భారత దేశపు కళలను, చిత్రాలను, వాస్తుశిల్పాలను, చేతివనులను, రొరిక్ చిత్రాలను మ్యూజియం కళాభిమానులకోసం ప్రదర్శనలు నిర్వహించింది. ఇవన్నీ భారత

మాస్కో లేఖ

నిర్వహించే అనేక కార్యక్రమాలకు దీనితో ప్రారంభంజరుగుతున్న"దనిఅయనఅన్నారు సుప్రసిద్ధ సోవియెట్ ప్రాచ్య విద్యాధ్యయన వేత్త అలెక్సే లిటిమన్ ఎమ్ ఎస్ సి. (తత్వశాస్త్రం), "సంస్కృతి సమస్యలు, గాంధీ" అన్న వ్యాసం చదివారు. వివిధ సంస్కృతుల సమన్వయం గురించిన సమస్యలను, కళల సారాన్ని అయన దానిలో ప్రస్తావించారు. గాంధీజీ కళాత్మక దృష్టిని గురించి మాట్లాడుతూ, జీవితంతోగల సంబంధంలో కళ ప్రజలకు ఆనందం కూర్చాలనేదే అయన అభిప్రాయం అన్నారు. ప్రజలకు నేర్పవలసిన విద్యా విధానానికి గాంధీజీ ఎంతో ప్రాముఖ్యం ఇచ్చారని, మానవునిలో వ్యక్తిత్వాన్ని రూపొందించే బలియమైన సాధనంగా విద్యను పరిగణించారని అయన చెప్పారు.

లిట్మన్ తన వ్యాసానికే పరిమితం అయి వుండకుండా గాంధీ సర్వతోముఖ వ్యక్తిత్వాన్ని వివరించారు. రాజనీతిజ్ఞుడుగా, యోధుడుగా, తత్వవేత్తగా, సాంస్కృతిక కార్యకర్తగా ఆయన జీవిత విశేషాలను వర్ణించారు భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి గాంధీ తన జీవితంలో 30 ఏళ్ళకు పైగా వినియోగించారని, ఆ పోరాటం అదొక ముఖ్యమైన దశ అని చెప్పారు.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో గాంధీ ఫాసిస్టు జర్మనీ సైనికవాద జపాన్‌ల దురాక్రమణను ఖండించారు. తమ దేశ స్వాతంత్ర్య పోరాటంలో సోవియెట్ ప్రజల విజయాన్ని కాంక్షించారు, అణ్వస్త్రాలను వుపయోగించిన అమెరికన్ దురాక్రమణదారులను ఖండించారు. సామ్రాజ్యవాద విస్తరణను, వలస విధానాన్ని వ్యతిరేకించారు.

నెహ్రూ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ సెమ్యాన్ త్యుల్యాయేవ్ (అట్టు), మహాత్మా గాంధి, నందలాల్ బోసుల మైత్రిగురించే విశేషంగా ప్రసంగించారు. (నందలాల్ బోస్ సుప్రసిద్ధుడైన బెంగాలీ చిత్రకారుడు. అయన ఖ్యాతి దేశ దేశాంతరాలకు వ్యాపించింది.) ఈ ఇద్దరు మహనీయుల జీవితాలను వివరిస్తూ నందలాల్ బోస్‌పట గాంధీజీకిగల అప్యాయతను, ఆయన అనుసరించిన వాస్తవిక కళాదృక్పథాన్ని గాంధీజీ సమర్థించడాన్నీ తెలిపారు. ప్రజలను సన్మార్గపరిచేదిగా కళపట్ల గాంధీ ఎంతో శ్రద్ధ కనబరచారన్నారు.

కేరళ హైకోర్టు జడ్జీ, కేరళ ఇస్కస్ కళా అధ్యక్షులు అయిన శ్రీకృష్ణ అయ్యర్ ప్రసంగాన్ని సభ్యులు ఎంతో శ్రద్ధగా వినన్నారు.

"ఇద్దరుమహాపురుషులు గాంధీ, లెనిన్‌ల జయంత్యుత్సవాలను మా రాష్ట్రంలో నేకాదు. భారత దేశం అంతటా బహుశా స్వతంత్రంగా జరుపుకున్నారు. గాంధీజీ 1869 లోను, లెనిన్ 1870 లోను పుట్టి, వారి జన్మదిన శత వార్షికోత్సవాలు ఇంచుమించు ఏకకాలంలో జరుగుతున్నాయంటే యాదృచ్ఛికమేమీకాదు. ఈమహా మేధావు లిద్దరి జననం స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న రెండు దేశాల ప్రజల దృఢ భావాలను తెలుపుతుంది,

అండమాన్ దీవులలోని ఆదివాసుల ఆచారాలు

(గత ఆదివారంసంచిక తరువాయి)

ఇక ఈ అండమాన్ నికోబార్ ద్వీపాలలో వున్న అదివాసుల గురించి కొంత తెలుసుకోతగును. ఈ ద్వీపాలు బ్రిటిష్‌వారి వాయాంలో నేరస్తులకుశిక్షావదేశంగావుండక పూర్వం అనేక వందల సంవత్సరాలనుంచి కొన్ని తెగల అదివాసులు ఇచ్చట వుంటున్నారు. పూర్వంకొంతమంది సాహసవంతులు అచ్చటకు వెళ్ళడానికి ప్రయత్నించారు గాని దివాసుల వ్యతిరేకతవలన అది సాగిరాలేదు. అండమాన్ దీవులలో 3 రకాల అదివాసులు వుంటున్నారు. వీరిలో అండమాని అనేవారు బహుకొద్ది మాత్రమే. 25—30 మంది మించివుండరు. వీరు స్నేహశీలురు, ఎవరితోనైనా కలిసిపోయి

శ్రీ

వి. జగపతిరావు

జీవించగలరు. ఓంఫీస్ అనబడేవారు కొద్ది వందల మంది వున్నారు. వీరు అండమానీలంత స్నేహపాత్రులు కాదు కాని కొత్తవారినట్లు క్రూరంగా ప్రవర్తించరు. మూడో తెగవారైన జార్వాస్ అనేవారికులు బహు క్రూరులు, వీరు కూడా 3, 4 వ దరమందికి మించిలేరు. వీరుచేసే అగడాలు అంతా ఇంతాకాదు. భారతీయ గ్రామాలపై దండెత్తి పట్టబడినవారిని చంపివేస్తారు. వీరిని తిట్టుకోవడానికి ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటుచేసి కొంత ప్రాంతం అడవిని వేరికోపం రిజర్వుగా వుంచవల్సి వచ్చింది.

జార్వాలతో పంచిచేసుకొని వారికి విశ్వాసం కలిగేటులచేసి సన్మార్గంలోకి తీసుకువచ్చామని భారతీయ అధికారులు అనేక ప్రయత్నాలు చేశారుగాని అవి సాగిరాలేదు. ఒకసారి జార్వాలను నలుగురైదుగుర్ని బలవంతంగా పోర్టుబ్లెయిర్ తీసుకువచ్చి సకల సదుపాయాలుచేసి దక్కటి ఆహారంపెట్టి వారి భాష నేర్చుకుని మనపై విశ్వాసం కలిగిద్దామని చూశారు. కాని వాడు ఎలాగో తప్పించుకు పారిపోయారు. అంతేకాదు వారిలో ఎవరైనా మనవాళ్ళవద్ద భోజనాలు చేస్తూ కొన్ని రోజులపాటు వున్నట్టయితే జార్వాలు వారిని తెగనుంచి వెలివేస్తారు.

ఒక సారి ప్రత్యేక రిజర్వుదళం జార్వా గ్రామంపై దాడిచేయగా ఎక్కడి వారక్కడ పారిపోయారు గాని ఒక్క స్త్రీ మాత్రం తన ఇద్దరు పిల్లలతో పారిపోలేక పోలీసులకు చిక్కిపోయింది. ఆవిడను పోర్టుబెయిర్ తీసుకువచ్చి ఆ రోజు అటనే వుంచి మర్నాడు వారి గ్రామానికి పంపగా ఆమెను పిల్లలతోసహా తన్నితగిలి వేశారట. మనోవ్యాధితో కొద్ది రోజులలోనే ఆ స్త్రీ మరణించింది. ఆ విధంగను ఒక క్రైస్తవపాదిరీ పెంచుకుంటున్నాడు.

జార్వాల ప్రధాన ఆహారం నత్తలు. సముద్రంలో దొరికే నత్తలను వీడుకుతెప్పుకుని పైనున్నంను చితిపి లోపలి మాంసాన్ని విప్పుపై కాల్చుకు తింటారు.

ఓంఫీలు

ఓంఫీలు చిన్న అండమాన్ దీవిలో నివసిస్తారు. ఆ ద్వీపానికి పౌరులు ఎవ్వరూ వెళ్ళరు గాని, ప్రభుత్వాధికారులు మాత్రం అప్పుడప్పుడు చెబుతూ వుంటారు. అయితే ఈ ఓంఫీలు అడుగూ పోర్టుబ్లెయిర్ వస్తూవుంటారు. పోర్టుబ్లెయిర్‌కు చిన్న అండమాన్ దీవికి మధ్యగల 80 మైళ్ళ సముద్రం వుంది ఓంఫీలు తమ సహజ సిద్ధమైన కొద్దిపాటి పడవలలోనే ఈ 80 మైళ్ళ సముద్రాన్ని దాటి వస్తారు. వీరికి భారతీయులంటే ఎదిద్వేషభావంలేదు. నాగరిక పద్ధతులనే వి వీరికి బొత్తిగా తెలియవు. ప్రకృతిలో సహజంగా దొరికే వస్తువులే తింటారు.

ఓంఫీ ప్రజలు అడా పడా కూడా దాదాపు నగ్నంగానే వుంటారు, వీరి ఇళ్ళు కూడా నిర్మితంగా వుంటాయి. ఊరందరికీ ఒకటే ఇలు వుంటుంది. చుట్టూ స్థంభాలు పిలబెట్టి పైన గుడినివేసుకుంటారు అగ్రామస్థులందరికీ అదే నివాసస్థలం. ఇంటికి ఒకటే చిన్న ద్వారం, పగలల్లా అడవిలోను సముద్రం ఒడ్డునో తిరుగుతూవుంటారు. రాత్రి మాత్రమే ఇంటికి చేరుకుంటారు. ఓంఫీ ప్రజలకు అటలనేవి ఏమీలేవు చెట్లు ఎక్కి కొమ్మలపైకూర్చోవడం ఒకటేవారికి తెలిసిన ఆట.

ఓంఫీ ప్రజల వివాహాలలో పెద్ద తతంగం ఏమీ వుండదు దాదాపుజంతీలు వుండవు. వయస్సులో వున్న యువతీ యువకులు తమ ఇష్టానుసారంగా భార్యాభర్తలను ఎంచుకుంటారు. వారలా నిర్ణయించుకున్న తర్వాత కాబోయే భార్యాభర్తలు ఒకరి శరీరానికి మరొకరు తెలుపట్టి పూసుకుంటారు, ఆరోజు నుంచి వారు భార్యాభర్తలన్నట్టు లెక్క. ఆరోజు నుంచి భార్య ఏదేహము రోజులపాటు ఏపుకు వెనుక ముందు రెండు కుచ్చులు కట్టుకుని తిరుగుతుంది. అంటే తాను పెళ్ళిచేసుకున్నానని అందరికీ చెప్పడం వరకు అన్నమాట.

వ్యభిచారం అనేది ఈ తెగలో కానరాదు. అంతేగాక భార్యాభర్తలలో ఏ ఒక్కరు మరణించినా రెండోవారు తిరిగి వివాహం చేసుకోరు, పిల్లల విషయంలో వారిలో విశాల దృక్పథం కానవస్తుంది. ప్రతి స్త్రీ పురుషుడు గ్రామంలోని పిల్లలందరిని తమ స్వంత పిల్లలుగానే భావించుకుంటారు.

ఓంఫీలు స్త్రీ పాతివ్రత్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు బయటివాడు ఎవరైనా వారి స్త్రీలపట అసభ్యంగా ప్రవర్తిస్తే వాడి రక్తం కళ్ళచూస్తారు. కొద్ది సంవత్సరాల క్రిందట ఒకానొక కంపెనీకి చెందిన ఉద్యోగి చిన్న అండమాన్‌లో వేటాడుతూ

(మిగతా 4 వ పేజీలో)



పుస్తకాలు

చిలకమర్తివారి ప్రహసనాలు

ఎమెస్కో పాకెట్ బుక్స్ గురించి కొంత విపులంగా వ్రాయడం జరిగినది. మూడు పుస్తకాలను గురించి పరిచయం చేయడం అయినది. ఇప్పుడు మరి నాలుగు పుస్తకాలను గురించిన పరిశీలన ఈ పుస్తకాలన్నీ అందమైన ఆకృతిలో కన్నుల పండువగా వుంది. వెల చాలా తక్కువ కాబట్టి అనేకమంది పాఠకుల దృష్టిని ఆకర్షించగలగడం చాలా సంతోషింపవలసిన విషయం.

ఎప్పటిమాట! 1912_14 మధ్య అనుకుంటాను శ్రీ చిలకమర్తి నరసింహం పంతులవారి "దేశమాత" పత్రికను చాలా శ్రద్ధతో చదివేవాడను నేను. రాజకీయ, సాంఘిక విషయాల గురించి అటుంచి గా ప్రతి ప్రతిలోను "హాస్యలత"ను చాలా ఆసక్తితో చదివేవాడను ఇందులోవున్న నవ్వు కలిగించే చిట్టకథలు ఎంతో కుతూహలాన్ని కలిగించడమేగాకుండా అప్పటి మన మరీ పాతబడిన అర్థంలేని ఆచారాలను గురించి విశదమైన విమర్శ చేశాయి. పంతులుగారి ఈ హాస్య రచనద్వారా నాటి సాంఘికదురాచారాలు కొంతవరకు అరికట్టబడినవన్నా నమ్మకం. ఇప్పుడు సుమారు 52 ఏళ్ళ తర్వాత దొరికిన వారి పుస్తకాలను చక్కని పుస్తకంగా తయారుచేసి మనకు అందిస్తున్నారు. ఎమెస్కోవారు, ఈ ప్రహసనాలలో కొన్ని ఇప్పటికీ వర్తిస్తాయని ఇప్పటికీ అనుసన్నటయంగా ప్రభావాలను తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదంటే_కాలం ఆనగా ఇక్కడ మానవప్రకృతి మారలేనే అన్నమాట. ప్రస్తుత గ్రంథంలో 28 ప్రహసనాలున్నవి. ఒకొక్కదాని మానవనైజపు వింత పోకడలు ప్రత్యక్షమగుతాయి.

మనకు ఒక పంక పట్టరాని నవ్వు కలిగిన ఇంకొక మూల "అయ్యో! మన పంథం" ఇటువంటి భావాలూ, ఆచారాలు పాతుకుపోయి వున్నాయి. వీటిని తొలగించే మార్గం మనలో ప్రతి ఒక్కరిదీ కాదా అనే ఆత్మ పరీక్ష కలుగుతుంది. అంతేగాక, మనము ఎవరు చేసిన ఎక్కడైనా విమర్శించాలే అంటే పూరికే ఒప్పుమరచి కేకలువేయకూడదు. పెత్తిపెత్తగా మిక్కిలి చమత్కారంగా మందలించవలెను అంటారుపంతులుగారు. దీనినే ఇంగ్లీషులో "పెపైర్" అంటారుకుంటాను. పంతులుగారు చాలాచోట్ల ఈ పద్ధతినే అవలంబించారు. ఇన్నాళ్ళకు పంతులుగారి రచనలు ఆసక్తితో చదువదం ఒక ఆనందకరమైన వ్యాపకం భావమాత్రం కొన్నిచోట గ్రాంథికంగానూ, కొన్నిచోట్ల శిష్ట వ్యవహార భాషగానూ వుంటుంది కొన్ని ఇంగ్లీషు ప్రయోగాలు మనము తరచు మనకు తెలియకుండానే, (దొర్లిపోవిచ్చే) కూడా ఉంటాయి. ఐనా ఇటువంటి వర్ణనకి రాజిపడినామంటే ఈ పుస్తకం ఎంతో విలువైనదిగా పరిణమిస్తుంది

పెళ్లిచెయ్యకుండాచూడు

ఈ పుస్తకం వ్రాసిన కొడవగంటి కుటుంబరావు పైనచెప్పిన "సెపైర్" ను మిక్కిలి నిపుణతతో కొన్నేళ్ళక్రితం "పెళ్ళి చేసిచూడు" అనే హెచ్చరికను "చేయకుండా చూడు" అని మార్చి ఒక కథను వ్రాశారు ఆ కథ మరి ఎదుమూడు కలసి రూపొందిన పుస్తకం ఇది. శ్రీ కుటుంబరావు రచనను గురించి క్రొత్తగా చెప్పవలసినది లేదు మంచి ఉహా. వాడియైన విమర్శన దీని రచనలో ప్రత్యేకమైనగుణాలు. ఈ పుస్తకంలో "పాత్రలు కావలెను" అనే కథ. నిసీమా ప్రపంచం వారికి కలిగిన అనుభవాలకి చక్కని రూపమిచ్చారు. ఈ రచన, ఈయన శైలిలో ఒక ప్రత్యేకత వున్నదని పాఠకులకి కాబికి బాగా అనుభవం. "జవాబుపోరని ప్రశ్న"ద్వారా కన్యాంచి ఇంద్రవస్త్రానికి పారిపోవచ్చునుగాని కొప్పూరు నుంచి కొప్పూరు పారిపోవడం ఎలా సాధ్యమౌతుంది? ఇటువంటి కావ్యాలు రచనకు ఒకరీతి విశదతను కలిగిస్తాయి. ఈ పుస్తకంలో ఉన్న పదునాలుగు కథలూ చాలా ఆసక్తికి చదువగిగినవి.

కవిద్వయము

మనకున్న ప్రబంధకవులలో ఒకరీతివి శ్రీనాథుడును, మరొకరిదన పోతనామాత్యుడును మన భాషకు ఎనలేని పంపదను చేకూర్చారు. చాలా మంది పరిశోధకులు వీరిద్దరూ సమకాలికులు కాదని వాదిస్తున్నా, ఆవేశులకు వీరిద్దరికీ దగ్గర బంధుత్వమున్నదని దృఢముగా విశ్వసిస్తున్నారు. మహాభోగవరాయణుడైన శ్రీనాథుని జీవితము భక్త్యావేశపరుడూ వీదరికము బాధించిన తాపకోగల ఆత్మవిశ్వాసముగల బమ్మెర పోతన వీరిద్దరి జీవితాలు విచిత్రంగా పెనవేసుకుపోయిన కల్పనగల నవల ఇది. శ్రీ వోరి నరసింహశాస్త్రికి "భక్తి" అనే గుణము చాలాముఖ్యము. ఆ దృష్టిలోనే వ్రాస్తూ. అనాటి సాంఘిక జీవితాన్ని ఈ ఇద్దరు మహాకవుల జీవితమును వర్ణించడం ద్వారా బాగుగా వ్యక్తపరచారు. వీరు వృషించిన మరికొన్ని పాత్రలు చాలా సహజంగా ఉంది, కథ సాఫీగా సాగిపోతుంది. తోకతెగిన గాలిపటంలా అకాశాన్ని విహరిస్తూ వేటి మన తెలుగు సాహిత్యాన్ని పదిల పరచడానికి ఈ నవల ఎంతైనా తోడ్పడుతుంది అని మనం ఆశించవచ్చును

మంచుపల్లకి — మరితొమ్మిది

శ్రీ శ్రీవతి వ్రాసిన ఏది కథాధికల సంపుటము. కులాసాగా చదువుకోడానికి ఎంతైనా బాగుంటాయి ఈ కథలన్నీ. కాని, మనలను ఓదార్చడానికి కప్పిన పలుదవి తెరవెనుక విజయమైన "సత్యము" ఉంటుందని మనము గుర్తించినపుడు మనము బాధపడతాము. చైతన్యంలేని జడవర్ధానికి అప్పటి మన మనఃప్రవృత్తివల్ల చైతన్యం కలిగిందడం మన అందరి అనుభవమే. అందుకే ఈ మాటలు చాలా నిజంగా కనుపిస్తాయి. "చేతుల కుర్చీ" అనే కథ చివరి మాటలలో

కుర్చీకి ప్రాణం లేదు గాక లేదు అనుకున్నాడు

కుర్చీ ఏడుస్తున్నట్టుగా ఉంది_అనుకున్న భావాలను మన ఎదుట వున్న జడపదార్థానికి అన్వయించి చేయడము కాళిదాసుని "మేఘసందేశం" నుంచి మనకు వస్తున్న రచనా పద్ధతియే.

* * *

1. చిలకమర్తి ప్రహసనములు; హాస్య రచనలు; శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం రచనలలో కొన్ని నేకరించబడినవి.

2. పెండ్లి చేయకుండా చూడు; కథానికల సంపుటము; రచన_ శ్రీ కొడవటిగంటి కుటుంబరావు.

3 మంచి పల్లకి — మరి తొమ్మిది; కథానికల సంపుటము; రచన_ "శ్రీవతి"

4. కవిద్వయము; నవల; రచన_ శ్రీ నోరి నరసింహశాస్త్రి.

— ఈ నాలుగు పుస్తకాలు ఎమెస్కో పాకెట్‌బుక్స్ ప్రచురణలు. ప్రచురణ: ఎమెస్కో; ఎం. శేషాచలం అండ్ కంపెనీ మచిలీపట్టణం. మద్రాస్, నికింద్రాబాద్.

శ్రీ

ఆచంట

జానకిరామ్

లో వెలుగులు

(యువకవితా సంకలనం సమీకర్త సి. నారాయణరెడ్డి బి.కాం., ప్రచురణ సాహితీ సమితి, ముప్పారం, వరంగల్లు జిల్లా కాలుకాపెల 1_00.)

ఈ సంకలనంలోని కవితలన్నీ దాదాపు తిరుగుబాటుకవిత్వానికి చెందుతవి. ఎందరో యువకవులు వ్రాసినకవితలున్నవి. ఈ సంకలనంలో లేమితో కుములిపోయే ప్రజలపాట్లు, ఆకలి, దప్పిక, అన్యాయం, తిరుగుబాటు మొదలయినవి. ఈకవితలవిషయవస్తువులు. "సందేహం సందేహం" అనే కవితలో పురుషోత్తం ప్రారంభిస్తాడు.

అడుసులో
గుడిసెలో
మడిపే మా అసువులో
కసవులవలె పూరిబయట
మసలే మా దేహాల్లో
ఆకయమనేదుందో:
జీవ అభావంతో
దావే మాముందో
సందేహం! సందేహం.

ఇంతకంటే కొంతలో వింతయిన కవిత నాగిళ్ళ రామశాస్త్రి రచించిన "స్నేహం" అనేది.

"మట్టిలో మట్టిగా పొర్లాడే
చట్టి చుట్టి ప్రమిదనైన నేను
దివ్యమైన యజ్ఞంలో సమిధలా
దివ్వెనై వెలుగుతున్నాను.

మల్లి పాటలు

(రచన: బొదూరి గోపాలరావు; ప్రచురణ జ్యోతిర్మయి సాహిత్య సంస్కృతిక సమితి, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా వెల; 2_00.)

ఎంకిపాటలవలె పొరపాటున వినిపించినా కూడా ఎంకిపాటలు కావివి, మల్లిపాటలివి. ఆనవద సాహిత్యమాలలో "మల్లిపాటలు" ఒక సుగంధ పుష్పం. ఇందులో ప్రవహించే తేనెపోసలు గుండెలను తియ్యగా చేస్తవి, ఆనవదులోని సూటిదనం, విందుదనం. వారి ప్రేమలోని గాఢత్వం గేయసాహిత్యానికి వెలుగు కలిగిస్తవి.

బొదూరి గోపాలరావుగారు ఈ ఆనవద గేయ సాహిత్యాన్ని రచించడంలో తమ హృదయాన్ని కరిగించి రసస్రవంతులను ప్రవహింపజేశారు. మల్లి ప్రేమ పెల్లుపలై పారింది వీరి కవితల్లో. ఈ కవితల్లో విశేష మేమంటే కొన్నిబాగుండి మరికొన్ని బాగుండక పోవడం అనేది లేదు. ప్రతి కవితా కూడాక మనీయంగా వున్నది.

"గుట్టుగా గుండెలోన
గుట్టుకొన్నా మాటలన్ని
నీ ముందు నెప్పాలని
నీ వందుల కొప్పాలని"

తన గుండెలో చుట్టుకొన్న మాటలన్నీ తాను చెబితే మాత్రమే చాలదట. తాను చెప్పిన మాటలన్నిటిని అవతల వ్యక్తి వినీ పూరుకొంటే చాలదు. వాటిని అంగీకరించాలట!

"మరెవ్వరంటారు
మనసులెరుగనివారు.
ఎలుగు సీకటి నడుమ
ఎరిగేటి ఎలుగు
పూలరెకులలోన
తొలిపాదే సొగసు"

భావ దృష్టిలో మల్లి అంటే ఎముకలూ, రక్తమూ, చర్మమూ కాదు. చీకటి వెలుగుల మధ్య వెలుగుతున్న వెలుగు. పువ్వు దళాలమధ్య జోలిపాడే సౌందర్యం.

భావ కమక తన దగ్గరలో వుంటే మల్లి చేయలేని పనిలేదు. ఏమైనా చేయగలదు; మబ్బులమీద కూడ నడవగలదు.

"తోడు కలసినవారు
తోడు వుంటే సాలు
నల్లమబ్బులమీద
నడిసిపోతుంటాను"

—పారదర్శి

డా॥ కాళీ వివర్ కేర్

పిల్లల లివరు వ్యాధులు, కామెర్లు, ఉబ్బు కామెర్లు, అనాసలకు క్లినిక్. డా॥ కాళీ మెడికేషన్ హౌసు, (కాళ్ళకూరి శీతారామయ్య) గుడి దాడ. బ్రాంచీలు: బిసెంటు రోడ్డు. (L. I. C. ఆఫీసు ఎదుట) గవర్నరుపేట. విజయవాడ_2. కాలూకాఆఫీసురోడ్డు, భీమవరం.గోజి.

ఉత్తమ చికిత్స

వికారణముల చేతనైనా దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు

20 వైసీ జ్ఞాపకుతో సంప్రదించండి

సెక్సుస్పెషలిస్ట్ డా॥ ఎ. పూర్ణచంద్రరావు M.D.F.N.F.SUCCESSOR R.M.P.

(గుణకోపేతము) విజయవాడ కనకదుర్గపేట

ఎస్.ఇ.ఐ

పంపులు, మోటార్లు

వ్యవసాయ, పరిశ్రమల రంగాలలో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి తయారు చేయబడినవి.



ఎస్ ఇ. ఐ. పంపుతో పూర్తిగా ఎన్‌క్లోజు చేయబడిన మోటారు తయారు చేయువారు:

సదరన్ ఇంజినీరింగ్ ఇండస్ట్రియల్స్

343, అవనాశి రోడ్డు, కోయంబత్తూరు — 18.

శాఖలు: మద్రాస్ & సేలం,

దక్షిణ ఇండియాలో అమ్మకపు ఏజంట్లు:

గార్డన్ వుడ్రాఫ్ ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్,

1/21 నార్త్ బీచ్ రోడ్ :: పి. బి. నెం. 42, మదరాసు-1.



ఆగ్నేయ రైల్వేలో కొత్తవలస_కిరందుల్ మార్గంలో కాకిరాయిని తీసుకునివెడుతున్న రైలు. ప్రకృతి సౌందర్యానికి ఈ మార్గం ప్రసిద్ధి వహించింది.

నా జీవన నౌక

[3 వ పేజీ తరువాయి]

ఆనారోగ్య కారణమునను, కుటుంబ కష్టపరంపరలవల్లనో చదువులకు స్వస్తిచెప్పి గ్రామములో కుదురుకొనుట తప్పనిస్థితిలోనికి నేటి పరిణామములనుబట్టి ఆ చదువుసంధ్యలు మానినవారు అంలో ఇంలో దేశసేవచేసి, గ్రామానికి పేరుప్రతిష్ఠలను ఆర్జించుటే గాక గ్రామాన్ని ఆధునిక సౌకర్యాలతో, వసతులతో సౌభాగ్యవంతముగ ధన ధాన్యములు రాశిగా చేసిన ఘనతను ఆర్జించుకున్నారు. కాబట్టి, 1917 మాకు యోగదాయకమైన సంవత్సరమనే చెప్పక తప్పదు.

స్వాతంత్ర్య దుందుభి

1917 మాంటేగ్స్ చెమ్స్‌ఫర్డ్ సంస్కరణల అవతరణ సంవత్సరం. అఖిలభారత కాంగ్రెసు స్వాతంత్ర్య దుందుభి మమ్ములను ఆకర్షించింది. మేము నడుములు బిగించి దేశసేవకు మమ్ములను మేము అర్పించుకుంటే మనవచ్చు. కాంగ్రెసు ఆదేశాన్ని అనుసరించి కాంగ్రెస్ ముస్లిమ్ లీగ్ ప్రణాళికపై సంతకములను గ్రామాల వెంట తిరిగి సేకరించడంతో మా రాజకీయ కార్యక్రమం ప్రారంభమైనది.

మదరాసు రాష్ట్ర శాసనసభకు 1920 లో జరిగిన ఎన్నికల సందర్భమున కాంగ్రెసు ఆదేశాన్ని అనుసరించి మా తాలూకా అంతట వోట్లు యివ్వవద్దని మేము ప్రచారం చేశాము. మా పోలింగులో వద మూడు గ్రామములు కలవు. వది రూపాయల శిస్తు యిచ్చేవారందరు వోటర్లు. మా పోలింగులో గ్రామ మునసబు, కరణముతో సహా ఎవరును వోటు చేయలేదు. ఖాళీ పెట్టెలను వదిలంగా సీలువేసి వున్నాయి. మదరాసు రాష్ట్రమున గల ఇరువది అరు జిల్లాలలో మా ఒక్క పోలింగులోనే ఖాళీ పెట్టెలను సీళ్ళు వేయించి పంపిన ఘనత దక్కించుకున్నాము, దీనితో మా గ్రామం కాంగ్రెసుకు పెట్టని కోటగా పరిఢవిల్లినది.

తిలక్ స్వరాజ్య నిధి, గాంధీ పూజానిధి వసూళ్ళను అన్ని వృత్తులవారి నుంచి మేము బచ్చికముగ తగుమాత్రం ధనం వసూలుచేసి సమర్పించిన సందర్భమును పురస్కరించుకుని డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు వారి "జన్మభూమి"లో ప్రాచీన సాంప్రదాయములతో గ్రామ సమష్టి కుటుంబ తత్త్వమును నేటికి అదరించుచున్న గ్రామము ఘంటసాల" అని 1923లో ప్రశంసించారు. 1923లో ఖద్దరు పుత్తి సంస్థను స్థాపించి, 1929లో అఖిల భారత ఖద్దరు ప్రతిష్ఠాపనకు స్వాధీనపరచే వరకు సమర్థతతో నిర్వహించి ఘంటసాల ఖద్దరు మన్నికకు, విరుద్ధతకు పేరుప్రతిష్ఠలు అలవరచుకున్నది.

మద్యపాన నిషేధమును దీక్షతో అమలు పరచి చుట్టపక్కల అనేక గ్రామాలలో పికెటింగులు వగైరా జరిపి, అనేకమంది స్త్రీ, పురుషులు జైళ్ళ యాత్రలను చేశారు.

1920లో ఏర్పడిన పంచాయతీ బోర్డుకు వదహారు సంవత్సరములు పోటీ లేకుండా చేసి ఐకమత్యంతో సమిష్టిగా సేవాతత్పరతతో గ్రామాభివృద్ధికి పాటుబడడంజరిగింది.

మహాత్ముని ఆదేశాన్ని అనుసరించి గ్రామంలో క్రిమినల్, సివిల్ కేసులను కోర్టులకు వెళ్ళకుండా పంచాయతీ ద్వారా పరిష్కరించుకుంటూ వది సంవత్సరాలు అవిరళ ప్రాయంగా వ్యవహరించాము. అనేక సార్లు పోలీసు ఉద్యోగుల ఆర్భాటములకు, మందలింపులకు గురిఅయినా, మా దీక్ష మొక్క వోవలేదు.

హరిజనోద్యమంలో కూడా ముందంజ వేశాము. 1933లో మహాత్ముడు కృష్ణాజిల్లా సందర్శంలో చల్లపల్లిలో జరిగిన బహిరంగ సభలో హరిజనోద్యమ సందర్భమున హరిజనులకు దేవాలయ ప్రవేశం కలుగజేసిన ఘంటసాలను అనుకరించవలసిందిగా హెచ్చరించి మమ్ములను ఆశీర్వదించారు.

1920 నుంచి స్వరాజ్య సంసిద్ధి వరకు జరిగిన అన్ని ఉద్యమాలలోను పాల్గొని స్వరాజ్య సంపాదనకు తోడ్పడి, క్రమించి, ఆంధ్రదేశమున ప్రథమ, ద్వితీయ శ్రేణిలో నిలిచిన దిడ్డలనుకన్న గౌరవం మా గ్రామం పొందినది. మా యువజన బృందమునకు తోడ్పడి గ్రామ ప్రతిష్ఠ పెరగడానికి మాకు చేయూత నిచ్చిన పెద్దలు కీర్తిశేషులు గొగ్రెపాటి వెంకయ్య ద్వయం, వేమూరి వెంకయ్య, రర్మయ్య, కొండవల్లి సుబ్బయ్య, దోనేపూడి వెంకట్రాయలు, గొగ్రెపాటి గోపాలకృష్ణయ్యగారలు స్మరణీయులు.

ప్రస్తుతం ప్రపంచ ప్రభాతిగాంచిన కూచిపూడి నాట్యాభ్యాసం కోసం ఒక కళాక్షేత్రం కూడా కూచిపూడిలో నెలకొల్పబడింది. దానికి అధ్యక్షుడుగావున్న గౌరవం నాకు కలదు.

ప్రజోపయోగమైన గ్రామ సమష్టి కార్యక్రమముల నిర్వహణద్వారా గ్రామానికి అన్ని సౌకర్యములు వానగూర్చే కార్యక్రమములకు ప్రత్యేక శ్రద్ధ 1920 నుంచి తీసుకొంటున్నాము, గ్రామస్థులు విరాళములు యిచ్చి పనులు చేయించుకొనడానికి ఆ రోజులలో ముందుకు రావడం అరుదు. 1920, 23 సంవత్సరంలో విరాళమిచ్చి రెండు చప్టాలు, తరువాత రెండువంతెనలు నిర్మించుకున్నాము. ప్రభుత్వ సహాయంతో నాలుగుమైళ్ళ కంకరరోడ్డు, పల్లపు సాగుకు రెండు పంటకాల్వలు. ఒక హైస్కూలును ఏర్పరచుకున్నాము. ఈ హైస్కూలు విద్యార్థులు సమారు నూరుగురు పట్టభద్రులు నేడు మా వూరులో ఫుండిడం సంతోషం ఒక విశాల పరిషత్ సంఘం, ఒక భూమి తనఖా బ్యాంకు ఆదర్శప్రాయంగా ఎనిచేస్తున్నవి. చేనేత పారిశ్రామిక సహకార సంస్థలు మూడు. రెండు ఖద్దరు ఉత్పత్తి విక్రయ సంస్థలు కలవు టెలిగ్రామ్, టెలిఫోన్ అధికారులు కలవు. లైబ్రరీ ఆధునిక అధ్యయన గ్రంథాలయం. ప్రతి తల్లిదండ్రులు వితనముల క్షేత్రం ఉత్తమ శ్రేణికి చెందినది కలదు. ఇది దర్శగోట కమిలో విది. ఇక్కడనే ప్రభుత్వంవారు వ్యవసాయ పాఠశాలను 1964 లో స్థాపించారు. ఇది రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయమునకు అనుబంధంగా పుండగలదని ఆశిస్తున్నాము. రక్షిత, నీటి సరఫరా ఏర్పడడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాము మా గ్రామ పంచాయతీ ద్వారా.

1917 లో చదువులు మానిన యువకులు గ్రామ సేవ, దేశసేవలకు అంకితమైన స్వరాజ్య సంరంభములను, స్వరాష్ట్ర సంపాదనలోను కష్టనష్టములకు గురిఅయి, జైళ్ళ యాత్రలు చేసినవారు నేడు వృద్ధులుగా పరిగణింపబడుతూ, వోపినంత ప్రజాసేవ చేయడం మా గ్రామానికి గర్వకారణం.

అండమాన్ దీవులు

(3 వ పేజీ తరువాయి)

ఒంటి స్త్రీలవట్ల విశ్వరంగా ప్రవర్తించగా ఓ పీ ప్రజలు అతగాన్ని పట్టుకొని చంపివేశారట.

అండమాన్ ప్రజలనేవారు మధ్య అండమాన్ ఉత్తర అండమాన్‌లలో కానవస్తారు. క్రైస్తవ మిషనరీలు వీరికి నాగరిక పద్ధతులు నేర్పుదామని చూశారుగాని అలవడలేదు. బయట ప్రపంచంతో పరిచయం లేదట్టివి వీరిలో కొంతమందిని భారతదేశం తీసుకువచ్చారు. మన పద్ధతులు వారికి నచ్చకపోగా పెద్ద మనస్తాపాన్ని కల్గించినయట! ఏమైనా వీరు దాదాపు లేనట్టేలెక్క. అంతా కలిపి 20 మందికి మించిలేరు. పూర్వం వీరు అయిదు వేల దాకా వుండేవారు.

నికోబార్ ప్రజలు

నికోబార్ దీవులలో వుండే ఆదివాసులను నికోబారీ, చౌరా, షాంపెన్స్ అని విభజించవచ్చును. వీరు లెమ్మిదివేల దాకా వుంటారు. ఇందులో కోబారీ ప్రజలు అత్యధిక సంఖ్యాకులు.

నికోబారీ ప్రజలు ఆహారం కొబ్బరి, చేపలు, పండు గింజలు మాంసం పందిమాంసం, కోడిమాంసం తింటారు.

నికోబారీ ప్రజలు దప్పువంచి పనిచేయడానికి ఇష్టపడరు. ఎక్కడ ఏ పండు అక్కడ పుష్కలంగా వుంది. అవసరాలన్నీ కొబ్బరిపై ఎప్పుడు కొబ్బరిచెట్లు పండుతూ వుంటాయి. సముద్రంలో తిన్నవి చేపలు దొరుకుతాయి. కాబట్టి అవి తింటూ కాలక్షేపం చేస్తారేగానికష్టించి పొలం పండిద్దామని అనుకోరు. అయితే ఇప్పుడిప్పుడే శరీరకష్టం చేయాల్సిన అవసరం ఏర్పడుతోంది. ఎందువల్లనంటే జనాభా పెరిగిపోతోంది. పెరుగుతున్న జనాభకు ఆహారందొరకాలంటే కాస్త వళ్ళువంచడం తప్పనిసరి అవుతోంది.

నికోబారీ ప్రజల అస్థికోశ్య, పండులు, ఎవరైనా పొరపాటున కోడి పిల్లనుగాని పందిపిల్లనుగాని చంపితే అప్పటికి గ్రామ సమితి తీవ్రమైన జరిమానాలు విధిస్తుంది. కోడి పిల్లకు అరంచి వట్లు, పందిపిల్లను చంపినందుకు 4 సంచుల వదు జరిమానా విధిస్తారు. దిగుమతి చేసుకునే వట్లను ఇక్కడ అపురూపంగా చూస్తారు.

నికోబార్ ద్వీపంలో ప్రతి గ్రామంలోను గ్రామ సమితులు వుంటాయి. గ్రామ వ్యవహారాలు ఈ సమితి చూస్తూవుంటుంది. ఈ సమితులన్నింటిపైన ఒక్కొక్కదీ పాఠకికి ఒక సూపర్ కౌన్సిల్ కూడా వుంటుంది. సూపర్ కౌన్సిల్ నాయకుని హెడ్ కెప్టెన్ అంటారు. అదే స్త్రీ అయితే "రాణి" అంటారు. ఈ విధంగా ఆ ద్వీపంలో కొంత మంది రాణులుకూడా వున్నారు.

నికోబార్ దీవులలో క్రైస్తవ మిషనరీల ప్రాబల్యం హెచ్చుగా కనబడుతుంది. మొదట స్కూలు స్థాపించింది వీరే అయితే బిగోబారీ కిట్ట సముదాయం బహు తక్కువ అవడం వల్ల విద్యావ్యాప్తి పెద్దగా సాగలేదు. అయితే ఇప్పుడు మాత్రం అన్ని స్కూళ్ళలోను హిందీ బోధనా భాషగా వుంటోంది.

చౌరా ప్రజలు

చౌరా ద్వీపంలో వుండేవారిని చౌరా ప్రజలు అంటారు. చౌరా ప్రజలకు మిగతా నికోబార్ ప్రజలకు చాల వ్యత్యాసం కనబడుతుంది. చౌరా ప్రజలు కష్టించి పనిచేసేవారు. చౌరా ద్వీపంలో ప్రకృతి సంపద అంటూ ఏమీ లేనందున వారు కష్టించి పనిచేయడం తప్పనిసరి. చౌరా ప్రజల ప్రధాన పరిశ్రమ చిన్నచిన్న పడవలు తయారుచేయడం. తుండలు తయారు చేయడం. వీరు తయారుచేసే వస్తువులకు నికోబార్ దీపాలన్నింటిలోను మంచి గిరాకీ వుంది. వీరు తయారుచేసే పడవలకు కలప కుందేలకు కావలసిన చెట్టి ప్రక్కనే వున్న చెరువు దీవినుంచి తెచ్చుకోవలసి వుంది.

చౌరా ప్రజలు చచ్చిపోయిన శవాన్ని దహనంచేయరు. భూమిలో పాతిపెట్టరు కూడా. ఆ శవాన్ని చెట్టుకు ప్రేలాడగడతారు. పురుగులు తినేదాకా ఆ విధంగానే వుంచి తరువాత మిగిలిన భాగాన్ని సముద్రంలో కలుపుతారు. చౌరా ప్రజలలో ఎక్కువమందికి మెదాకాన్సర్ కనపడుతోంది.

చౌరాకు కొద్దిగా దిగువన వుండే దీవి చెరిస్సా జనాభా 800. ఇప్పుడు భూమి సారవంతమైనదని కొబ్బరిచెట్లు ఏపుగా పెరుగుతాయి, కలపదొరుకుతుంది. అయితే ఇప్పుడు ప్రజలు రోగాలపోతోతులు. ఇవి అడవులుగా తీసుకువచ్చి చౌరా ప్రజలు ఇప్పుడు సంపదనంతా దోచుకుపోతూ వుంటారు, పైగా వీరి వద్దనుంచి కొంత డబ్బు కూడా వసూలు చేస్తారు. చౌరా ప్రజలంటే చెరిస్సా ప్రజలకు విపరీతమైన భయం, చౌరా ప్రజలవద్ద వీరో మంత్రాలు, చూపులు వున్నవని చెరిస్సా ప్రజల నమ్మిక. ఇప్పుడు ప్రజలలో అధవారు జుట్టు కత్తిరించుకుంటారు. మొగవాళ్ళు జడలు వేసుకుంటారు.

పై చెప్పబడిన దీవులేకాక ఇంకా కట్చాల్, నాన్‌కోవరీ, కచ్చోర్తా టిలాంగ్ చాంగ్ మొదలైన దీవులు ఇప్పుడు వున్నాయి. వీటిలోకూడా కొద్దిగా జనాభావుంది.

(సురేష్ చెప్పు ఆధారంగా)

రాశిచక్రం

గ్రహస్థితి: మేషంలో సూర్య బుధ, శుక్రులు; కన్యలో గురు కేతువులు; వృశ్చికంలో కుజుడు; మీనంలో శుక్రరాహువులు; చంద్రుడు వృషభ, మిథున, కార్కాటక, సింహాలలో

* * *

వేదశనగవప్పు నూనెధరలు 24 25.26 తేదీలలో పెరుగుంది.

మేషం: (1 పా.) అశ్విని, భరణి, కృత్తిక.

సంఘంలో గౌరవ మర్యాదలు లోగడ కన్నా వృద్ధి అవుతవి. ఈ వారం రెండవ పగంలో శుభకార్యాలు నెరవేరుతవి. ఇందుకు అవసరమయిన డబ్బు క్రమపడకుండా, తేలికగా సరఫరా అవుతుంది. వ్యాపారాలలో కూడా ఉంటున్నవారు తగాదాలు పెట్టకొనడంవల్ల, కొంత లాభాన్ని వదలుకొని, తగాదాలు పరిష్కారం చేసుకోవలసి వస్తుంది. ఈవారం స్థిరాస్తి సంపాదించుకొనడానికి అవకాశాలు వస్తవి. ఆరోగ్యం గురించి బాగా జాగ్రత్తగా ఉండవలసిన అవసరం కనబడుతున్నది. 22, 23 తేదీలలో వ్యవహారానుకూలత: ప్రయాణాలు.

వృషభం: (కృత్తిక 2 పా. రోహిణి. మృగశిర 1, 2, 3 పా.)

జూదంవంటి సహసాలమీదికి మనస్సు లాగుతుంది, వీటి మంచిచెడ్డలను గురించి ఆలోచించడానికి ఒప్పుకోదు. వీటివల్ల మీరు పొందే లాభం చాలా స్వల్పం. కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే ప్రయత్నాలు అనుకూలించేటట్టు కనబడుతవి. విద్యా ప్రయత్నాలలో ఫలితం సంతృప్తికరంగా కనబడదు. సంఘంలో పదవీ గౌరవాలు అనుభవించగలగుతారు. ఉద్యోగంలో అసౌఖ్యకరమయిన స్థానం మార్పులు వస్తవి. స్థిరాస్తి, నగలు మొదలయిన వాటికి చిక్కులు రాగల అవకాశాలున్నవి. 22, 23 తేదీలలో కోర్టు వ్యవహారాలలో విజయ సూచనలు; విందులు.

మిథునం: [మృగశిర 3,4 పా, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

డబ్బు విషయాలలో ఈవారం చాలవరకు ప్రోత్సాహవంతంగా వుంటుంది. మీకు ఇతరుల చేతినుంచి రావలసివున్న డబ్బు క్రమ ఏమీలేకుండా మీ చేతిలోకి వస్తుంది. ఇప్పు మొదలయిన స్థిరాస్తిమీద డబ్బు ఖర్చు పెట్టుతారు. పిల్లల విద్య, శుభకార్యాల అలోచనలు ఒక నిర్ణయానికి రాగల సూచనలున్నవి. ఉద్యోగంలో అంతస్తు పెరుగుతుంది. ఈ వారం ప్రయాణాలు ఎక్కువ, దగ్గర బంధువుల ఇబ్బందులలో దార్యత పైన వేసుకొని సహాయం చేయవలసి వస్తుంది. విద్యా వ్యాసంగాలలో అసంతృప్తికరంగా వుంటుంది. 24, 25 తేదీలలో కుటుంబంలో సంతోష సంఘటనలు, ధనాదాయం.

కర్కాటకం: (పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

ఈ వారం భూమాలు, విలాస వస్తువులు కొంటారు, వీటి మీద పెద్ద మొత్తాలుగా డబ్బు ఖర్చు పెడతారు, సంఘంలో మాట పలుకుబడి పెరుగుతుంది, బుద్ధిబలంతో వ్యవహారాలలో విజయం సాధించుకొన గలుగుతారు, ఆస్తుల వ్యవహారాలలో సహాయం చేస్తారు. వ్యాపారాలు పైకి బాగా హడావిడిగా సాగుతవి, అయితే, అందుగు తగిన ధన లాభం కనబడదు. మీతో చేరే మనుష్యులు విరుత్సాహవంతులుగా ఉంటారు. ఉద్యోగంలో ఆడంబరం, అధికారం ఎక్కువ. 20, 21 తేదీలలో శుభవార్తలు. విలాస వినోదాలు.

సింహం: (మఘ.పుబ్బ. ఉత్తర 1 పా.)

నగలు, దుస్తులు, మొదలయిలవాటిమీది ఈవారం ధారాళంగా డబ్బు ఖర్చుపెట్టుతారు. బంధువుల శుభకార్యాలలో బాధ్యత పైన వేసుకొని వ్యవహరిస్తారు, గాని, ఇందువల్ల మీకు నిందలు, కష్టాలు ప్రతిఫలంగా పొందుతారు. ఉద్యోగంలో ఉన్నతమయిన హోదా గౌరవాలు వస్తవి. ధనాదాయం ఎక్కువగా పెరుగదు. వ్యాపారాలు చాలా విరుత్సాహవంతంగా కనబడుతవి. వారం చివరి రోజులలో చిక్కులమారి ప్రయాణాలు చేస్తారు: మోసగాండ్ర ఉపద్రవాలు ఎదురౌతవి. 25, 26 తేదీలలో ధన నష్టం, కోర్టు వ్యవహారాలు.

కన్య: [ఉత్తర, హస్త 2, 3, 4 పా చిత్త 1, 2 పా.]

వ్యవహార విషయాలలో ఈ వారం అనేకరకాల చిక్కులు తలయెత్తుతవి. ధనం పోతుంది. విందులు వస్తవి. విరోధాలు ఇంకా తీవ్రమవుతవి. మీ ఆస్తులల

"అర్ధరాత్రి"లో జగ్గయ్య, భారతి

చిత్రసమీక్ష "అర్ధరాత్రి"

వూరిన కొద్ది పులిహోర బాగుంటుందని "అర్ధరాత్రి"ని చూచిన తరువాత ఒక జర్నలిస్టు మిత్రుడు చేసిన వ్యాఖ్య అక్షరాల నిజం. బాలాకాలం ఎదురుచూచిన తరువాత, కొన్ని అడ్డంకుల తరువాతవచ్చిన "అర్ధరాత్రి" "ఓల్డ్ ఈజ్ గోల్డ్" అనిపించింది.

ప్రతిరోజు అర్ధరాత్రి 12 గంటలకు ఆ పాత ఇంటిలో నుంచి ఒక దెయ్యపు విషాద గీతం వినిపించగానే కథానాయకుడు శ్రీధర్ ఎక్కడవున్నాసరే గబగబా ఆ ఇంటిలోకి పరుగెత్తుతాడు. వెంటనే ఆ ఇంటికివున్న అడ్డంలో నుంచి స్త్రీ, పురుషు లిద్దరు రక్కుకుంటున్నట్టు అస్పష్టంగా కనిపిస్తుంది.

కొంతసేపు అయిన తరువాత రొప్పుకుంటూ ఆ ఇంటిలో నుంచి శ్రీధర్ వస్తాడు. ఆ ఇంటి పరిసరాలలో ఒక భయంకరమైన వ్యక్తి కత్తి పుచ్చుకుని నిలబడి వుంటాడు. ఆ దాపునే గద్దాలు, మీసాలు గుబురుగా పెరిగిన ఒక వృద్ధుడు విశ్వరూప చూపులతో తచ్చాడుతూ వుంటాడు. ఆ వెనువెంటనే ఇద్దరు స్త్రీ పురుషులు ఆదరాబాదరా ఆ ఇంటిలోకి వెళతారు.

కథానాయకుడు శ్రీధర్ ఇంటికెదురుగా వున్న ఆ పాతఇంట్లో ఇది ప్రతిరోజు రాత్రి పన్నెండు గంటలకు జరిగే తంతు. అగమ్య గోచరంగా వున్న ఈ సంఘటన వెనుక అతి గంభీరమైన గాథే వుంది. ఏమిటది?

ఒహు అడుదుగా గాని లభించని సస్పెన్స్‌తో హైదరాబాద్ మూవీస్ వారి ఈ చిత్రాన్ని దర్శకుడు శ్రీ ఏ. పాండురంగారావు చక్కగా చిత్రించారు. ముఖ్యంగా ప్రేమ ఘట్టాల చిత్రీకరణ చాలా నున్నితంగా, ఇప్పుడు తరచుగా కనిపించే అసభ్యతకు తావు లేకుండా ప్రశంసనీయంగా జరిగింది. అసభ్యత అవగింజంతయినా లేకుండా ఘాటు ప్రేమను ఎంత చక్కగా చిత్రించవచ్చునో కొత్త దర్శకుడైన శ్రీ పాండురంగారావు చక్కగా చూపించాడు. అర్జున, బోంబరపు శ్రీహరిరావులు కూర్చిన ఈ కథలో కొత్తదనం, పట్టువున్నాయి.

ఈ చిత్రంలో కొట్టవచ్చినట్లు ప్రేక్షకులను ఆకర్షించేది నేపథ్య సంగీతం, కథా గమనంలో తీవ్రమైన సస్పెన్స్‌కు తగినట్టుగా ఆకర్షణీయంగా నడిపింది. ఇంటర్‌వల్ తరువాత ఒకటి, రెండు రీళ్ళవరకు కూడా కథా నాయకుడు, కథా నాయిక ఒకచోటే వుంటున్నా ఒకరితో ఒకరు మాటాడుకోనకుండా కళ్ళ చూపులతోనే కాపురం (మరేదీ లేదు!) సాగించడం విశేషం.

నటరీతిగా జగయ్య తన పాత్రను చక్కగా పోషించాడు. ముఖ్యంగా ప్రేమ ఘట్టాలలో జగ్గయ్య నటన సున్నితంగా, ఆకర్షణీయంగా వుంది. ఇక భారతి తొలి చిత్రంలోనే ఇంత బాగా నటించిందా! అనిపించింది, రాని కొండలరావు విలన్ పాత్రకు జీవం పోశాడు. అరితేరిన "అప్పారావు"గా తన పాత్రను రమణారెడ్డి బాగా పోషించాడు. వాంప్ పాత్రధారణలో భవిష్యత్తుకు బాటలు వేసుకున్నది కొత్తనటి రాధిక.

కొన్ని చిన్నచిన్న లోపాలున్నా అన్ని రకాల ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించే ఈ చిత్రాన్ని ఆంధ్రలో ప్రీమియరీవాడు విడుదలచేశాడు. నిర్మాత శ్రీ పి. గంగాధరరావు.

—తుర్లపాటి

తెలుగు చిత్రాలు

నాగేశ్వర ప్రొడక్షన్స్ వారి తొలి చిత్రం

గుడివాడ శ్రీ గౌరీశంకర్ టాకీస్ యజమాని శ్రీ ఎం. నాగేశ్వరరావు (ఎం. ఏ. బి. ఎల్.) నాగేశ్వర ప్రొడక్షన్స్ పేరిట ఒక నూతన సంస్థను స్థాపించి ఒక సాంఘిక చిత్రం నిర్మాణానికి సంకల్పించుకొన్నాడు. ప్రముఖ తారాగణం పాల్గొనగల ఈ చిత్రానికి పేనరు వర్కు పూర్తి అయింది. ఆగస్టులో సెట్స్‌కు పోవచ్చునని నిర్మాత సూచించాడు.

యమలోకపు గూఢచారి

కృష్ణకుమారి, చలం, సూర్యకాంతం, రేలంగి, నాగభూషణం, భానుదేవి, అల్లు రామలింగయ్య మున్నగువారితో శ్రీ ఉదయ భాస్కర ఎక్సర్స్‌వారు నిర్మించిన "యమలోకపు గూఢచారి" చిత్రం మే మూడవ వారంలో సౌత్ ఆంధ్రలో శ్రీ నటరాజ్ ఎక్సర్స్‌వారి ద్వారాను, నార్త్ ఆంధ్రలో శ్రీ అప్సరా ఎక్సర్స్ రాజమండ్రి వారి ద్వారాను విడుదల కానుంది.

ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం శ్రీ పి. శ్రీనివాస్, కథ మాటలు: రాజశ్రీ, పాటలు: దాశరథి, నారాయణరెడ్డి, ఆరుద్ర, రత్నగిరి, రాజశ్రీ, సంగీతం: పి. శివారెడ్డి సమకూర్చారు.

"ముహూర్తబలం"లో హరనాథ్, జమున

చిత్రకథ: "ఆత్మీయులు"

జగన్నాథం ఎదురుగా పురోహితుడు కూర్చువి వుంటాడు. పురోహితుడు పంచాంగం చూచి... "అనూరాధా నక్షత్రయుక్త ధనుర్లగ్నం—అంటే వచ్చే ఆదివారం రాత్రి తొమ్మిది గంటలకు దివ్యమైన లగ్నం వుంది బాబూ!" అని చెబుతాడు.

"ఆదివారమా? వట్టమని వారం రోజులైనా వ్యవధి లేదే... ఆ తరువాత దగ్గర్లో మరో ముహూర్తమేదైనా చూడండి..." అని అడుగుతాడు జగన్నాథం.

చంద్రం మేడమెట్లమీదినుంచి వస్తాడు.

"మరో మూడు మాసాలవరకు మంచి ముహూర్తాలు లేవు బాబూ."

"అయితే ఆ ముహూర్తమే ఖాయం చేద్దాం" అంటాడు జగన్నాథం.

చంద్రం విన్నాడు... "చిత్రం... మరి సెలవు" అని సెలవు తీసుకుంటాడు పురోహితుడు.

"మంచిది" అంటూ జగన్నాథం లేచాడు. బయటికి వెళ్ళబోయాడు.

చంద్రం అడుగుతాడు "ఎవరి పెళ్ళికి నాన్నా ఈ ముహూర్తం" అని.

"ఇంకెవరున్నారు ఈ యింట్లో పెళ్ళికి ..నీకే—" అంటూ ఆగి చెప్తాడు జగన్నాథం.

"నాకు పెళ్ళా?"

"ఏం? అక్కర్లేదా?"

"నా పెళ్ళికి ఇప్పుడు తొందరేమొచ్చింది నాన్నా..."

"నీకు తొందర లేకపోయినా నాకుందిరా"—

"అయితే నా పెళ్ళికి నా అభిప్రాయం అక్కర్లేదా" అని ప్రశ్నిస్తాడు చంద్రం.

"కావాలి, నా నిర్ణయంలో ఏదైనా పొరపాటు వుంటే తప్పకుండా కావాలి. నీకు పెళ్ళి జరిగేది సీతతో..."

"సీతతోనా."

"అవును...సీత నీకు భార్య అయితే నీ బ్రతుకే బాగుపడుతుంది."

"ఇప్పుడు నేనుపాడవుతున్నానంటారా?"

"ఆత్మసంతృప్తి కాదురా...మనిషికి కావలసింది...ఆత్మవిమర్శన...రా యిలా" అంటూ ప్రక్కగదిలోకి తీసుకొని వెళ్ళి డ్రాయరు తీసి ఒక ఫోటో చూపించి... "నువ్వుపాడవుతున్నావో-బాగుపడుతున్నావో ఈ ఫోటో చూచి చెప్పరా..."

ఫోటోలో సరోజ చంద్రం మీద వాలి వుంది. చంద్రం గతుక్కుమన్నాడు.

"ఇది బాగుపడేవాడి లక్షణమేనంటావా? నీ పెళ్ళికి తొందరపడ్డంలో నా తప్పు వుందంటావా? ఎవరీ అమ్మాయి...మాట్లాడవేం?" అని గద్దిస్తాడు జగన్నాథం.

"ఈ అమ్మాయి నా క్లాసుమేటు నాన్నా" అని సమాధానమిస్తాడు చంద్రం.

"క్లాసుమేటయితే ఆ కౌగిలింత లేమిటని అడుగుతున్నా?"

"అదే... ట్రెండ్స్‌లో ఒకసారి సిక్కి క్కి వెళ్ళా... నన్ను అల్లరి పెట్టాలని ఈ అమ్మాయిని నామీద తోసి వెంటనే ఫోటో తీశారు."

"నీకు అంత మంచి ట్రెండ్సు వున్నా రన్నమాట...ఒరే! నీ కల్లబొరి గబుర్లతో నన్ను మభ్యపెట్టలేవు. నీకు వెంటనే పెళ్ళి చేయకపోతే భ్రష్టుడివైపోతావు"

"అది కాదు నాన్నా..."

"నోర్మయ్...సీతతో నీ పెళ్ళి జరిగి తీరుతుంది— అదీ ఈ ముహూర్తానికే" అంటూ చెప్పాడు జగన్నాథం. చంద్రం అయోమయంగా చూశాడు.

తండ్రీ కొడుకుకీమధ్య జరిగిన పై సన్నివేశం శ్రీ సారథి స్టూడియోస్ వారి "ఆత్మీయులు"లోనిది. జగన్నాథంగా గుమ్మడి చంద్రంగా చంద్రమోహన్ నటించారు.

వీరుగాక ఇంకా ఈ చిత్రంలో వస్త్రశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, నాగభూషణం, పద్మనాభం, భానుప్రకాష్, వాణిశ్రీ, విజయనిర్మల, చంద్రకళ, సూర్యకాంతం, రాధాకుమారి, గెస్టు ఆర్టిస్టులుగా ప్రభాకర రెడ్డి, భూతిపాళ, కె. వి. చలం మొదలగు వారు నటించారు.

కథ: యద్దనపూడి సులోచనారాణి, మాటలు: పినిశెట్టి, పాటలు: కొసరాజు, దాశరథి, సి. నారాయణరెడ్డి, శ్రీశ్రీ, ఆరుద్ర ఫొటోగ్రఫీ: సెల్వరాజ్. సంగీతం: రాజేశ్వరరావు. కళా దర్శకుడు: జి. వి. సుబ్బారావు, కూర్పు: ఎం. ఎస్. మణి, దర్శకత్వం: వి. మధుసూదనరావు, నిర్మాత: దుక్కిపాటి మధుసూదనరావు, నవయుగ విడుదల.

"కనకదుర్గ మహిమ"లో అనూరాధ, రామ్మోహన్

చిత్రసమీక్ష: మహాబలుడు

ప్రతాపసింహుడు అంగదేశపు యువరాజు. ఏ దేశపు అంగనా నచ్చదు—వివాహం చేసుకొనడానికి. అన్ని దేశాల రాజకుమారుల చిత్రాలు చూడగా, వారిలో దర్శపురి యువరాణి ఇంద్రప్రభ చిత్రం నచ్చింది.

అమె దైవాంశ సంభూతురాలు. అమె వెనుక చాలా చరిత్ర వుంది. అమె వద్ద ఇంద్రమణి అనే ఒక మణి వుంది. అలాగే చంద్రమణి, సూర్యమణి అనే మరి రెండు మణులుకూడా వున్నాయి. ఈ మూడుమణులను కలిపితే ఒక మహాశక్తి—ప్రపంచాన్ని భస్మీపటలం చేసేశక్తి—ఆవిర్భవిస్తుంది. ఈ మూడు మణులను కాజేయాలని ఒక మాంత్రికుడు ప్రయత్నిస్తూ వుంటాడు.

ఇంద్రప్రభకోసం వచ్చిన ప్రతాపుడు మాంత్రికుని తంత్రంవల్ల ఇంద్రప్రభ తన్నాత్మాన్ని అపహరించి, రాజాగ్రహానికి గురై మృత్యుగహ్వరంలోకి త్రోయబడతాడు. అక్కడ పిసాసాపీడితుడై పొరపాటున ఒక విచిత్రమైన పాపీయాత్మి త్రాగుతాడు. దీని ఫలితంగా అతడు మహాబలుడౌతాడు. ఒక ప్రక్క మాంత్రికుడు అపహరించిన ఇంద్రమణిని అన్వేషిస్తూ. మిగిలిన రెండు మణులను పెకుకుతూ మాంత్రికుని అడ్డంకులను ఎదుర్కొంటూ అతడి ఏలా జయించాడన్నది పతాక సన్నివేశంలో "త్రిల్లింగ్"గా చిత్రించాడు దర్శకుడు శ్రీ రవికాంత్ నగాయిచ్.

ఈ చిత్రంలో ప్రత్యేకాకర్షణ శ్రీ రవికాంత్ నగాయిచ్ ఫోటోగ్రఫీ. ట్రిక్ ఫోటోగ్రఫీ చాలా బాగుంది. సెట్టింగులు అట్టహాసంగా వున్నాయి.

ఈ చిత్రంలో వాణిశ్రీ త్రిపాత్రాభినయం మరొక ఆకర్షణ, ప్రతాపుడుగా కృష్ణ ఆ పాత్రను సంతృప్తికరంగా నిర్వహించారు. కొంచెంసేపు కనిపించినా, రాజబాబు హాస్యం బాగుంది, మాంత్రికుని శిష్యుడు దుడ్డుబిగా రాని కొండలరావు విలన్ పాత్రను, జ్యాగరాజు మాంత్రికుని పాత్రను చక్కగా పోషించారు.

అప్పలాచార్య మాటలు జానపద చిత్రానికి తగిన వాతావరణాన్ని పోషించగా, కోదండపాణి బాణీలుకూర్చిన కొన్నిపాటలు బాగున్నాయి. జానపదచిత్ర ప్రేమికులను ఆకర్షించే ఈ చిత్ర నిర్మాత శ్రీ పి. మల్లిఖార్జునరావు కాగా, డిస్ట్రిబ్యూటర్స్ శ్రీ ఫిలిమ్స్‌వారు.

"కదలడు—వదలడు"లో ముక్కామల

"గోవా సి. ఐ. డి. 999"లో ఒక సన్నివేశం

విజయవాడలో సినిమాలు

విజయా	మంచిమనసుకు మంచిరోజులు
వినోదా	భలే మాష్టారు
లక్ష్మి	బొమ్మలుచెప్పిన కథ
జైహింద్	అర్ధరాత్రి
దుర్గాకళామందిరం	సైలెన్స్‌డ్ టు కిల్
అలంకార్	మూగనోము
రామా	కథానాయకుడు
ఈశ్వర్	మహాబలుడు
శేష్‌మహల్	షర్లాక్
మారుతి	కథాష్ సత్యం
రాజకుమారి	ఇందిపోటు దొంగలు
సరస్వతి	గోవా సిఐడి 999
శ్రీనివాస్	నీల్ కమల్
లీలామహల్	HELICOPTER SPIES
నవరంగ్	DEATH IS QUICK
దుర్గామహల్	భలే అబ్బాయిలు

భీమవరంలో ఫిలింఫాన్స్ మహాసభలు

ప్రదేశ్ కార్యవర్గం నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ 8వ మహాసభలను భీమవరంలో జరపాలని మొన్న విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. సమావేశానికి అధ్యక్షులు డాక్టర్ ఆర్. వి. సుబ్బారావు అధ్యక్షతవహించారు.

శ్రీయుతులు తుర్లపాటి కుటుంబరావు, జి. కృష్ణమోహన్, ఏ. వి. వి. ప్రసాదరావు, వి. మధుసూదనరావు, ఆర్. ఆనందరావు, వి. వీరాంజనేయులు, ఎం. రామకృష్ణ, మెహిద్దీన్ బాషా, టి. కృష్ణకుమారి, జి. లక్ష్మి, అశ్వరాజ్‌కుమార్ ప్రభృతులు హాజరైనారు. ప్రత్యేకాహ్వానంపై శ్రీయుయులు తులాబందుల నాగేశ్వరరావు (ఎమ్. ఎల్. ఏ.) వి చంద్రశేఖరరావు (భీమవరం మునిసిపల్ చెయిర్మన్), గూడూరు రంగారావు (భీమవరం), అప్పలరాజు (భీమవరం) హాజరైనారు.

మహాసభ తేదీలను నిర్ణయించే అధికారాన్ని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకిచ్చారు.

కొన్ని అభిమాన సంఘాలవారు ఆయా ప్రఖ్యాత నటుల పోస్టర్లు, కటౌట్లపట్ల అవలంబిస్తున్న అసభ్యమైన పైశాచికపట్ల అందోళన ప్రకటిస్తూ ఈ చర్యలలో ఎలాంటి సంబంధంలేని అగ్రశ్రేణి నటులిద్దరు ఇలాటి చర్యలలో పాల్గొనవలదని ఆయా అభిమాన సంఘాలకు సమష్టిగా విజ్ఞప్తి చేయాలని ఉభయ నటులకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

నెల్లూరులో "బంగారు పంజరం" వ్యాసాల పోటీ

"బంగారు పంజరం" చిత్రంపై నెల్లూరు ఫిలింఫాన్స్ అసోసియేషన్‌వారు వ్యాసాలపోటీ నిర్వహిస్తున్నారు. దీనిపై వక్తృత్వ పోటీలు కూడా వున్నాయి. ఈ రెండు అంశాలలోను రెండేసి బహుమతులు వున్నాయి. వివరాలకు "శ్రీ వి. రాజయ్య, కార్యదర్శి, ఫిలింఫాన్స్ అసోసియేషన్, రంగమహల్ వీధి, నెల్లూరు" అని వ్రాయాలి.

ఏక్ కలీ ముస్కాయీ

పంచదీప్ చిత్రవారు అశోక్‌కుమార్, జాయ్‌ముఖర్జీ, విరూప్‌రాయ్, ఓం ప్రకాష్, కొత్త నటి మీరాలతో నిర్మించిన ఈస్మన్ కలర్ హిందీ చిత్రం "ఏక్ కలీ ముస్కాయీ" త్వరలోనే ఆంధ్రలో శ్రీ వెంకటరమణా పిక్చర్స్‌వారి ద్వారా విడుదల కానుంది. వసంత్ జోగ్లేకర్ దైరెక్టుచేసిన ఈ చిత్రానికి పాటలు రాజేంద్రకిషన్, సంగీతం మదన్ మోహన్ సమకూర్చారు.

ఆయా సావన్ ఝూంకె

పిక్చర్ యుగ్ ప్యాన్సరికింద జె. ఓం ప్రకాష్, అళావుద్దీన్, ధర్మేంద్ర, రవీంద్ర కపూర్, నజీర్ హుసేన్, రాజేంద్రనాథ్, విరూపరాయ్ మున్నగువారితో రఘునాథ్ జలాను దర్శకత్వంలో నిర్మించిన ఈస్మన్ కలర్ హిందీ చిత్రం 'ఆయాసావన్ ఝూంకె' మేనెల మొదటివారంలో ఆంధ్రలో గిరీష్ ఎంటర్ ప్రయిజెస్ వారిద్వారా విడుదల కానుంది. ఈ చిత్రానికి లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత దర్శకులు.



గుంటూరులో చేబ్రోలు యువజన సమాఖ్యవారు ప్రముఖ నటుడు డాక్టర్ తరణిని "తిలోత్తమ" నాటక ప్రదర్శన సందర్భంలో సన్మానించారు. బహుమతి ప్రదాత శ్రీ మందపాటి రామలింగేశ్వరరావును కూడా చిత్రంలో చూడవచ్చు

"నా తొలి దర్శకత్వం"

"గ్రైల్", "జూయల్ తీఫ్"వంటి చక్కని చిత్రాలను నిర్మించిన నవకేతన్ అధినేత దేవానంద్ తన కొత్త చిత్రానికి తానే కథ వ్రాసుకున్నాడు. తానే స్వయంగా తొలిసారిగా డైరెక్టు చేస్తున్నాడు. చిత్రంలో 60 శాతం ఔట్‌డోర్ షూటింగ్‌లో చిత్రీకరించబడింది. కొన్ని సన్నివేశాలు విదేశాలలో చిత్రీకరించబడ్డాయి.

"ఈ చిత్రం నిర్మాణంలో నేను జూనియర్ ఆర్టిస్టులను ఉపయోగించనేలేదు. కొన్ని ప్రాంతాలలో కొన్ని సన్నివేశాలు "షూటింగ్"కు అక్కడి ప్రజలనే ఉపయోగించుకున్నాను. కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ సహకారంతో పంజాబు సరిహద్దులో కొన్ని సన్నివేశాలు చిత్రీకరించాను. భారత సైనిక దళాలు, ఆ ప్రాంతం ప్రజలు నాకు ఎన్నో విధాల సహకరించారు" అన్నాడు దేవానంద్ నవ్వుతూ.

ఒక గ్రామంలో కొన్ని సన్నివేశాలు షూట్ చెయ్యడం అవసరమైంది. దీనికి స్టూడియోలో ఒక సెట్ వెయ్యలేదు. యథాతథంగా ఒక గ్రామంలోనే ఆ గ్రామీణ ప్రజలు అదు వేల మందికోసం ఆ సీన్లు పూర్తి చేశాం. ఒక పెద్ద హోటల్లో షూటింగ్ అవసరమైనపుడు ఒక హోటల్‌నే ఉపయోగించుకొన్నాను. నా కథను నేనే దర్శకుడుగా తెరమీదకుతీసుకవస్తున్న పంతొమ్మిదవ యిట్టిదవి వర్ణించలేను గదా" అన్నాడు దేవ్.

15 మాసాలలో నిర్మాణం పూర్తిచేశాం. 85 లక్షల రూపాయల ఖర్చుపై చిత్రం నిర్మించినపుడు 14 నెలలలో పూర్తి చెయ్యడం విశేషమనే చెప్పాలి. ఇందులో పాటలన్నీ రసదుందుభులు. ఒకపాట తీసివేస్తే చిత్రం అందమే చెడిపోతుంది. కొన్ని సంధర్భాలలో రెండు పనరాలు కూడా ఉపయోగించాను. ఒక్కనెలలో మొదటి "రఫ్" కట్ చిత్రం పూర్తి అవుతుంది. స్టాక్‌షాట్స్ ఉపయోగించలేదు. వాస్తవికత కనపరచడానికి యథాతథంగానే షాట్స్ తీసుకొన్నాము" అని కూడా దేవానంద్ వివరించాడు.

వహీదా. వహీదా(సర్లీన్ మేనకోడలు), తాను ప్రధాన పాత్రలు నిర్వహించిన ఈ చిత్రానికి సచిన్ దేవ్ బర్మన్ సంగీత దర్శకుడు.

శ్రీ వెంకట రమణా పిక్చర్స్ వారి ద్వారా ఆంధ్రలో విడుదలకానున్న గొప్ప ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం "ప్రేమ పూజారి."

తిరుపతిలో ఉన్నప్పుడు.....

బాలాజీ భవన్

భోజన, విశ్రాంతి గృహంలో దిగండి. ఫోన్: 304

- ఎయిర్-కండిషన్డ్ గదులు గల ఒకే ఒక హోటలు.
- విలాసమైన గదులు కూడా కలవు.
- 3/4 పరుపులతో గదులు. • చాలా సౌఖ్యదాయకమైనవి.
- కారును నిలుపుటకు సౌకర్యం కలదు

గాంధి రోడ్, తిరుపతిలో ప్రాంచి కలదు.



పూర్తిగా కప్పబడిన మోటర్

ఎంత అశ్రద్ధగా వున్నా, మీ ఎమ్‌కో ఫ్యాన్‌ను తప్పకుండా పని చేయించును

■ దుమ్ము, మురికి-మరియు తేమను చొరనివ్వవు ■ ఆయిల్‌ను వుంచుకునే ప్రత్యేకమైన బేరింగ్‌ల వలన తప్పకుండా. నిశ్శబ్దముగా చక్కగా పని చేయును ■ రాత్రి, పగలు పని చేసినా ఎక్కువ వేడి ఎక్కదు

ఎమ్‌కో ఫ్యాన్ ఈ మోడల్‌లలో లభిస్తుంది: టేబుల్ (చిత్రము చూపబడినది) డెస్క్, పెడస్టల్, క్యాబిన్, వాల్, ఎయిర్ సర్క్యులేటర్స్ మరియు ఎక్స్‌హాస్ట్.

వివరముల కోసం వీరిని కలుసుకోండి: మర్రే & కంపెనీ

వీరికి ఏకైక అమ్మకపు ఏజంట్లు:

ఎమ్‌కో ఎలెక్ట్రా ప్రైవేట్ లిమిటెడ్

89, మెడోస్ స్ట్రీట్, పోర్ట్, బొంబాయి-1

టెలిఫోన్‌లు: 257517 & 290523 . టెలిగ్రామ్‌లు: ఎమ్‌కోఫ్యాన్

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటరు: మహమ్మద్ ఇబ్రహీం అండ్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్, 5-8-522 అబిడ్ రోడ్, హైదరాబాద్-1. టెలిఫోన్: 35445.

ఉదయమందలి తాజాదనము గంటల కొలది వుండేలా చేసుకోండి...



తానికి కావలసినది పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్! ఉదయం స్నానానంతరం పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్‌ను వొళ్లంతా అద్దుకొంటే తాజాదనము, హాయిని గంటల కొలది వుంచుతుంది. పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ యొక్క సేలికైన పరిమళము వొంట మీద రోజంతా విరిసి వుంటుంది. చెమటను త్వరగా పీల్చే గుణము గల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ పంచే ఎండలో ఉక్కబోసే వాతావరణములో మిమ్మల్ని సేద దేర్చి, తాజాగా, హాయిగా, పరిమళంతో వుంచుతుంది. సంవత్సరమంతా అన్ని వాతావరణముల లోను మీరు వాడ తగినది పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్!

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

ఎంతో మెత్తటి మేలు రకం టాల్క్!

తిప్‌ట్రా: పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

P. 6987

చెకోస్లొవాకియాలో 900 మంది అరెస్టు

పార్టీ నాయకత్వం నుంచి డూబ్‌చెక్‌ను తొలగించిన తర్వాత అధికారుల చర్య

కీలక ప్రాంతంలో కట్టుదిట్టంగా పోలీసు గస్తీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19—

చెక్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా డ్యూబ్ చెక్ స్థానంలో హుజాక్‌ను ఎన్నుకొన్నప్పటినుంచి చెకోస్లొవాకియాలో పోలీసులు తొమ్మిది వందల మందిని అరెస్టు చేసినట్టు ఆస్ట్రేలియా రేడియో నిన్న ఒక ప్రసారంలో పేర్కొన్నది.

చెకోస్లొవాకియా కీలక ప్రాంతాలలో దాన్ని అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ ఖండించాడు.

అయిన నిన్న ఒక వర్తికా గోష్ఠిలో మాటాడుతూ పైవిధంగా చెప్పారు. అయితే కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి పదవి నుంచి డ్యూబ్‌చెక్ తొలగింపును గురించి ప్రత్యేకంగా వ్యాఖ్యానించలేదు.

చెకోస్లొవాకియా కీలక ప్రాంతాలలో సైనికులు, పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. అయితే మొత్తంమీద దేశంలో పరిస్థితి ప్రశాంతంగానే వున్నది.

విద్యార్థులు రాజకీయ పరిస్థితిని చర్చిస్తున్న యూ వర్సిటీ భవనం చెకోస్లొవాకియా సైనిక బందోబస్తు చేశారు.

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర నాయకత్వంలో మార్పులనుగురించి స్వాబోడా ఒక ప్రకటన చేసినప్పటినుంచి పరిస్థితి మొత్తంమీద ప్రశాంతంగా వున్నది.

డ్యూబ్-చెక్‌కు ఫెడరల్ అసెంబ్లీ అధ్యక్ష పదవి

కమ్యూనిస్టు రాష్ట్ర కార్యదర్శి పదవి నుంచితొలగించబడిన డ్యూబ్‌చెక్‌కు చెకోస్లొవాకియా ఫెడరల్ అసెంబ్లీ అధ్యక్ష పదవిని స్వీకరించవలసిందిగా కేంద్ర సంఘం కోరింది.

"డ్యూబ్‌చెక్ తొలగింపు అనివార్యం"

పార్టీ కార్యదర్శి పదవి నుంచి అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్‌ను తొలగించవలసి కేంద్ర సంఘం అనివార్య పరిస్థితులలో నిర్ణయం గైకొన్నదని కేంద్ర కమిటీ అంతర్జాతీయ విభాగం అధినేత కదెర్కా చెప్పాడు. డ్యూబ్‌చెక్‌ను తొలగించడంవల్ల "ఒక పెద్ద ప్రతిష్టను" మనం కోల్పోవలిగామని ఆయన చెప్పినట్టు యుగోస్లావియా వార్తా సంస్థ తెలియజేసింది.

వార్తా పత్రికల కార్యాలయాలన్నింటిలోను సెన్సార్ ప్రవేశపెట్టినట్టు ప్రాగ్‌నుంచి వార్తలు అందినవి.

ప్రెసిడెంట్ నిక్సన్ ఖండన

వాషింగ్టన్, ఏప్రిల్ 19 — చెకోస్లొవాకియాపై రష్యన్‌ల వత్తిడి కొనసాగ

"అసలు విషయాలు అణచివేశారు"

రవీంద్ర సరోవర్ సంఘటనపై ప్రత్యక్షసాక్షి కథనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— అరవ తేదీన కలకత్తాలో రవీంద్ర సరోవర్ నేడియంలో జరిగిన సంఘటనలను కళ్ళారా చూచిన ప్రత్యక్ష సాక్షి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అసలు విషయాన్ని అణచివేస్తున్నదని ఆరోపించాడు.

ఆ ప్రత్యక్ష సాక్షి "వ్యక్తిగత క్షేమం" కోసం అజ్ఞాతంగానే వుండివలచినట్టు చెబుతూ ఆ నాటి రాత్రి హింసాకాండ పూర్తిగా ముందు ఏర్పాటుచేసుకొని జరిపినట్టేనని కూడా విమర్శించాడు.

ఈ సంఘటనలలో ఏ రాజకీయ పక్షమైనా ప్రత్యక్షంగా జోక్యం చేసుకొన్నదా అని అడిగిన ప్రశ్నకు "అలా చెప్పడం చాలా కష్టం" అని ఆ ప్రత్యక్ష సాక్షి చెప్పాడు.

ఆ సంఘటనలపై ప్రొఫెసర్ సత్యన్ బోస్, డాక్టర్ ఆర్. సి. మజుందార్‌లు చేసిన ప్రకటనలనుబట్టి చూస్తే కలకత్తా మేధావి వర్గం పూర్తిగా ఆందోళన పడుతున్నట్లు తెలుస్తున్నదని కూడా ఆ సాక్షి పేర్కొన్నాడు.

శ్రీమతి సుచేతా కృపలానీ ఇంటిలో జరిగిన ఒక సమావేశంలో ఆ ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ జరిగిన సంఘటనలను వివరించాడు.

ఆ రోజు తాను 20 రూపాయలు పెట్టి సంగీత కచేరికి వెళ్ళినానని. సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కావలసిన కార్యక్రమం తొమ్మిది గంటలకైనా ప్రారంభం కాలేదని అయినప్పటికి కొన్ని నిమిషాల నేపు దూర శ్రవణయంత్రాలు విపరీతమైనాయిని వివరించాడు.

వంటికి అంటుకొన్న ఇరుకు పాంటులు తొడుకున్న యువకులు స్టేడియం బయట స్త్రీలను బెదిరించినట్టు తాను కళ్ళారా చూచానని, కొందరు స్త్రీలు రివాల్వర్లతోను, చిన్న కోట్లతో మాత్రమే కన్పించారని ఆ ప్రత్యక్ష సాక్షి పేర్కొన్నాడు.

ఆ కార్యక్రమ నిర్వాహకులు అదనపు పోలీసులు అక్కరలేదని ఒక పరిస్థితిలో పోలీసులను లోపలికి రానీయలేదని కూడా ఆ సాక్షి పేర్కొన్నాడు.

(8వ పేజీ తరువాయి)

శ్రీ కె. సూర్యనారాయణరావు జిల్లా విద్యాశాఖాధికారి. నలుగురు గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్లు మొత్తం ఆరుగురు అధికారులు జిల్లాలో వివిధ పరీక్ష కేంద్రాలను — ప్రత్యేకించి వీరిలో ఏ ఒక్కరియినా—పర్యవేక్షించడానికి ఏర్పాట్లు చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణ విధానం పట్ల తమ సంతృప్తిని ప్రకటించారు.

ఆయా కేంద్రాలలో అవసరాన్నిబట్టి కొత్తగా పర్యవేక్షకులను అప్పటికప్పుడు నియమించడం కూడా జరిగింది.

ప్రశాంతంగా కట్టుదిట్టంగా జరపడానికి జిల్లా విద్యా శాఖాధికారి తగు చర్యలు కొనడంతో పరీక్షలు నిర్ణయించిన ప్రకారం, ఎట్టి అలజడి, అశాంతి లేకుండా సాగిపోతున్నాయని భావిస్తున్నారు.

నాగార్జునసాగర్ రిజర్వాయర్ నీరు

రెండవ పంటకు 20 వరకు విడుదలచేసే సూచన

విజయపురి, ఏప్రిల్ 19 — నాగార్జున సాగర్ రిజర్వాయరునుంచి రెండు ప్రక్కల కాల్వలకు రెండవపంటకు ఏప్రిల్ 20 వ తేదీవరకు మాత్రం నీరు సరఫరా చేయడం జరుగుతుందని నాగార్జున సాగర్ కెనాల్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తెలియజేశారు.

పార్లమెంటు సభ్యులకు హెచ్చు సదుపాయాలు

అనధికార బిల్లు లోకసభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— పార్లమెంటు సభ్యుల అలౌవెన్స్, ఇతర సదుపాయాలకు సంబంధించిన అనధికార బిల్లును నిన్న లోకసభలో ప్రతిపాదించారు.

శ్రీ పన్నాలాల్ బరుపల్ (కాంగ్రెస్) బిల్లు ప్రతిపాదించగా, శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ జార్జి ఫెర్నాండెజ్, ఇతర ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించారు.

బిల్లు ప్రతిపాదనకు అనుకూలంగా 84, వ్యతిరేకంగా 19 ఓట్లు వచ్చాయి. ఒక కాంగ్రెసు సభ్యుడు ప్రతిపక్షంతోపాటు ఓటుచేశాడు.

ఆకాశవాణి

సోమవారం ఏప్రిల్ 21

విజయవాడ

(840 మీ 357.1 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తి రంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తి ముక్తావళి, 6.50 పొలం పనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ వలె, 7.45 సంగీత శిక్షణ, 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 చిత్రతరంగిణి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 లలితసంగీతం, 6.30 వాద్య చిత్రం, 6.45 గాంధీజీ రచనలనుంచి కొన్నిపుట్టాలు 7.00 తెలుగులోవార్తలు, 7.15 వంటసీమలు. 8.15 రేడియోనాట్యసిరీలే, 8.25 సుంపంగీత్ 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 వికాస తరంగిణి, 9.30 మనమంతా ఒక్కటే నాటిక, 10.30 ఆంగ్లంలోవార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.35 భక్తి రంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వయోలిన్, 7.30 సంస్కృతపాఠం, 7.55 సూక్తిముక్తావళి, 8.15 ఆంగ్లంలోవార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.40 చిత్రసీమ, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లములో వార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు. 6.25 వ్యవసాయదారులకు, 6.30 గ్రామసీమలు, 7.00 తెలుగులో వార్తలు 7.15 పెళ్ళిగుదాటు. 7.30 చిత్రసీమ 8.15 వయోలిన్, 8.45 నారదవాణి. 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 వికాస తరంగిణి. 9.30 మనమంతా ఒక్కటే నాటిక, 10.30 ఆంగ్లంలోవార్తలు 10.35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

238 మీ (1060 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లములో వార్తలు, 6.45 సుగంధ సంగీత్, 7.00 భక్తిగీత్, మ॥ 2.10 ఉర్దూలోవార్తలు 2.20 సుగంధ సంగీత్, 2.30 స్త్రీలకు 8.00 తబ్లా, 8.15 రేడియోనాట్యసిరీస్. 8.25 తబ్లా, 8.45 హిందీలో వార్తలు, 9.00 చిత్రపటల్ సే, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.00 అస్కీ ఆసంద్, 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

చతుర్థ ప్రణాళికలో 837 లక్షల ఇళ్ళ కొరత

నివారణకు 283 కోట్లు కేటాయింపు కావాలని గృహ నిర్మాణాలశాఖ వార్షిక నివేదిక సిఫారసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19—

దేశంలో 8 కోట్ల 37 లక్షల గృహాల కొరతతో చతుర్థ ప్రణాళిక ప్రారంభమవుతుంది.

పట్టణ ప్రాంతాలలో కోటి 18 లక్షలు, గ్రామీణ ప్రాంతాలలో 7 కోట్ల 18 లక్షల ఇళ్ళు కొరవడతాయని గృహ నిర్మాణ శాఖ వార్షిక నివేదికవల్ల తెలుస్తున్నది.

సంవత్సరానికి 20 లక్షల చొప్పున ఈ లోటు పెరుగుతుందని. నిర్మాణాలు మాత్రం ప్రణాళిక రంగంతోపాటు సంవత్సరానికి మూడు లక్షలు మాత్రమే జరుగుతాయని గృహ నిర్మాణ శాఖ నివేదికవల్ల తెలుస్తున్నది.

ఇంతటి బృహత్తరమైన సమస్య పరిష్కారానికి వ్యక్తులు, యజమానులు, ఆర్థిక సహాయక సంస్థలు, ప్రభుత్వం అన్ని స్థాయిల నుంచి చెప్పుకొనదగిన దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వాలని కూడా ఆ నివేదిక సిఫారిసు చేసింది.

గృహవసతుల ఏర్పాటు చాలా అవసరమే అయినా జాతీయ ప్రణాళికలోని ఇతర రంగాల నుంచి అవసరాలు ఎక్కువైనందువల్ల గృహనిర్మాణాలకు తగినన్ని నిధులు లేవు. పరిమితమైన ఆర్థిక వనరులదృష్ట్యా గృహ నిర్మాణాల శాఖ కార్యక్రమాలు గృహనిర్మాణాలకు కాకుండా మధ్యతరగతి, తక్కువ తరగతి ఆదాయం గలవారికి అనుకూల పరిస్థితులు ఒకానొకప్పుడు వరకే పరిమితమైనాయి.

జాతీయ స్థాయిలో ఇచ్చిన తక్కువ ప్రాధాన్యత రాష్ట్ర స్థాయికి వచ్చే సరికి మరింత తగ్గిపోతుంది.

డి వి ఎ పథకం సంస్థ పెట్టుబడులపై పర్యింపనివి గాక. ప్రణాళికా సంఘం నిర్ధారించిన ప్రణాళిక పరిమితుల పరిధిలో గృహ నిర్మాణాలకు కల్పించిన వసతులు సరిపెట్టాలి రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తాము వేసుకున్న అంచనాల ప్రాతిపదికపై నగర విధులను ఒక కాలా నుంచి మరొక కాలానికి బదిలీ చేసే అధికారం వుండాలని ఆ నివేదిక సూచించింది.

కేంద్రం ఎతి ఏడాది చేసిన కేటాయింపులను తన్నగా ఉపయోగించుకొనకపోవడంగాని లేక రాష్ట్రాలు మరికొన్ని ఇతర కార్యక్రమాలకు ఉపయోగించడంగాని జరిగింది

చతుర్థ ప్రణాళికలో ఇళ్ళ కనీస అవసరాలు తీరడానికి 283 కోట్లు అయినా అవసరమని అవగాహన వ్యయం సిఫారసు చేసింది. అయితే ప్రణాళికలో చేసే కేటాయింపు ఇంతకన్న తక్కువగానే వుంటుంది.

హైదరాబాద్‌లో టీచర్లపై విద్యార్థుల దాడి

హైదరాబాద్, ఏప్రిల్ 19— హైదరాబాద్ మలక్‌పేటలోని ఆంధ్ర కాలనీలో వివాదం వుంటున్న తెలంగాణా ఉపాధ్యాయులను విన్న ఉపాయం, మలక్‌పేట ప్రభుత్వం హైస్కూలు పూర్వ విద్యార్థులు కొట్టినట్లు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం దరున్ షహాబాద్ అధ్యక్షులు శ్రీ రామాచారి నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సంగతి డి. ఇ. ఒ.కు తెలియజేసినట్టు అయితే ఎట్టి చర్యనైనకొనకుండా ఆయన మౌనంగా వున్నారని శ్రీ రామాచారి తెలియజేశారు.

ప్రత్యేక తెలంగాణాకోసం సచివాలయం ముందు మంగళవారం సత్యాగ్రహం చేసిన బాలికలు ఆక పోలీసులతో పెనుగులాడుతున్న దృశ్యం

హైదరాబాద్‌లో సత్యాగ్రహం చేసిన విద్యార్థినులను లారీలో ఎక్కించుకు పోతున్న దృశ్యం

"యంగ్‌టర్క్స్" సదస్సు

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఆర్థిక కార్యక్రమాల చర్చకు గురువారంనాడు ఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19—

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలోని "యంగ్‌టర్క్స్" సదస్సు పార్టీ పది అంశాల కార్యక్రమాన్ని గురించి చర్చించే నిమిత్తం వచ్చే గురువారంనాడు ఇక్కడ జరుగుతుంది.

ఈ సదస్సుకు రాజ్యసభ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ అధ్యక్షత వహిస్తారు.

ఈ వర్గం సభ్యుడు శ్రీ చంద్రజిత్ యాదవ్ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఫరీదాబాద్ కాంగ్రెసు మహాసభను అర్థవంతం చేయడమే ప్రస్తుత సదస్సు లక్ష్యమని వివరించారు.

పది అంశాల కార్యక్రమాన్ని అమలు పరచాలని నాయకత్వాన్ని ఒత్తిడి చేయడానికి వీలుగా మహాసభ ప్రతినిధుల అభిప్రాయాలను సమస్త కేంద్రీకరించవ చేయగలదని ఆయన పేర్కొన్నారు.

సదస్సు పార్టీ పునర్వ్యవస్థీకరణపై శ్రీ ఎస్. కె. పాటిల్ కమిటీ నివేదికను సాంఘిక రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై శ్రీ సి. సుబ్రహ్మణ్యం నివేదికను కూడా పరిశీలించగలదని శ్రీ యాదవ్ వెల్లడించారు.

పార్టీ విధానాలు, కార్యక్రమాలు ప్రజల అవసరాలకు అనుగుణంగానే వున్నప్పటికి వాటిని అమలుపరచడంలో జాప్యం జరుగుతున్నదని, అమలుకు నాయకత్వంలోని ఒక వర్గం అడ్డువస్తున్నదని ఆయన విశద పరిచారు.

సోషలిను కార్యావరణకు కాంగ్రెస్ పోరం సంకల్పించిన ప్రచార కార్యక్రమ విధానాలు, కార్యక్రమాలపై పార్టీలోని కొందరు అధినేతల్ని తొలగించగలవని ఆయన చెప్పారు.

ప్రధానితో కాంగ్రెస్ ముఖ్యమంత్రుల చర్చలు

కాంగ్రెసు ప్రభుత్వాలు గల రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిన్న ప్రధానిని కలుసుకొని చర్చలు జరిపారు. అభివృద్ధి కార్యక్రమాలను గురించి విధుల నేకరణగురించి చర్చలు జరిగాయి. ఇది జాతీయాభివృద్ధి మందరి సమావేశానికి ప్రాతిపదికగా భావిస్తున్నారు.

మూడుగంటలకు పైగా జరిగిన ఈ చర్చలలో పలువురు క్యాబినెట్ మంత్రులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రణాళికను తగ్గించాలని, రాష్ట్రాల వాటాలను పెంచాలని కొందరు ముఖ్య మంత్రులు కోరారు.

రాష్ట్రాలు, కేంద్రం కలిసి నిధులను సేకరించే మార్గాలను అన్వేషించాలని శ్రీమతి ఇందిరాగాంధీ ముఖ్యమంత్రులకు సూచించినట్టు తెలుస్తున్నది. కేంద్ర ప్రణాళికలో కోతవిధించిన పక్షంలో దేశభద్రత తక్కువ దెబ్బ అని ఆమె అన్నట్టు తెలుస్తున్నది.

ఇరిగేషన్ సౌకర్యాలు పెంచాలని ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగించాలని ఎలుపురు ముఖ్యమంత్రులు కోరారు.

విద్యాశాఖ కేటాయింపులో కోతకు విద్యామంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు వ్యతిరేకత తెలిపారు.

పన్నులు పెంచడం ద్వారా నిధుల సేకరణ జరగాలని కొందరు ముఖ్య మంత్రులు సూచించారు.

"దేశ సమస్యలకు పరిష్కారం సోషలిజమే"

విశాఖలో కేంద్ర మంత్రి శ్రీ రఘునాథరెడ్డి ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, ఏప్రిల్ 19—నేడు దేశం ఎదుర్కొంటున్న సమస్య లన్నింటికి సోషలిజం ఒక్కటే పరిష్కారమని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ అన్నారు.

సోషలిజం ప్రధాన విషయమైనప్పుడు శాస్త్రజ్ఞులు తటస్థంగా వుండరాదని, హృదయపూర్వకంగా ఈ లక్ష్యసాధనకు కృషి చేయాలని ఆయన అన్నారు.

సోషలిజం సాధనకు పురోగమిస్తున్న దశలో అసమానతలు, పెట్టుబడిదారీ వర్గంతో వైమనస్యాలు వంటివి లేనపుడే సైన్సు పురోగమించుతుందని శ్రీ రఘునాథరెడ్డి వివరించారు.

ప్రజాస్వామిక సామ్యవాద విలువలను పరిపోషించుకొనాలని ఆయన ఉద్బోధించారు.

అన్ని రంగాలలోను సమానత్వాన్ని సాధించవలసిన అగత్యంపై ఉద్ఘాటిస్తూ పుట్టుకతో మనుషులందరు సమానమైనవి, కృత్రిమమైన అసమానత సమాజ వ్యవస్థ ప్రభవమేనని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

సమాజ వ్యవస్థను మార్చుచేయడం ద్వారా సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించాలని ఆయనవివరించారు.

సత్రకు విధానంలో విరసన తెలియజేయడానికి ప్రజాస్వామ్యం అవకాశాన్ని ఇస్తుందని ఆయన తెలియజేశారు.

దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, పారిశ్రామికాభివృద్ధికి శాస్త్రీయపరిశోధనలకు అన్వయం వుండాలని అన్నారు.

వ్యవసాయంపై 40 "ప్రచార" చిత్రాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— ఈ సంవత్సరంలో వ్యవసాయం 40 "ప్రచార" చిత్రాలను తయారుచేయాలని కేంద్ర ప్రభుత్వం తలపెట్టింది.

కేంద్ర సమాచార ప్రచార శాఖల స్టేట్ మంత్రి శ్రీ బి.కె. గుజ్రాల్ ఈవిషయాన్ని నిన్న లోకసభలో వెల్లడించారు.

తమ మంత్రిత్వశాఖ బడ్జెట్ పద్దుపై జరిగిన పూర్తిగా జరిగిన చర్చలో జోక్యంకలిగించుకొని శ్రీ గుజ్రాల్ ఈ విషయం చెప్పారు.

పత్రికలపై గుత్తాధిపత్యం

పెరుగుతున్నదని లోకసభలో కేంద్ర మంత్రి శ్రీ గుజ్రాల్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— వార్తాపత్రికల "ఉమ్మడి యాజమాన్యం" ధోరణిని అరికట్టవలసిన అవసరం వుందని కేంద్ర రేడియో సమాచారశాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. కె. గుజ్రాల్ నిన్న లోకసభలో పేర్కొన్నారు.

కేంద్ర రేడియో, సమాచార మంత్రిత్వశాఖ పద్దుపై జరిగిన చర్చ సందర్భంలో ఆయన జోక్యం చేసుకొని ప్రసంగిస్తూ వార్తాపత్రికలపై ఉమ్మడి యాజమాన్యం ధోరణి దురదృష్టవశాత్తు పెరుగుతున్నదని అన్నారు.

1959—67 మధ్యకాలం ఈ ధోరణి నూటికి 40 వంతులు పెరిగిందని ఆయన అన్నారు. 1967లో నే నూటికి 6.8 వంతులు హెచ్చిందని, ఇంత పెరుగుదల మునెన్నడు లేదని కూడా ఆయన అన్నారు.

మధ్యరకం, చిన్న వార్తా పత్రికల అభివృద్ధికి అనుగుణంగా గుత్తాధిపత్యం ధోరణిని అరికట్టవలసి వుందని ఆయన అన్నారు.

ఉమ్మడి యాజమాన్యం కింద 1962 లో 130 పత్రికలున్నాయని, 1967 లో వాటి సంఖ్య 159 కి పెరిగినదని ఆయన అన్నారు. ఎనిమిది పెద్ద సంస్థలు 30 దినపత్రికలపై ఆధిపత్యం పొందాయని. పెద్ద నగరాలనుంచి వెలువడే దినపత్రికల సర్క్యులేషన్‌లో నాటికి నూటికి 67 వంతులు వుందని కూడా మంత్రి వివరించారు.

దినపత్రికల మొత్తం సర్క్యులేషన్‌లో గుత్తాధిపత్యం గల సంస్థల పత్రికలకు నూటికి 31.4 వంతులున్నదని కూడామంత్రి అన్నారు.

ఈ సమస్యను ప్రెస్‌కౌన్సిల్ పరిశీలిస్తున్నదని మంత్రి అన్నారు.

మధ్యరకం, చిన్న వార్తా పత్రికలచే ప్రోత్సహించడంద్వారా కొంతవరకు గుత్తాధిపత్యం ధోరణిని అరికట్టవచ్చునని ఆయన అన్నారు. న్యూస్ ప్రింట్ అడ్వర్టైజ్‌మెంట్ విధానం ద్వారా ప్రభుత్వం కొంత కృషి చేస్తున్నదని మంత్రి అన్నారు.

మహాత్మాగాంధీ జీవితం గురించి ఐదున్నర గంటల చిత్రాన్ని నిర్మించారని, తక్కువ విడివిగల చిత్రాల నిర్మాణానికి కృషి జరుగుతున్నదని మంత్రి అన్నారు.

72 సంపుటాలలో గాంధీజీ రచనలను ప్రచురించాలని పబ్లికేషన్స్ డివిజన్ ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

చిన్న వార్తాపత్రికలు ఉపయోగకరంగా ఆకాశవాణి ద్వారా వార్తా ప్రసారాలను ప్రారంభించాలని దివాకర్ కమిటీ చేసిన సూచనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

వచ్చే అక్టోబరు—నవంబర్ నెలలో వేడుకనగవిస్తు అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ఇండియాలో జరగగలదని ఆయన చెప్పారు.

ఫిలిమ్ కౌన్సిల్ ఏర్పాటుకు సంబంధించిన బిల్లును రూపొందిస్తున్నట్టు ఆయన తెలిపారు.

దాండాకమిటీ సిఫారసుల మేరకు ఆకాశవాణిని స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థగా రూపొందించాలని చర్చ సందర్భంలో సభ్యులు కోరారు.

కేంద్ర ప్రభుత్వంతో ఫైనాన్స్ కమిషన్ చర్చలు

ఏప్రిల్ చివర జరుగుతాయట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— ఫైనాన్స్ కమిషన్ కేంద్ర ప్రభుత్వంతో చర్చలను ఈ నెలాఖరున ప్రారంభించగలదని అధికారికంగా తెలియవచ్చింది.

వివిధ రాష్ట్రాలు పెక్కు సూచనలు చేసినట్టు కమిషన్ చైర్మన్ శ్రీ మహావీర్ త్యాగి వర్తికా విలేకరులతో చెప్పారు.

ఈ సూచనలపై తుది నిర్ణయాలను కమిషన్ కేంద్ర మంత్రులతో సంప్రతించిన తరువాత మాత్రమే చేయగలదని ఆయన వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతింపులను ఇప్పటికప్పుడే ముగించిన కమిషన్ తన నివేదికను రాష్ట్రపతికి జూలై నెలాఖరుకు సమర్పించగలదు.

స్టేట్ బ్యాంకి క్రికెట్

హైదరాబాద్ జట్టు సెమీఫైనల్స్‌కు చేరిక

క్వార్టర్ ఫైనల్స్ పోటీలో బెంగాల్ జట్టుపై విజయం

కలకత్తా, ఏప్రిల్ 19—

స్టేట్ బ్యాంకి ఇంటర్ సర్కిల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలలో హైదరాబాద్ జట్టు బెంగాల్ జట్టును ఓడించి సెమీఫైనల్స్‌కు చేరుకున్నది.

మ్యాచ్ డ్రా కాగా "కాయిన్" వేసి గెలుపును నిర్ణయించారు.

హైదరాబాద్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 284 పరుగులు చేశారు

బెంగాల్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌ను పూర్తి చేయలేకపోయారు పిన్నటి రోజున వారి ఆటకు వర్షంవల్ల అంతరాయం ఏర్పడింది.

వర్షంవల్ల ఆట విలిపిపోయిన సమయానికి బెంగాల్ జట్టు అయిదు వికెట్లు పోగొట్టుకున్నది.

సెమీ ఫైనల్స్‌లో హైదరాబాద్ జట్టు బొంబాయి జట్టుతో ఆడుతుంది.

నాగ్‌జీ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్స్

కాలికట్, ఏప్రిల్ 19— ఇక్కడ జరుగుతున్న నేట్ నాగ్‌జీ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్స్‌లో ఆంధ్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ జట్టు సిఐ రెక్రియేషన్ సెంటర్ జట్టును ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నది.

ఆంధ్ర జట్టు ఆట రెండవ భాగంలో చేసిన ఒకే ఒక గోల్ వారికి విజయాన్ని చేకూర్చింది.

ఈ గోలును రైట్‌వింగ్‌లో ఆడుతూ చేశారు.

గోల్డ్‌కప్ హాకీ టోర్నమెంట్స్

బొంబాయి, ఏప్రిల్ 19— గోల్డ్‌కప్ హాకీ టోర్నమెంట్స్‌లో నిన్న సాయంత్రం జరిగిన రెండు మ్యాచ్‌లు విజయం నిర్ణయం కాకుండానే డ్రాగా అంతమయినవి.

ఒక మ్యాచ్‌లో మదరాస్ రైల్ ఇన్ ఫ్రెంట్రీ మహీంద్ర అండ్ మహీంద్ర జట్టు మధ్య రెండవ ఆట ఒక గోల్ లేకుండానే డ్రా అయింది. 70 నిమిషాల ఆటలోను ఒక గోల్ కూడా సాధ్యంకాలేదు.

మరొక మ్యాచ్ ఇండియన్ నేవీ, బిలాయ్ స్టీల్ ప్లాంట్ జట్లమధ్య జరిగినది కూడా గోల్ లేకుండా డ్రా అయ్యింది.

బీటన్‌కప్ హాకీ టోర్నమెంట్స్

కలకత్తా, ఏప్రిల్ 19 — ఇక్కడ ఈ నెల 21నుంచి జరుగనున్న బీటన్ కప్ హాకీ టోర్నమెంట్సులో 18 ఇతర ప్రాంతాల జట్లు 12 కలకత్తా పట్టణంలోని జట్లు పాల్గొంటాయి.

బీటన్ మోహన్ బగన్‌తో సహా పలు జట్లు వున్నాయి.

విద్యార్థులలో అశాంతి సమస్యపై చర్చలు

సోమవారంనుంచి ఢిల్లీలో వైస్ ఛాన్సలర్ల సభ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— యూనివర్సిటీ ఉపాధ్యక్షుల సమావేశం సోమవారంనుంచి ఇక్కడ ప్రారంభమవుతుంది. కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ప్రారంభిస్తారు. ఈ సమావేశం మూడు రోజుల పాటు జరుగుతుంది.

విద్యార్థులలో అశాంతిని అణచివేయడానికి మంత్రి ఏర్పాటుచేసిన సమావేశాలలో ఇది మొదటిది

ఉన్నత విద్య, పరీక్షలలో సంస్కరణలు, విద్యావిధానాలలో ప్రవేశం సంబంధమైన అంశాలు మున్నగువివరాలు కూడా చర్చకు వస్తాయి.

యూనివర్సిటీ వ్యవహారాలలో విద్యార్థుల పాత్రనే సమస్యకూడా ప్రస్తావనకురావచ్చు.

విపణివీధి

విజయవాడ, ఏప్రిల్ 19—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాం	475.00
10 గ్రాములు	4.80

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	360.00
పాలకొల్లులో	320.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

	75 కి.గ్రా.
అక్కుపల్లి	48.00
నెంబర్లు	—

బియ్యం (పాతవి)

	100 కి. గ్రా
అక్కుపల్లి	105.00
నెంబర్లు	120.04

అపరాలు

కందులు	76.00
మినుములు	98.00
పెసలు	105.00
శనగలు	85.00
వేరుశనగకాయ	117.30
వేరుశనగపప్పు	—
వేరుశనగ నూనె	401.20

మద్రాసు మార్కెట్

మద్రాసు, ఏప్రిల్ 19—
(ఓపెనింగ్)

	148.00
	390.00
	42.00
	265.00

వర్గీకృత ప్రకటనలు

శ్రీ బాలాంజనేయ ప్రశ్న

12 నెలల జాతకము రు. 2/- ప్రశ్నలు 3 రు. 2/- వి.పి పి. చార్జి అదనము. పూర్తి పేరు. సుమారు వయస్సు. ఊరు వ్రాసిన తేది, సైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము, 2వ లైను, వలూరివారిత

జైళ్లుగా రెండు పాఠశాలల మార్పు

వసతికి మించి రెండువేల మందిని అరెస్టు చేసినట్టు ఇన్‌స్పెక్టర్ జనరల్ వెల్లడి

మౌలాలీలో అరుబయలు జైలు ఏర్పాటు చేస్తారట

హైదరాబాద్, ఏప్రిల్ 19— తెలంగాణా ప్రాంతంలోని జిల్లా జైళ్ళన్నీ ఆందోళనకారులతో నిండిపోవడం మూలంగా జైళ్ళ శాఖ రెండు పాఠశాలలను జైళ్ళుగా ఉపయోగించేందుకు తీసుకున్నది.

రాజధాని నగరంలో ఒకటీ, మెదక్ జిల్లాలో ఒకటీ పాఠశాలలను జైళ్ళుగా మార్చటానికి తీసుకున్నట్టు జైళ్ళ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ వి. శ్రీనివాసన్ నేడిక్కడ ఎత్తికలవారికి తెలియజేశారు.

అయిదువేల మూడువందలమంది ఖైదీలకు మాత్రం వసతి సౌకర్యం కలిగిన అన్ని జిల్లా జైళ్ళలోను నేడు ఏడు వేల అయిదువందలమంది ఖైదీలు ఉన్నారు. వేసవికాలం రావటం మూలంగా అధికారులకు కొంత వెసులుబాటు కలిగింది. లేకపోయినట్టయితే ఆందోళన కారులకు వసతి చూపించడంలో అధికారులు తీవ్ర సమస్యను ఎదుర్కొనవలసి వచ్చేది.

నగరంలోని మిట్టి పర్వత్ హైస్కూలులో నిర్బంధించిన రెండు వందల మంది ఆందోళనకారులు పరికరాలను, బైళ్లను ఎగగొట్టారని, భవనాలను పాడుచేశారని ఆయన తెలియజేశారు. అయితే ఆందోళనకారులపై జారీ చార్జి చేశారని తెలంగాణా ప్రజాసమితి చేసిన ఆరోపణను ఆయన ఖండించారు.

అరెస్టు చేసిన ఆందోళనకారులనుగాని, తెలంగాణా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘాలవారు శ్రీ కె. ఆర్. ఆమోల్‌తో సహా డెటినూలను గాని తెలంగాణా వెలుపలనున్న జైళ్ళకు మార్చారన్న ఆరోపణను ఆయన ఖండించారు.

అరుబయలు జైలు ప్రతిపాదన

మౌలాలీవద్ద అరుబయలు జైలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన వుందని, ఏరకమైన ఆందోళన సందర్భంలో నైనా అరెస్టు చేసిన వారిని అక్కడ వుంచాలని, వెయ్యి మంది ఖైదీలకు సౌకర్యాలు ఆ జైలులో కలిగిస్తారని. నెల రోజులలోపల అది పూర్తి అవుతుందని ఆంచనా వేస్తున్నట్టు శ్రీనివాసన్ చెప్పారు.

మెదక్ జిల్లాలోని సంగారెడ్డి వద్ద హైస్కూలులో ఏడు వందలమంది ఆందోళనకారులను నిర్బంధించినట్టు - అందులో వందమందిని నిజామాబాద్ జైలుకు మార్చినట్టు ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలియజేశారు.

అదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్‌లో వున్న జిల్లా జైలును తరిగి తెరచే ప్రతిపాదన వున్నదని ప్రస్తుతం మౌలాలీ వద్ద ఉన్న అరుబయలు జైలును రెండు వందల యాభై మందిని నిర్బంధించేందుకు వీలుగా పూర్తి జైలుగా మార్చే పథకాలు కూడా ఉన్నాయని ఆయన తెలియజేశారు.

వసతి మంచి ఆహారం ఇవ్వబడలేదని అరెస్టు అయిన ఆందోళనకారులు చేసిన ఆరోపణలను ప్రస్తావించి, మా మూలు ఖైదీలు ఆహారం వండుతున్నారని, ఆరోగ్య శాఖవారు కూడా తరచుగా వంటశాలలను తనిఖీ చేస్తున్నారని శ్రీ శ్రీనివాసన్ చెప్పారు.

పోలీసులపై రాళ్ళు రువ్వి దాడిచేసినందుకుగాను నేటి ఉదయం తొమ్మిది మందిని పోలీసులు అరెస్టుచేశారు. ఇంకా అనేక మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

వరంగల్లులో 65 మంది విద్యార్థుల నిర్బంధం

తెలంగాణా ప్రజా సమితి, విద్యార్థుల కార్యావరణ కమిటీ యిచ్చిన పిలుపు మేరకు నేడు వరంగల్లులోని ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్ జరిపి సుమారు 20 మంది బాలికలతోసహా 65 మంది విద్యార్థులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నట్టు తెలుస్తున్నది.

విద్యార్థులు దళాలవారీగా పరిశోధన దీక్షలు కొనసాగిస్తున్నారు.

కాసీపూర్ కాల్పులపై న్యాయ విచారణ

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సహకరించే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18— కాసీపూర్ ఆయుధాల ఫ్యాక్టరీలో ఏప్రిల్ 8 వ తేదీన కార్మికులపై జరిపిన కాల్పులపై విచారణను కేంద్ర ప్రభుత్వం నియమించిన న్యాయ కమిషన్‌తో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సహకరించవచ్చునని తెలుస్తున్నది.

నేడిక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ, ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు ఎవరి ఇందిరా గాంధిని కలుసుకొన్నప్పుడు ఈవిషయాన్ని సూచించినట్టు తెలుస్తున్నది.

అంతకు ముందు శ్రీమతి గాంధీతో జరిపిన గంటసేపు చర్చలలోను నేటి ఉదయం హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ తోను, రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌తోను తాము జరిపిన సంభాషణలను గురించి పశ్చిమ బెంగాల్ నాయకులిద్దరూ వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వ విధానంపై తుది నిర్ణయం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం త్వరలోనే తీసుకుంటుంది.

పశ్చిమ బెంగాల్‌లో "కృషి సేన" అవతరణ

కలకత్తా, ఏప్రిల్ 18— వ్యవసాయదారులకు తమ కార్యక్రమాలలో తోడ్పడేందుకు "కృషిసేన" పేరుతో బంగ్లా కాంగ్రెస్ రైతు సంస్థను ఏర్పాటుచేసింది.

వివిధ జిల్లాలలో లక్షమంది వాలంటీరను చేర్చినటు బంగ్లా కాంగ్రెస్ వర్గాలు తెలియజేశాయి.

బస్యసంఘటనలలో ప్రధాన భాగస్వామ్యపాత్రి లభించిన రైతు సంఘాలు పుట్టాయి

"విచ్ఛిన్నకర ధోరణులు మిక్కిలి ప్రమాదకరం"

హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ హెచ్చరిక

బొంబాయి, ఏప్రిల్ 18— కుల, మత, భాషా విభేదాలు "జాతికి శత్రువుల"ని హోంమంత్రి శ్రీ చావన్ నేడు హెచ్చరించారు.

శివాజీ జయంత్యుత్సవాల సందర్భంగా నేటి సాయంత్రం బొంబాయిలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, దేశం ప్రస్తుతం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నదని అన్నారు.

అన్నిటికంటే కుల, మత విద్వేషాలు, విచ్ఛిన్నకర ధోరణులు మిక్కిలి ప్రమాదకరమైనవని ఆయన అన్నారు.

దేశంలో విచ్ఛిన్నకర ధోరణులు తలయెత్తుతున్న విషయం ప్రస్తావించి, ప్రజలకు పొరుగుగా హక్కులు తమ తమ కులం వల్లగాని, మతం వల్లగాని, భాష వల్లగాని రాలేదని, స్వేచ్ఛా భారత పౌరులైనందుకే వచ్చినవని అన్నారు.

అందువల్ల జాతి సమైక్యత, సమగ్రతకంటే కులం, భాష ఎక్కువ కాదని ఆయన అన్నారు.

పోప్ పాల్ జినీవా ప్రయాణం

వాటికన్ సిటీ, ఏప్రిల్ 19— అంతర్జాతీయ కార్మిక సంస్థ 50 వ వార్షికోత్సవంలో పాల్గొనడానికి తాను జూన్ ప్రథమార్థభాగంలో జినీవా వెళ్ళనున్నట్టు పోప్ పాల్ ప్రకటించారు.

ప్రధానితో శ్రీ లక్ష్మణ్ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18— తెలంగాణా నాయకుడు, రాష్ట్ర మాజీ సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి సాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొన్నారు. తెలంగాణా సమస్యకు ప్రత్యామ్నాయ "రాజకీయ పరిష్కారాలను" గురించి దాదాపు 20 నిమిషాల సేపు ప్రధానితో శ్రీ లక్ష్మణ్ చర్చలు జరిపారు.

గత మూడురోజుల కాలంలో ప్రధానితో శ్రీ లక్ష్మణ్ చర్చలు జరపడం ఇది రెండవ సారియం.

విస్తృత కార్యక్రమం ప్రకారం తాను రేపు హైదరాబాద్ తిరిగి రావలసిందని శ్రీ లక్ష్మణ్ తదుపరి పత్రికల వారికి తెలిపారు.

గుంటూరుజిల్లా శాసనసభ్యుల ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 18— తెలంగాణా ఆందోళన విషయమై ప్రదేశ్ కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యలు చేసిన ప్రకటనలను ఖండిస్తూ గుంటూరుకు చెందిన అయిదుగురు కాంగ్రెసు శాసనసభ్యులు, జిలా పరిషత్ చైర్మన్ నేడొక ప్రకటన చేశారు.

"రోజులు గడచినకొలది తెలంగాణా సమస్య చిత్రవిచిత్ర రూపాలను దాలుస్తున్నది. 1956లో తెలంగాణారక్షణలు అమలు జరిగినవా, లేదా, జరగకుంటే, ఎంతవరకు జరగలేదు, గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడం ఎలాగ అవేదే ఇప్పుడు ముఖ్యమైన విషయం. కాని, ఈ విషయమే క్రమక్రమంగా తెరవెనక్కు పోతున్నదా" అని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అసంతుష్టులయిన, అనేక రిపబ్లికన రాజకీయ నాయకులు పరిస్థితిని అదనుగా తీసికొని స్వార్థాన్ని సాధించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని వారు తమ సంయుక్త ప్రకటనలో ఆరోపించారు.

"అకారణమైన ఆవేశకావేశాలకు లోనుకావలదని మేము తెలంగాణా సోదరులకు విజ్ఞప్తి చేయదలచాము. జాతీయ సమైక్యతకు భంగం కలిగించే ఎట్టి చర్యలకు మనం పాల్పడరాదు. విచ్ఛిన్నకర శక్తులకు బలికారాదు. దేశం మొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌ను ఉత్తమోత్తమయిన రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి మనమంతా కృషిచేయాలి. అన్నిరకాలయిన ఆందోళనలను విరమించవలసిందిగా తెలంగాణా సోదరులను ప్రార్థిస్తున్నాము," అనివారు విజ్ఞప్తి చేశారు.

తమ ప్రకటనలో వారు ఇంకా ఈకింది విధంగా తెలియచేశారు: "రక్షణల అమలులో జరిగిన పొరపాటు ఈ ఆందోళనకు కారణమైతే, ప్రధాని ప్రకటించిన అష్టసూత్ర ప్రణాళిక సబబుగా వర్తించే ఏ వ్యక్తినైనా సంతృప్తి పరచి వుండాలి. ముఖ్యమంత్రి నిజాయితీని శంకించేవారికి ఈ సందర్భంలో ఆటమున ఇటీవల గైకొన్న కఠినకాల చర్యలే అప్రతిసమాధేయమైన ఆధారాలు. కాని, ఆందోళన ఇంకా కొనసాగుతూనే వున్నది. ఎందుకని కొనసాగుతున్నది?

"ఆందోళన ఇంకా కొనసాగడానికి ఒకటే కారణం. ఈ ఆందోళనతో సన్నిహిత సంబంధం కలవారు ఆందోళనను తెరవెనుక వుండి నడిపించేవారి లక్ష్యం తెలంగాణా శ్రేయఃప్రయోజన సంకల్ప సాధన కాదు, ముఖ్యమంత్రిని అప్రతిష్టపాలుచేసి ఆయనను అధికారపీఠంనుండి తొలగించడమే ఈ ఆందోళకుల ప్రధాన లక్ష్యం.

"ఇప్పటి ముఖ్యమంత్రి హయాంలో మాత్రమే తెలంగాణావారికి కష్టనష్టాలు గురిచేయబడినవని, గతంలో జరిగిన పొరపాటును ఉక్కుపాదంతో అణచివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సమదృష్టిగల ఏ తెలంగాణా పౌరునికైనా గోచరించి తీరుతుంది. ఇటీవల అప్పుడప్పుడు గైకొన్న చర్యల వల్ల మాత్రమే కాక, గత వారంరోజుల తెలంగాణా అభివృద్ధి ఖర్చు పెరుగుదల ఎయితం ఈ అంశాన్ని స్పష్టీకరిస్తున్నది.

"ఈ సందర్భంగా శ్రీ సంజీవయ్య, శ్రీ బ్రహ్మయ్యగార్లు చేసిన ప్రకటనలు వారి ఇంగితజ్ఞానికి అద్దమెత్తుతున్నాయి.

"వార్ధక్యోచితమైన విరాగ విప్పహాల వల్ల శ్రీ బ్రహ్మయ్య దృష్టి మందగించిందికనుక, ఆయన ప్రకటనను అంతగా పట్టించుకోనక్కరలేదు.

"ప్రజల స్మృతిపథంనుంచి పూర్తిగా చెరిగిపోయిన శ్రీ సంజీవయ్య తనకు తను ఏంచివాదిసందిరీసీ ఎడాపెడా వాయించి తానేమో ధర్మమూర్తి అవతారావతారమన్న దొరణిలో ప్రవర్తిస్తున్నారు. అసలు ఈఖడా యిలన్నీ ఎందుకు. ఆయన ముఖ్యమంత్రిగా వున్నంతకాలంలోనే మిగుళ్ళమీద, తదితర అంతరమీద ప్రమాదకరంగా రభస బయలుదేరింది. తన హయాములో ఈ పొరపాటును సరిదిద్దడానికి తానెట్టి చర్యలను గైకొన్నది శ్రీ సంజీవయ్య బహిరంగంగా ప్రకటించగలరా?

"తనముందు నడచిన ముఖ్యమంత్రులు వీరిలో శ్రీ సంజీవయ్యకూడా ఒకరు— పేర్కొనిన పాపపు గుట్టలను తొలగించడానికి నేటి ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారనే విషయాన్ని శ్రీ సంజీవయ్య మరచిపోయారా?"

శ్రీ ఆర్. నారపరెడ్డి, ఎమ్.ఎల్.సి.), శ్రీ యు. లు. ఏ. అంకిరీడు (ప్రసాదరావు), జి. రామస్వామి రెడ్డి, కె. ప్రభాకరరావు, గాదె వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఏ. లు), జిల్లా పంచాయతీరాజ్ మండలి అధ్యక్షుడు శ్రీ ఎం. పున్నయ్య చౌదరి, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేరూరి నాగేశ్వరరావులు ఆ సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశారు.

ఆందోళనను విరమించవలసిందిగా తెలంగాణా ప్రజలకు వారా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సభ్యదేశాల జాతీయ అభివృద్ధి ప్రణాళికలు

సమన్వయపరచాలనే ప్రతిపాదన తిరస్కృతి

సింగపూర్, ఏప్రిల్ 19— సభ్య దేశాల జాతీయ అభివృద్ధి ప్రణాళికలను సమన్వయపరచాలనే ప్రతిపాదనను ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘం నిన్న త్రోసిపుచ్చింది.

అయితే భవిష్యత్తులో సభ్యదేశాలు పక్కలో వచ్చే తీవ్ర పరిణామాలను నిర్దిష్ట పథకాలపై సహకరించుకొనవలసిన గుర్తించకపోవడమేనని ఇండియా ప్రతినిధి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ అన్నారు.

మర్మమాన దేశాల అవసరాలపట్ల అభివృద్ధిచెందిన దేశాలు అసక్తిని ప్రదర్శించకపోవడానికి కారణం అదేశాలు వెనుకబడిన దేశాలకు విదేశ సహాయం లభించకపోయినా పేదరికం నిర్మూలించడం వల్ల కంటె సాంకేతిక వివరాలపట్ల అభివృద్ధిచెందిన దేశాలు ఆసక్తిని ప్రదర్శిస్తున్నాయనివిఅయిన అన్నారు.

నాలుగవ ప్రణాళికకు వనరులు

(1 వ పేజీ తరువాయి)

ధాన్యాల దిగుమతికి స్వస్తి చెప్పాలని ఆమె అన్నారు.

పారిశ్రామికరంగం

పారిశ్రామికరంగంలో ఉత్పత్తి శక్తిని పూర్తిగా వినియోగించుకొనాలని ఆమె అన్నారు.

విదేశీ సహాయం తగ్గడంతో అంతరంగికంగా వనరులను సమీకరించవలసిన అవసరత ఏర్పడిందని ఆమె అన్నారు.

రాష్ట్రాల అవసరాల మేరకు ప్రణాళిక పెట్టుబడి లేదని ఆమె అన్నారు.

అదనపు వనరుల సమీకరణ అత్యంత ప్రాధాన్యంగల జాతీయ కర్తవ్యంగా ప్రధాని అభివర్ణించారు.

వనరుల సమీకరణ విషయంలో బాధ్యతనుంచి తప్పుకొని ప్రజలలో పడుకుబడి సాధించడానికి ప్రయత్నించరాదని కూడా ప్రధాని హెచ్చరించారు.

క్రమబద్ధంగా ఆర్థిక ప్రగతి సాధనకు నాల్గవ ప్రణాళిక ప్రాతిపదిక అని ప్రధాని అన్నారు.

నాల్గవ ప్రణాళిక విషయంలోను, దేశపురోభివృద్ధికి సంబంధించిన సమస్యలపైన "నిర్మాణాత్మక" సహకారం యివ్వాలని ఆమె అన్నారు.

ప్రజలను ఉత్తేజపరచే రీతిగా నాల్గవ ప్రణాళికపై కార్యావరణ కార్యక్రమాన్ని రూపొందించాలని ఆమె అన్నారు.

రాష్ట్రాల అవసరాలను దృష్టిలో పుంచుకొన్న పథకంలో ప్రణాళిక పెట్టుబడి తగినంతగా లేదని ప్రధాని అన్నారు.

అయితే, వనరుల సమీకరణ శక్తిని పరిశీలనలకి తీసుకొని మనకార్యక్రమంలో పద్దుబాటు చేసుకోవలసిన అవసరత ఏర్పడిందని అన్నారు. అయితే, ప్రణాళికలో సూచించిన పెట్టుబడికి ఎంతమాత్రం తగ్గకుండా వనరులను సమీకరించాలని ప్రధాని అన్నారు.

నాల్గవ ప్రణాళిక పెట్టుబడి 24,398 కోట్ల రూపాయలని, ఈ మొత్తంలో కోరవిరించరాదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జాతీయ అభివృద్ధి మండలికి సూచించారు.

నీటిపారుదల ప్రాజెక్టులు

రాష్ట్రాల పెట్టుబడిలో అధిక మొత్తం నీటి పారుదల పథకాలకు కేటాయించడం జరుగుతున్నదని. అయితే ఈ పథకాల ద్వారా హెచ్చుగా ఆదాయం వచ్చేందుకు చర్యలు గైకొనాలని, ఇందుకు విద్యుచ్ఛక్తి, నీటితీరువా చేట్లను పరిరించాలని ప్రధాని సూచించారు.

లోగడపెట్టిన పెట్టుబడిపై తగిన ఆదాయం వచ్చేందుకు చర్యలు గైకొనాలని అట్టి ఆదాయాన్ని అభివృద్ధి కార్యక్రమాల కొనసాగింపును వినియోగించాలని ఆమె అన్నారు.

సన్నకారు రైతులకు సహాయం

సన్నకారు రైతులకు ప్రత్యేక సహాయం చేయడానికి పరపతి సంస్థల విధానాలను పునఃపరిశీలించాలని ప్రధాని అన్నారు. మెట్టప్రాంతాలలో భూములలో ఉత్పత్తి శక్తిని పెంచడానికి చర్యలు గైకొనాలని ఆమె అన్నారు.

మెట్ట ప్రాంతాల అవసరాలపట్ల ప్రత్యేక శ్రద్ధావాక్తులను ప్రదర్శించాలని ఆమె అన్నారు.

ప్రాంతీయ అసమానతలు

ప్రాంతీయ అసమానతల తొలగింపుకు కృషిచేయాలని, లేనివక్షంలో అసమానతల వలన ఉత్పన్నమయ్యే పరిస్థితి అభివృద్ధి కార్యక్రమాల అమలుకు హానికరంగా పరిణమించగలదని ఆమె హెచ్చరించారు.

ముఖ్యమంత్రుల సూచన

కేంద్ర రంగం నుంచి వెయ్యి కోట్లు రాష్ట్రాలకు కేటాయించాలని వేటి మధ్యాహ్నం జరిగిన జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో ప్రసంగించిన ఏడుగురు ముఖ్యమంత్రులు సూచించినట్టు తెలుస్తున్నది.

నాల్గవ ప్రణాళిక తుది ముసాయిదాపై జాతీయ అభివృద్ధి మండలి చర్చను ప్రారంభించింది. చర్చ రేపు కూడా కొనసాగుతుంది.

కేంద్రరంగంలో పెట్టుబడి

నాల్గవ ప్రణాళిక ముసాయిదాలో కేంద్ర రంగానికి 7207 కోట్ల రూపాయలు కేటాయించారు.

రాష్ట్రాలకు కేటాయింపు

రాష్ట్రాలకు 7191 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ మొత్తంలోనే కేంద్రపాలిత ప్రాంతాలకు, ఇతర కేంద్ర పథకాలకు కేటాయింపులున్నాయి.

కేంద్ర రంగం నుంచి 500 కోట్లు కేటాయించాలని లేటు బడ్జెటు ద్వారా మరొక అయిదు వందల కోట్లు సమకూర్చాలని ఒక ప్రతిపాదన వచ్చింది.

తమ రాష్ట్రానికి కేంద్రం గ్రాంటులు తగ్గినట్టు రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంలో ప్రొఫెసర్ గాడిల్ మాట్లాడుతూ కేంద్రం సహాయంపై ఇక నుంచి క్రమబద్ధమైన విధానం అనుసరించడానికి ఆర్థికశాఖ చర్యలు గైకొంటున్నదని అన్నారు.

కేంద్రం సహాయంలో మూడికి 10 వంతులు అప్పుగాను 90 వంతులు గ్రాంటు రూపంలో రాష్ట్రాలకు అందజేస్తారని ప్రొఫెసర్ గాడిల్ అన్నారు.

బ్యాంకులను జాతీయం చేయాలని తమిళనాడుముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి కోరారు. శ్రీ కరుణానిధి తమిళంలో మాట్లాడారు.

కలకత్తా అభివృద్ధి బాధ్యతను కేంద్రం స్వీకరించాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ కోరారు.

శ్రీ డి. ఆర్. గాడిల్ ప్రసంగం

ప్లానింగ్ కమిషన్ ప్రతిపాదించిన చతుర్థ ప్రణాళికను వాయిదాలో మనకు లభ్యంకాగల దేశీయ విదేశీయ వనరుల ప్రాతి దికపై రూపొందించాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ డి. ఆర్. గాడిల్ చెప్పారు.

చతుర్థ ప్రణాళికలో సూచించిన పథకాలకు పెట్టుబడులను సమకూర్చడానికి దేశంలో గణనీయమైన కృషి జరగాలని ఆయన అన్నారు.

ఇందుకు కృతనిశ్చయతో కృషిచేయాలని, పొదుపుకు చర్యలు గైకొనడం మాత్రమేగాక కేంద్రం, రాష్ట్రాల నుంచి అదనపు వనరులను సేకరించడానికి తగిన కృషి అవసరమని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీ గాడిల్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"చతుర్థ ప్రణాళిక ముసాయిదాలో సూచించినట్టు విదేశీ సహాయంపై ఆధారపడటం, లేటు బడ్జెట్టు పద్ధతిని తగ్గించి, ఉత్పత్తిని పెంచగలిగిన ఎక్కువ కొత్త సంవత్సరాలలోనే అభివృద్ధి రేటుగణనీయంగా పెరుగుతుంది."

కేంద్రం, రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలను గురించి డాక్టర్ గాడిల్ ప్రస్తావిస్తూ ఈ సందర్భంలో అన్ని అంశాలను జాగరూకతతో పరిశీలించవలసి వున్నదని ఆయన అన్నారు.

చతుర్థ ప్రణాళికలో లోటు, ప్రభుత్వ రంగానికి విదేశ సహాయాన్ని గణనీయంగా తగ్గించినట్టు ఆయన పేర్కొన్నారు.

తృతీయ ప్రణాళికలో ప్రభుత్వ రంగంలోని సంస్థలను విదేశ సహాయం 24.9 శాతం వుండగా చతుర్థ ప్రణాళికలో దాన్ని 12.7 శాతానికి తగ్గించినట్టు ఆయన తెలియజేశారు.

కేంద్ర రంగంలో పెట్టుబడులు

కేంద్ర రంగంలో పెట్టుబడులు రెండు విభాగాలపై అంటే పరిశ్రమలు, రవాణా కమ్యూనికేషన్‌లపై పెట్టవలసి వుంటుందని ఆయన అన్నారు.

పరిశ్రమలలో ఎక్కువ పెట్టుబడి ఇది వరకే ప్రారంభించిన ప్రధానమైన పథకాలను కొనసాగించడానికి లేదా పూర్తి చేయడానికి వినియోగించాలని సంకల్పించినట్టు ఆయన తెలియ జేశారు.

వీటిలో ఉక్కు, ఇంజనీరింగ్, పెట్రోలియం కెమికల్ ముఖ్యమైనవని ఆయన తెలియజేశారు.

జౌళి మిల్లుల నిర్వహణ సంస్థ

రాష్ట్రాలలో జౌళి పరిశ్రమకు సహాయం చేసే దృష్టిలో టెక్స్‌టైల్ కార్పొరేషన్‌ను నెలకొల్పాలని సంకల్పించినట్టు ఆయన తెలియచేశారు.

రవాణా, కమ్యూనికేషన్స్ రంగంలో అభివృద్ధి చేసే సొమ్ములో ఎక్కువభాగం రైల్వేలు

తెలంగాణా కాంగ్రెసు సమావేశంలో హెచ్చరిక

[1 వ పేజీ తరువాయి]

రెడ్డి, శ్రీ జె. చెంగళరావు, తెలంగాణా మంత్రులందరూ హాజరైనారు.

శ్రీ చొక్కారావు ప్రసంగం

నేడు తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సంఘం సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ జె. చొక్కారావు ఇలా అన్నారు.

"నాయకుడు అన్నవాడు, ప్రజల ఆందోళనలను అర్థం చేసుకుని, తల ఒగ్గలేకాని అందుకు ఎదురు ఈదడానికి ప్రయత్నించి, పంతకాల ఉద్యమాలు భేషోపాయాలు ప్రయోగించడం ప్రజాస్వామ్య లక్షణం కాదు.

"తెలంగాణకు అన్యాయం జరిగిందనేది అందరూ ఒప్పుకుంటున్న విషయమైనప్పుడు ఎన్నెండేళ్ళ అనుభవం పర్యాలోచనలోకనం చేసుకొంటే, అర్థమవుతున్నది ఏమంటే తెలంగాణాలో నాయకత్వం చచ్చిపోయిందనవేశారు. ఈనాడు ప్రజలలో ఇంత ఆలజడి బయలుదేరి, ప్రజా ఉద్యమం అంతగా చెలరేగిన, రాష్ట్ర నాయకులు అన్న వాళ్ళు ప్రజా ప్రతినిధులు అనుకున్న వాళ్ళు ఒక్కరుగా ముందుకు రావడంలేదన్న విషయం గమనిస్తుంటే, నాయకత్వం ఎంత క్షీణించిపోయిందో అర్థమౌతుంది."

"మీగులు నిధులు ఎన్ని వున్నాయన్న విషయం, కుమార్ లలిత్ కొన్ని నెలల క్రితం తేల్చిచెప్పినా, అవి ఇంత అని ఒప్పుకోకుండా, మళ్ళీ ఆ సమస్యను తేల్చాలంటూ ఒక జడికి అప్పగించడం పరైన వాళ్ళు ఎవరూ ఒప్పుకోలేదు. సమస్యను ఈ విధంగా తప్పించుకుంటూ, కాలయాపన చేస్తున్న నాయకులు తాత్సారం వహిస్తుంటే తెలంగాణా ఉద్యమం పెల్లుబుకుతున్నది."

"మొట్టమొదట్లో, ఏ ప్రజా ప్రతినిధి, ప్రత్యేక తెలంగాణా కావాలంటూ కోరలేదు, కాని నాయకుల తాత్సార వైఖరివల్లనే పరిస్థితి క్షీణించడంవల్లనే, ఎమ్. ఎల్. ఏలు ఎదుటకు వచ్చి, ప్రత్యేక తెలంగాణా వాదాన్ని సమర్థించడం జరిగింది.

"పెద్దమనుషుల ఒప్పందం, ఉల్లంఘించడం అనుదినమూ జరిగింది. వున్నలోపాలను, జరిగిన అన్యాయాలను బయటపెట్టకుండా, ఆంధ్ర ప్రాంతంలో ఏదో రియాక్షన్ వస్తుందని, భయపడుతూ దాచడంవల్లనే, ఉద్యమం ఇంతగా పెరిగింది. నాయకుల పట్ల ప్రజలలో నమ్మకం సన్నగిల్లింది. మిగులు నిధులను ఈనాటికీ తేల్చకుండా, ఆంధ్ర ప్రాంతంలో రియాక్షన్ వస్తుందని భయపడుతూ, ఇంకా దాచడానికి ప్రయత్నిస్తే, అనుమానాలు 'అనుమానాలుగానే మిగిలిపోతేను అనుమానాలతో ఈ ఆంధ్రప్రదేశ్‌ను ఎంతకాలం కొనసాగించగలం? ప్రతిసారి ఒక జడ్జి వద్దకు వెడుతూ ఎంతకాలంగా ఆంధ్రప్రదేశ్ సాగించగలం?"

కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 19— నేటి ఉదయం ఇక్కడ జరిగిన తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

(మిగతా 8 వ కాలంలో)

"ప్రకటించిన ఆర్థిక లక్ష్యాలను ఎంతమాత్రం నెరవేర్చజాలదు"

నాలుగవ ప్రణాళిక ముసాయిదాపై ముగ్గురు కాంగ్రెసేతర ముఖ్యమంత్రుల అభిప్రాయం

ప్రణాళిక తయారైనందున పెద్ద మార్పులు చేయడం దుర్లభమని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18— నాల్గవ ప్రణాళిక ముసాయిదా, ప్రకటించిన ఆర్థిక లక్ష్యాలకు చేరువగా దేశాన్ని తీసుకుపోలేదని ముగ్గురు కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు శ్రీ ఇ ఎం. ఎస్. నంబూద్రిపాద్, శ్రీ అజయ్ ముఖర్జీ, శ్రీ ఎం. కరుణానిధి నేడు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

నాల్గవ ప్రణాళిక అమోదించేందుకు జరగబోయే జాతీయ అభివృద్ధి మండలి సమావేశానికి ముందు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఏర్పాటు చేసిన రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశంలో ఆ ముగ్గురు ముఖ్యమంత్రులు పై అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

అంతకుముందు శ్రీమతి గాంధి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటుచేసి, ఇష్టాగోష్ఠిగా పరస్పరం అభిప్రాయాలను తెలుసుకున్నారు.

పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు సమావేశానికి హాజరయ్యారు గుజరాతీకాలం కొనసాగుతుందని, సామాన్య మానవునికి ఉపయోగపడదని శ్రీ జ్యోతిబసు చెప్పారు.

ప్రధానమంత్రి ప్రసంగిస్తూ, విప్లవాల ద్వారా అధికారంలోకి వచ్చిన దేశాలలో కూడా సామాన్య మానవునికి కావలసినన్నీ సమకూర్చడం సాధ్యంకాదని గుర్తు చేయడానికి ప్రయత్నించారు.

ఆఫ్టన్ రాజదంపతులకు స్వాగతం చెప్పేందుకు పాలం విమానాశ్రయానికి ప్రధాని వెళ్ళవలసి రావడం మూలంగా ముఖ్యమంత్రులందరూ తమ అభిప్రాయాలు వెలిబుచ్చడానికి వీలుకలేదు.

రేపు ఉదయం నుంచి ప్రారంభమయ్యే జాతీయ అభివృద్ధి మండలి సమావేశాల సందర్భంగా చర్చలు కొనసాగించాలని నిశ్చయించారు.

నేడు సుమారు గంట సేపు జరిగిన చర్చలకు అస్సాం ముఖ్యమంత్రి మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్, ఇతర క్యాబినెట్ మంత్రిపర్వ సభ్యులు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి. ఆర్. గాడిల్ కూడా హాజరయ్యారు.

ప్రధానమంత్రి తన తొలి ప్రసంగంలో ప్రణాళిక యిప్పటికే రూపొందించడం జరిగినందున, ప్రధాన మార్పులు చేయడం ఇబ్బందని, అందరూ అంగీకరించి పనియితే, ఇప్పుడైనా కొన్ని మార్పులు చేయవచ్చునని, ఎంతవరకు మార్పులు చేయవచ్చునో తరువాత నిర్ణయించవచ్చునని ప్రధాని చెప్పారు.

తాను కోరిం

కృష్ణాజిల్లా 65 కేంద్రాలలో రెండు పబ్లిక్ పరీక్షలు

స్కూల్ ఫైనల్, పదవ తరగతికి కట్టుదిట్టమైన పర్యవేక్షణలో జరుగుతున్నట్టు వార్త

విజయవాడ, ఏప్రిల్ 19—

విద్యాశాఖాధికారుల కట్టుదిట్టమైన పర్యవేక్షణలో కృష్ణా జిల్లాలోని 65 కేంద్రాలలో స్కూల్ ఫైనల్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయి.

15వ తేదీ నుంచి ప్రారంభించిన పదవ తరగతి, స్కూల్ ఫైనల్ పబ్లిక్ పరీక్షలు 28వ తేదీన ముగుస్తాయి.

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఆంధ్ర ప్రాంతంలో కూడా వాయిదా వేయవలసి వస్తుందేమోనని విద్యార్థులు, తలిదండ్రులు ఇటీవల ఆందోళన చెందారు.

ఈ సంవత్సరం రెండు పబ్లిక్ పరీక్షలను ఒకే పర్యాయం నిర్వహించవలసిన దార్యత జిల్లా విద్యాశాఖాధికారుల మీద ఏర్పడినది.

కృష్ణాజిల్లాలోని 65 పబ్లిక్ పరీక్షా కేంద్రాలలోను పరీక్షలను సక్రమమైన పద్ధతిన నిర్వహించడానికి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎస్. వెంకటస్వామి పరీక్షల ప్రధానాధికారిగా లగడపాటి స్వయంగా పర్యవేక్షించి కట్టుదిట్టమైన చర్యలను తీసుకొన్నారు.

జిల్లా పరిషత్తు డిప్యూటి సెక్రటరీ, నలుగురు గజిటెడ్ ఇన్‌స్పెక్టర్లలో సంప్రతించి పరీక్షలను సమర్థనీయంగా నిర్వహించడానికి తగు ఏర్పాటులను ఆయన రూపొందించారు.

పాఠశాలలకు పర్యవేక్షకులను నియమించడంలో కూడా విద్యాశాఖాధికారి స్వయంగా ఉత్తర్వులను జారీచేసినట్టు తెలుస్తున్నది.

ఆయా పాఠశాలలను స్వతంత్రంగా నిర్వహించవలసిన చర్యలను తీసికోవడానికి వీలుగా ఆయా పరీక్షల కేంద్ర ప్రధానాధికారులకు ప్రత్యేక సూచనలను జారీచేశారు.

ఉపాధ్యాయుల భద్రతను సంబంధించి నంతవరకు కూడా తగు జాగ్రతలు తీసికొన్నట్టు తెలుస్తున్నది.

అక్రమ మార్గాలను అనుసరించిన విద్యార్థుల గురించి రహస్య వివేదికలను పంపడానికికూడా ఉత్తర్వులను జారీచేశారు.

కృష్ణా జిల్లా కలెక్టరు విద్యాశాఖాధికారికి మూడు జీపులను అదనంగా ఇచ్చి సహకరించడంతో పరీక్షా కేంద్రాలను తరచుగా తనిఖీచేయడానికి మొత్తం ఆరు జీపులను ఉపయోగిస్తున్నారు.

జిల్లా పరిషత్తు డిప్యూటి సెక్రటరీ

(మిగతా 6 వ పేజీలో)





విజయవాడ శ్రీ దుర్గాకామందిరంలో 27-4-69 నుండి రు. 1-90 క్లాసుకు అడ్వాన్స్ బుకింగ్ కలదు

Printed and Published by K. L. N.Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor : Narla Venkateswara Rao.